ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 14 పేజీలు: 12 వెల: 6.50



సిఎం జగన్ రేపు కర్నూలు, గుంటూరు జిల్లాల పర్యటన

జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

2లో







మంగళవారం ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చలు జరుపుతున్న మంత్రివర్గ ఉపసంఘం

## ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

### నేటి నుంచి ఆందోళన కొనసాగుతుందన్న నేతలు, 27న ఛలో విజయవాడ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఉద్యోగసంఘాల నేతలతో ప్రభుత్వ చర్చలు సఫలీకృతం కాలేదు.ఉద్యోగులు కీలకంగా డిమాండ్ చేసిన ఐఆర్ పెంపు తదితరంశాలపై ఏపీ ప్రభుత్వం, ఉద్యోగుల నడమ స్పష్టత రాలేదని ఏపీ విద్యాశాఖా మంత్రి, మంత్రివర్గ ఉప కమిటీ సభ్యుడు బొత్స సత్యనారాయణ తెలిపారు.ఉద్యోగుల సమస్యల్లో అధికభాగం అమలుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.పీఆర్సీ కి కమిటీవేసిన సమయంలో వేతనంలో ఐఆర్ పెంపు అంశాన్ని సాంకేతికంగా పరిశీలించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు,ప్రభుత్వ మధ్య చర్చలు సానుకూలరీతిలో సాగాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశాలు,పెండింగ్ సమస్యలపై సోమవారం వెలగపూడిలోని రాష్ట్రసచివాలయంలో పాంప్లాయిస్ యూనియన్స్‌తో మంత్రివర్గ ఉపసంఘం >>2


అతిపెద్ద హిందూదేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని

2లో


# ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

### రికార్డు స్థాయిలో పాల్గొన్న 25.40 లక్షల మంది క్రీడాకారులు

### సత్తా ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసాం

### ఎంపికైన 14 మంది క్రీడాకారులకు అత్యున్నత శిక్షణ

### ఆడుదాం ఆంధ్రతో 37 కోట్ల స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

### విజేతలకు 12.21కోట్ల విలువైన బహుమతులు అందజేత

### ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలకు ట్రోఫీని అందచేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి రోజా

**విశాఖసిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఆడుదాం ఆంధ్ర ..ఆరోగ్యం , వ్యాయామం పట్ల అవగాహన పెరగడం చాలా అవసరం అనేది దీని ముఖ్య ఉద్దేశ్యం అని, మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇస్తే వారు జాతీయస్థాయి క్రీడాకారులుగా తయా రౌతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ఉత్సవం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం డాక్టర్ వైఎస్సార్ అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో గ్రాండ్ ఫైనల్స్‌కు సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ఎవరూ ఎప్పుడూ ఊహించని పద్ధతిలో మట్టిలోని మాణిక్యాలను గుర్తించి వారిని సానపట్టి శిక్షణ ఇస్తే వారిని మనం జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో ఇంకా ఎక్కువగా మన ఆంధ్రరాష్ట్ర పిల్లలను పరిచయం చేయగలుగుతామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఇటువంటి 5 రకాల క్రీడల్లో గత 47 రోజులుగా గ్రామ స్థాయి నుంచి ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 25.40లక్షల మంది క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి పాల్గొన్నారని 3.30 లక్షల పోటీలు గ్రామ వార్డు స్థాయిలో జరిగాయని ఆయన తెలియజేశారు. 1.24 లక్షల పోటీలు మండల స్థాయిలో 7346 పోటీలు నియోజకవర్గస్థాయిలో 1731 పోటీలు జిల్లా స్థాయిలో 260 మ్యాచ్‌లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించామని చెప్పారు. ఈ రోజు ఫైనల్స్ ముగించుకొని ఈ విశాఖలో ఉత్తరాంధ్రలో మన కోడి రామమూర్తి గడ్డమీద సగర్వంగా ముగింపు సమావేశాలు నిర్వహిస్తూన్నామని దాదాపు 37 కోట్ల కిట్లు గ్రామ స్థాయి నుంచి పోటీ పడుతున్న పిల్లలందరికీ కిట్లు అందజేశామని తెలియజేశారు. 12.21కోట్ల బహుమతులు పోటీలో పాల్గొన్నవారికి అందజేశామని చెన్నై సూపర్ కింగ్స్, ఆంధ్రకికెట్ అసోసియేషన్ వీరితోపాటు మిగతా >>2




# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల సత్తా

## తెలంగాణ నుంచి ఏడుగురు.. ఏపీ నుంచి ముగ్గురికి 100 పర్సంటైల్స్ స్కోర్ ఫలితాలను విడుదల చేసిన ఎన్టీఏ ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ ల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 తొలి విడత పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) ఫైనల్ కీని సోమవారం విడుదల చేయగా.. ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో 10మంది విద్యార్థులు తెలుగు విద్యార్థులున్నారు. తెలంగాణకు చెందిన వారు ఏడు మంది విద్యార్థులుండగా.. ఏపీకి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. జనరల్ ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ తెలంగాణకు చెందిన శ్రీసూర్య వర్మ దాట్ల, దొరిసాల శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు విద్యార్థులు 99.999పర్సంటైల్ ఎన్టీఏ స్కోర్‌ను సాధించారు. అలాగే ఎస్టీ విభాగంలో జగన్నాథమ్ మోహిత్ 99.999 పర్సంటైల్ ఎన్టీఏస్కోర్‌నుసాధించారు. పిడబ్ల్యూడీ విభాగంలోనూ తెలంగాణకి చెందిన మంచికల శ్రీవర్ధన్ 99.987పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరి 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 వరకు బీఈ, బీటెక్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలు దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్ తొలివిడత పేపర్-1కి సంబంధించిన ఫైనల్ ఆన్సర్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) సోమవారం విడుదల చేసింది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్-1 పరీక్షకు దేశంలో 12,21,624 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 11,70,048 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి విడత పరీక్షకు బాలురు 8,20,678 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,88,234 మంది హాజరయ్యారు. బాలికలు 4,00,937 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,81,808 మంది పరీక్షకు హాజరయ్యారు. థర్డ్ జెండర్ వారు 9 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడతకు సంబంధించిన దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. మార్చి 9 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. తొలి విడత పరీక్షలు రాసిన విద్యార్థులు.. తుది విడతకు సైతం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. తుది విడత పరీక్షలు ముగిసిన తరువాత ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరవుతారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకుంటారు. 100 శాతం ఎన్టీఏ పర్సంటైల్ స్కోర్ సాధించిన తెలుగు విద్యార్థుల వివరాలు..

**ఏపీకి చెందిన విద్యార్థులు..**

1. షేక్ సూరజ్
2. తోట సాయి కార్తిక్
3. అన్నారెడ్డి వెంకట తనీష్ రెడ్డి

**తెలంగాణకు చెందిన విద్యార్థులు**

1. రిషి శేఖర్ శుక్లా
2. రోహన్ సాయి పబ్బ
3. ముత్తవరపు అనూప్
4. హందేకర్ విదిత్
5. వెంకట సాయి తేజ మాదినేని
6. శ్రీయాషస్ మోహన్ కల్లూరి
7. తవ్వ దినేశ్‌రెడ్డి



## ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయం నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**అబుదాబి, ఫిబ్రవరి 13:** ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ యునైటెడ్ ఎమిరేట్స్‌లో ప్రారంభిస్తున్నారు. స్వామినారాయణ్‌సంస్థాన్ ట్రస్టు నిర్మించిన ఈ హిందూ దేవాలయాన్ని ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించనున్నారు. సుమారు 700 కోట్ల వ్యయంతో ఈ హిందూ దేవాలయం నిర్మించారు. ప్రధాన దేవాలయంలో స్వామినారాయణ్, అక్షర్‌పురుషోత్తమ్, రాధాకృష్ణ, రామ సీత, లక్ష్మణ, హనుమాన్, శివపార్వతి, గణేశ, కార్తికేయ, పద్మావతి వెంకటేశ్వర, జగన్నాథ్, అయ్యప్పదేవుళ్ల విగ్రహాలున్నాయి. 27 ఎకరాల విస్తీర్ణంలో అబూ మురీఖాహ్ వద్ద ఈ దేవాలయం నిర్మించారు. షేక్‌జాయేద్ హైవేపైనే అత్యంతప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. మధ్యప్రాచ్యంలో మొట్టమొదటి సాంప్రదాయక హిందూ దేవాలయంగా ఈ మందిరం నిలుస్తోంది. 1997లోనే బిఏపిఎస్ హిందూ మందిర్‌పనులు సంస్థప్రముఖ్ స్వామి మహరాజ్ యుఎఇ పర్యటనలో అంకురార్పణ జరిగింది. 2015లోనే యుఎఇ ప్రభుత్వం మందిర నిర్మాణానికి భూమిని కేటాయించింది. 2018 ఫిబ్రవరిలో బిఏపిఎస్ ప్రతినిధులు షేక్‌మొహ్మద్‌ను, భారత ప్రధాన మంత్రిని అధ్యక్షభవనంలో కలిశారు. ఆ తర్వాత 2018 ఫిబ్రవరి 11వ తేదీ భూమిపూజతో మందిర పనులుప్రారంభం అయ్యాయి. ఈ మందిరం 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు ఉంటుంది. 180 అడుగుల వెడల్పుతో నిర్మించారు. వివిధ మందిరాలకు డోమ్‌లు, ఏడు శిఖరాలు కూడా ఉన్నాయి. 402 పిల్లర్లు ఉన్నాయి. భారత్‌కు చెందిన శిల్పకళా నిపుణులు చెక్కిన విధంగా ఈమందిరం నిర్మాణం జరిగింది. 25వేల ఘనపుటాలను వినియోగించారు. ప్రధానిమోడీ తన రెండురోజుల పర్యటనలో అబుదాబిలోను, దుబాయిలోను ఉంటున్న ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే దుబాయ్ లోనే జరిగే ప్రపంచ అంతర్‌ప్రభుత్వాల సదస్సులో గౌరవ అతిథిగా మోడీ హాజరవుతారు. ప్రధానిహోదా లో మోడీ యుఎఇని సందర్శించడం ఇది ఏడోసారి. దుబాయ్ అధ్యక్షుడు షేక్‌మహ్మద బిన్ జాయేద్‌తోపాటు ఇతర ఉపాధ్యక్షులతో కూడా సమావేశం అవుతారు.



మంగళవారం విశాఖలో ఆడుదాం ఆంధ్రా ముంగిపు కారక్రమంలో నక్రీడాకారులతో సిఎం జగన్

## ఆడుదాం ఆంధ్రా.. సక్సెస్

>> ఆటలకు సంబంధించిన ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ , వాలీబాల్, ఏపీ ఖోఖో అసోసియేషన్ ,ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారంతా 14 మందిని దత్తత తీసుకుని మరింత శిక్షణ ఇచ్చే దిశగా అడుగులు వేస్తామన్నారు.ఈరోజు మనం చేసిన అడుగు ప్రతి ఏడాది జరుగుతుందన్నారు. సచివాలయ పరిధి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ, వ్యాయామానికి సంబంధించిన వ్యాల్యూను, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను మరింతగా ముందుకు తీసుకువెళ్తామన్నారు. వీటి వల్ల మరింత ప్రోత్సాహం ఆటలకు జరగాలన్నారు. మన పిల్లలకు మరింత మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సీఎం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ , రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రోజా , ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ,మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘాలతో సఫలంకాని చర్చలు

>> బేటీని నిర్వహించింది.ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో పెండింగ్‌లో అన్ని సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఉద్యో గ సంఘాలు ఆందోళన సన్నద్ధమయ్యాయి. ఉద్యోగులకు ఐఆర్‌పెంపు,డీఏ బకాయిలు,సరండర్ లీవ్‌తో సహా,రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ట్ అయిన వెంటనే బెనిపిట్స్‌పై ప్రభుత్వ ఉద్యోగులు సుదీర్ఘకాలం నుంచి ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు.ఇక సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామంటున్నారు.తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన దశల వారి చేపట్టి ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిచాయి.ఇందుకు సంబంధించి ప్రత్యక్ష కార్యచరణను వెల్లడించాయి.ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనకు రెడీ అవుతున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి(జెఏసీ) ప్రభుత్వానికి ఒకరకంగా అల్టిమేటమ్ జారీ చేసింది.ఈ నెల15,16తేదిల్లో భోజన విరామంలో ఆందోళనలు,17న ర్యాలీలు,20న కలెక్టరేట్లు దగ్గర ధర్నాలు చేయనున్నట్లు వెల్లడించారు.ఉద్యోగ సంఘాల నేతలు,అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల27నచలో విజయవాడకు సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు.డీఏ బకాయిలు, మధ్యంతర భృతిఒ అంశాలపై చర్చించామన్నారు.పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు.ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు.ప్రభుత్వంతో చర్చలు మంచి వాతావరణంలో జరిగాయని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మీడియాకు తెలిపారు.డీఏ బకాయిలు,మధ్యంతర భృతిఒఅంశాలపై చర్చించామన్నారు.పీఆర్సీ బకాయిలపై గతంలో షెడ్యూల్ ఇచ్చారని తెలిపారు.ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చర్చలంశాలపై మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బకాయిపడిందో తెలిసిందన్నారు. ఏపీజెఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ కమిటీ సమావేశం ఉద్యోగులను నిరుత్సాహ పరిచిందన్నారు. ఈ నెల14న నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల ఆందోళనచేపడ తారన్నారు. ఈ నెల 27న ఛలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:13/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 319517
2nd Prize Rs.7000/- 70632
3rd Prize Rs.3500/-
01613 18635 27658 40470 42624
55646 59663 72411 74883 93668
4th Prize Rs.200/-
0162 2788 2927 3192 5019 5645 5655
6694 8071 8542
5th Prize Rs.100/-
1044 1437 3162 3310 3482 3776 4293
5058 5347 9257
6th Prize Rs.50/-
0039 1820 3005 5061 6273 8283 9485
0222 1951 3089 5066 6304 8284 9518
0331 2101 3108 5180 6343 8437 9572
0365 2240 3230 5481 6467 8554 9638
0535 2277 3262 5558 6772 8684 9679
0566 2621 3617 5626 6904 8835 9777
0753 2645 3676 5653 7152 8862 9823
0761 2652 3805 5942 7154 8923 9896
1090 2667 4091 5943 7485 8957 9903
1373 2683 4187 5983 7682 8973 9916
1426 2714 4196 6051 7686 9068
1460 2754 4270 6062 7939 9179
1536 2775 4324 6127 7994 9261
1675 2797 4656 6162 8048 9341
1726 2895 4675 6222 8206 9484

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 441171
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
15181 37943 39449 39599 40172
67941 73036 92816 93863 99460
4th Prize Rs.200/-
0222 2648 3379 4076 4802 5473 5808
7966 8481 9655
5th Prize Rs.100/-
0471 1201 2455 2554 2863 3041 3113
3781 5430 5846
6th Prize Rs.50/-
0070 1434 2569 3896 5438 7049 9138
0190 1438 2612 3967 5464 7059 9181
0235 1513 2726 4039 5698 7076 9360
0246 1526 2781 4086 5780 7207 9441
0404 1702 2814 4129 5892 7209 9448
0463 1944 2838 4434 5995 7338 9490
0547 1939 3005 4518 6079 7494 9784
0649 1945 3061 4568 6105 7497 9785
0661 1979 3128 4625 6136 7834 9865
0979 1990 3213 4938 6159 7872 9971
1121 2142 3343 4953 6328 8112
1246 2147 3383 4976 6330 8114
1248 2226 3512 5221 6383 8543
1328 2389 3561 5261 6837 8596
1414 2498 3669 5396 6964 9003

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:13/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 978686
2nd Prize Rs.7000/- 08577
3rd Prize Rs.3500/-
01048 35480 41460 65568 78262
71918 72144 88654 93456 96117
4th Prize Rs.200/-
1067 1342 1689 2276 2712 3142 3251
3742 6570 7024
5th Prize Rs.100/-
1268 2165 3183 4813 4960 5231 5451
5656 6188 8813
6th Prize Rs.50/-
0074 1933 3477 4361 5441 7288 8545
0393 2119 3495 4370 5543 7353 8630
0450 2219 3507 4434 5547 7544 8666
0574 2408 3539 4526 5640 7560 8783
0603 2492 3585 4608 5686 7714 8829
0653 2644 3623 4719 5691 7798 9077
0734 2868 3633 4820 5869 7899 9305
0951 2929 3642 4882 6337 8084 9349
0963 2936 3736 4920 6340 8148 9429
1041 3166 3820 5188 6431 8155 9806
1137 3183 3878 5201 6496 8158
1488 3207 3883 5211 6729 8183
1735 3396 3981 5262 6991 8365
1884 3449 4017 5364 7053 8418
1900 3469 4124 5387 7256 8542

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 547399
2nd Prize Rs.7000/- 89260
3rd Prize Rs.3500/-
06529 13718 19597 22175 35177
38222 48596 58398 73663 84659
4th Prize Rs.200/-
0129 1313 1687 2366 2814 4445 5158
5344 8133 9359
5th Prize Rs.100/-
0005 0024 1870 1947 3268 5095 9228
9743 9812 9866
6th Prize Rs.50/-
0107 1441 3063 4715 5994 7900 9235
0140 1596 3110 4733 6025 7972 9358
0266 1606 3129 4791 6168 8029 9399
0292 1742 3283 5004 6188 8094 9451
0579 2049 3417 5035 6223 8152 9607
0592 2078 3660 5242 6288 8183 9663
0627 2188 3799 5307 6356 8255 9682
0633 2203 4005 5558 6498 8444 9797
0651 2307 4174 5606 6688 8499 9858
0656 2481 4225 5619 6808 8705 9948
0719 2535 4320 5761 6840 8949
0961 2654 4323 5768 7236 8969
1033 2699 4337 5778 7321 8991
1230 2705 4401 5871 7461 9109
1238 2784 4518 5987 7766 9163

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:13/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 136322
2nd Prize Rs.7000/- 37396
3rd Prize Rs.3500/-
06411 12401 13377 33478 55084
56698 72596 75075 80666 82901
4th Prize Rs.200/-
0902 2753 2886 2953 3270 5864 6264
6367 6483 9326
5th Prize Rs.100/-
0060 1717 3109 3647 4944 7222 8093
8835 9189 9248
6th Prize Rs.50/-
0121 1198 2342 4591 6848 7718 9139
0131 1237 2550 4719 6953 7822 9145
0208 1282 2629 4752 6997 8177 9173
0280 1423 2861 4880 7043 8246 9213
0324 1430 3281 4923 7094 8324 9323
0440 1654 3700 5105 7121 8406 9412
0461 1672 3733 5116 7150 8489 9567
0465 1711 3769 5333 7157 8493 9753
0596 1765 3889 5480 7179 8634 9883
0780 1836 3955 5640 7241 8775 9904
0827 1897 3995 5731 7295 8831
0895 2056 3996 5832 7349 8915
0918 2090 4019 5846 7648 8942
0947 2158 4245 5937 7652 8965
1159 2198 4487 6078 7708 9028

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824459
2nd Prize Rs.7000/- 84849
3rd Prize Rs.3500/-
04326 07522 08407 17634 50738
61808 69831 74559 80057 94286
4th Prize Rs.200/-
0769 1741 2072 3443 4038 5682 6189
6931 7211 7606
5th Prize Rs.100/-
0283 1107 1142 2676 7691 8749 9218
9289 9378 9465
6th Prize Rs.50/-
0162 1924 3053 4463 5729 6768 9024
0216 1935 3105 4485 5777 6787 9104
0383 2018 3344 4726 5824 6799 9225
0536 2210 3369 4783 5999 7282 9338
0650 2215 3397 4827 6010 7831 9339
0719 2354 3603 4883 6070 7858 9698
0885 2475 3659 4908 6135 7880 9756
0973 2490 3749 4934 6155 7905 9795
0976 2570 3794 5099 6196 7947 9942
1039 2720 3940 5193 6234 7956 9996
1061 2731 4085 5268 6325 8152
1180 2909 4150 5388 6381 8265
1191 2951 4250 5580 6439 8449
1504 2966 4312 5665 6515 8525
1821 3049 4392 5717 6540 8933

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:13/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 233385
2nd Prize Rs.7000/- 51690
3rd Prize Rs.3500/-
03648 06853 23061 23890 51462
58842 61564 63612 69951 84083
4th Prize Rs.200/-
0770 0926 3594 5069 5176 5782 6064
6588 7778 8432
5th Prize Rs.100/-
1194 1644 2778 3134 4295 4555 5354
6918 9591 9648
6th Prize Rs.50/-
0023 1874 3344 5115 6258 7823 9316
0160 1940 3369 5268 6341 8037 9317
0440 1990 3397 5431 6487 8059 9380
0458 2007 3427 5550 6580 8113 9521
0522 2437 3448 5589 6584 8141 9564
0685 2464 3537 5645 6599 8154 9685
0863 2632 3685 5754 6751 8249 9695
1066 2767 3743 5785 6833 8498 9749
1115 2794 3847 5797 7006 8545 9934
1219 2907 3929 5822 7179 8625 9935
1597 2925 4189 5924 7300 8776
1686 3066 4803 6108 7387 8838
1785 3211 4836 6124 7430 8868
1833 3238 4984 6194 7750 8993
1857 3323 5107 6219 7782 9221

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 719386
2nd Prize Rs.7000/- 21930
3rd Prize Rs.3500/-
08536 14739 18354 39617 48231
59331 60619 74729 88944 92194
4th Prize Rs.200/-
0057 0600 0753 3268 3328 3957 4797
5001 6177 7663
5th Prize Rs.100/-
0098 0594 1125 2504 2667 7425 7580
8344 8819 9570
6th Prize Rs.50/-
0127 1383 3399 4540 6025 7265 9047
0142 1420 3476 4649 6231 7638 9085
0233 1509 3573 4707 6283 7699 9229
0294 1680 3575 4735 6365 7919 9234
0596 1716 3595 4814 6386 7967 9274
0632 1717 3726 4933 6523 8004 9592
0729 1753 3799 5081 6529 8148 9613
0774 1996 3924 5106 6657 8396 9831
0863 2332 3967 5174 6690 8514 9864
0899 2355 4024 5178 6734 8679 9892
0986 2361 4070 5197 6793 8702
1204 2396 4285 5285 6852 8840
1256 2760 4361 5860 6853 8890
1359 2858 4415 5942 6998 8962
1381 2984 4468 6024 7204 8987

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:13/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 638540
2nd Prize Rs.7000/- 53572
3rd Prize Rs.3500/-
19140 24262 26608 28428 60602
63409 69132 79379 93748 94064
4th Prize Rs.200/-
2463 4207 5398 6182 6307 6959 7763
8108 9619 9620
5th Prize Rs.100/-
3867 4381 4663 4850 4993 6043 6251
8092 8889 9225
6th Prize Rs.50/-
0004 1630 3452 4399 5602 6462 8498
0112 1638 3453 4516 5676 6539 8695
0445 1657 3477 4532 5678 6789 8750
0448 2177 3486 4617 5698 6792 8827
0643 2224 3490 4619 5709 6838 9033
0783 2394 3506 4679 5839 6925 9400
0971 2476 3537 4681 5935 6970 9573
1027 2569 3709 4700 6031 7152 9709
1132 2879 3726 4728 6042 7192 9765
1137 2892 3837 4780 6044 7492 9942
1213 3105 3838 4822 6067 7568
1304 3164 3843 5186 6072 7671
1313 3274 3896 5258 6203 7715
1447 3358 4315 5389 6211 8178
1495 3423 4396 5583 6450 8276

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 836219
2nd Prize Rs.7000/- 53735
3rd Prize Rs.3500/-
12105 12139 14583 21758 77649
81012 81312 83956 84799 98452
4th Prize Rs.200/-
0867 1035 1155 1360 2571 3424 6534
6981 9554 9748
5th Prize Rs.100/-
1694 1782 2516 3880 4325 4592 4674
6765 8742 9101
6th Prize Rs.50/-
0118 1764 3197 4771 6482 7687 8828
0225 1811 3299 5064 6520 7947 8839
0444 1843 3639 5691 6805 8027 8874
0712 1977 3663 5750 6838 8161 9142
0733 1990 4054 5799 6841 8298 9250
0825 2002 4186 5828 6931 8389 9341
0877 2290 4300 5951 6972 8395 9384
1228 2363 4303 5978 7060 8414 9655
1277 2398 4328 6014 7171 8478 9669
1324 2467 4359 6027 7310 8514 9800
1634 2570 4384 6166 7326 8642
1656 2628 4403 6299 7424 8645
1662 2651 4469 6308 7425 8671
1711 2847 4615 6451 7442 8693
1721 2937 4638 6464 7491 8721

**SWARNALAKSHMI LION CORAL TUESDAY**
DrawDate on:13/02/24

SWARNALAKSHMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 169135
2nd Prize Rs.7000/- 71116
3rd Prize Rs.3500/-
14707 25676 36962 47428 58603
69532 71686 82627 93149 93603
4th Prize Rs.200/-
1400 1881 2751 3363 3633 4154 7333
7524 8969 9337
5th Prize Rs.100/-
1059 1316 2856 5246 7058 7227 7749
8137 8267 8292
6th Prize Rs.50/-
0054 1190 2670 3898 5618 7254 9346
0079 1212 2681 4161 5731 7325 9373
0083 1714 2819 4173 5778 7484 9481
0293 1745 2975 4192 5928 7494 9513
0442 1820 2980 4262 5945 7812 9550
0562 1848 2997 4370 5961 8007 9645
0581 1931 3058 4505 5988 8053 9723
0597 1945 3163 4557 6048 8381 9922
0680 1951 3183 4708 6446 8604 9953
0744 2305 3254 4872 6622 8621 9959
0759 2311 3352 4905 6661 8690
0769 2443 3363 4972 6682 8860
0929 2506 3468 5110 6952 8916
0966 2555 3789 5165 7043 8991
1070 2665 3842 5575 7251 9211

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824817
2nd Prize Rs.7000/- 68146
3rd Prize Rs.3500/-
13686 24542 35787 46803 57607
68907 79662 81319 81994 92829
4th Prize Rs.200/-
0687 1055 1757 2055 3345 3725 4100
5511 7126 8403
5th Prize Rs.100/-
0576 1629 3532 4102 4522 5597 5924
6358 7548 9542
6th Prize Rs.50/-
0162 1236 2290 3943 5619 7782 8775
0228 1238 2538 4035 5628 7853 8827
0371 1364 2628 4109 5702 7860 8935
0431 1390 2726 4123 5907 7874 9146
0669 1403 2864 4392 6040 8015 9356
0703 1640 2936 4435 6276 8117 9700
0867 1660 2980 4465 6348 8159 9790
0956 1675 3117 4502 6387 8168 9870
1000 1760 3237 4681 6436 8171 9891
1001 1984 3307 5052 6547 8197 9938
1020 2089 3557 5175 6706 8259
1090 2111 3558 5252 6793 8368
1130 2176 3592 5257 6986 8398
1162 2208 3729 5424 7267 8420
1180 2218 3853 5603 7605 8458

## రేపు సీఎం జగన్ కర్నూలు,గుంటూరు జిల్లాల్లో పర్యటన

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** సీఎం శ్రీ వైఎస్ జగన్ ఈ నెల 15న కర్నూలు, గుంటూరు జిల్లాల్లో పర్యటించనున్నారు. కర్నూలులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వలంటీర్ల అభినందన సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కర్నూలు చేరుకుంటారు, అక్కడ బళ్ళారి రోడ్‌లోనే ఫంక్షన్ హాల్‌లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి హాజరుకానున్న సీఎం, అనంతరం మధ్యాహ్నాం తాడేపల్లి చేరుకుంటారు. ఆ తర్వాత మధ్యాహ్నాం 2.40గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి ఫిరంగిపురంమండలం రేపూడిలో వలంటీర్ల అభినందనసభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి అనంతరం తాడేపల్లి చేరుకుంటారు.

## సీఎం నివాసం ముట్టడికి ఎబివిపి యత్నం, ఉద్రిక్తత

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో 25వేల టీచరు పోస్టులు భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ ప్రకటించాలంటూ ఏబీవీపీ కార్యకర్తలు మంగళవారం తాడేపల్లిలో సీఎం జగన్ నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం చేసారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలి అనే నివాదంతో వారు ఛలో తాడేపల్లి పేరిట ఆందోళనకుదిగారు. ఈ సందర్భంగా వారు నిరుద్యోగులను సీఎం జగన్ మోసం చేశారని వారు మండిపడ్డారు. సీఎం నివాసం ముట్టడి సందర్భంగా విద్యార్థి నేతలు ఒక్కసారిగా దూసుకువచ్చారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడ్నించి మండళగిరి పీఎస్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థు నేతలు పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నారు. దొరికిన వాళ్లను ఓ వాహనం లోకి ఎక్కించితరలించారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ ముట్టడి యత్నంలో పాల్గొన్న విద్యార్థి నేతలను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లుకు తరలించారు.తమ ఆందోళన క్రమంలో పోలీసులుదుర్మార్గంగా వ్యవహరించారని విద్యార్ధి సంఘ నాయకులు ఆరోపించారు. పోలీసుల దాడిలో పలువురు విద్యార్థి నేతలకు గాయాలైనట్టు వారు వెల్లడించారు.ఇందుకు సీఎం జగన్ బాధ్యత వహించాలన్నారు.

## కృష్ణా ట్రిబ్యునల్ విధి విధానాలపై విచారణ మార్చి13కు వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కృష్ణా ట్రిబ్యునల్-2కు విధివిధా నాలను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం గత అక్టోబరులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను నూతన విధానాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌ను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 13కు వాయిదా వేసింది.దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాధన్‌లతో కూడిన ధర్మాసనం ఈఉత్తర్వులు ఇచ్చింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో ట్రిబ్యునల్-2 నూతన విధివిధానాలను తీవ్రంగా ఆక్షేపించింది.ఈనిబంధనలు మన రాష్ట్ర ప్రయోజనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో స్పష్టం చేసింది.



## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల జయకేతనం

### తిరుమల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటి అండ్‌మెడికల్ అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు యు.సుధీర్, ఎన్.యశ్వంత్, ఎం.జివి మహేష్ 99.99 పర్సంటైల్ సాధించారని, 99.90 పర్సంటైల్ పైన 14 మంది, 99.0 పర్సంటైల్ పైన 158 మంది, 98పర్సంటైల్ పైన 282 మంది, 95 పర్సంటైల్ పైన 606 మంది, 90 పర్సంటైల్ పైన 1022 మంది సాధించారని ఆయన తెలిపారు. 950 మంది పైన విద్యార్థులు తమపర్సంటైల్ స్కోరులతో ఎన్ఐటి మరియు ఐఐటిలలో సీట్లు సాధించగలరని తిరుమలరావు తెలిపారు. అత్యుత్తమ స్కోర్లను సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

## సౌరవిద్యుత్‌కు భారీ ప్రోత్సాహకాలు

### పీఎం సూర్యఘర్ బిజిలివిముక్త్ పథకంప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో సౌరవిద్యుత్‌నుప్రోత్సహించడంతోపాటు సుస్థిర ప్రగతిని సాధించేందుకుప్రధాని మోడీ మంగళవారం కొత్త పథకాన్ని ప్రారంభించారు. పిఎంసూర్యఘర్‌ముఫ్త్ బిజిలి యోజన పథకం ప్రారంబిస్తూ దీనివల్ల కోటి కుటుంబాలకు 300 యూనిట్లవరకూ మేలు జరుగుతుందని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు సుమారు 75 వేల కోట్లు అవసరం అవుతాయని కూడా ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి, ప్రజల జీవనశైలిలో సులభతర మార్పులు తెచ్చేందుకుగాను పిఎం సూర్యఘర్‌ముఫ్త్‌బిజిలి యోజన పథకం ప్రారంభిస్తున్నామని, ఈ పథకం కింద 75 వేలకోట్లు వ్యయంచేస్తున్నట్లుతెలిపారు. అంతేకాకుండా ఈపథకంద్వారా 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్తును ప్రతినెలా కోటి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఆశాజనకంగా సబ్సిడీలు కూడా ఇందుకు సంబంధించి నేరుగాప్రజల బ్యాంకు ఖాతాలకే జమ అవుతాయని, అంతేకాకుండా అత్యంత తక్కువ వడ్డీకే బానయంకురుణాలుకూడా అందుతాయని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపథకం వల్ల ఎవ్వరికీ వ్యయభారం ఉండదని మోడీ అన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 14-02-2024, బుధవారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మాఘ మాసం, ఉత్తరాయణం శిశిర ఋతువు, శుక్లపక్షం పంచమి మ.12.10, రేవతి ఉ.10.42 వ.తె.5.38-7.09 దు.ము.12.07-12.53, ధనిష్ట కార్తె శుభసమయం ఉ.9.30-10.10 రాహుకాలం-మ.12.00-1.30 వరకు

### వారఫలం

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మిథునం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. దైవదర్శనం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగులకు అనుకూలంగా ఉంది.

**సింహం :** ఆరోగ్యం, వాహనాల విషయాల్లో నిర్లక్ష్యం తగదు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**తుల :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విద్యా ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**ధనుస్సు :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**మకరం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు విలువ పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం :** ముఖ్య విషయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. వస్త్ర కొనుగోలు.

**మీనం :** వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు స్వల్ప స్థాన చలనం వుండును.



# 18న రాప్తాడులో జరిగే సిద్ధం సభలో ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18వ తేది రాయలసీమ జిల్లాల పార్టీ క్యాడర్‌తో సిద్ధం సభను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సభలో రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేయనున్నాడని రాష్ట్ర విద్యుత్ అటవీ భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సభలో ఎన్నికల మేనిఫెస్టోను కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించి ప్రజలకు ఏం చేయబోతున్నారు అన్నది ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో టిడిపి పతనం మొదలైందని, తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలు చర్చ చూస్తే రాష్ట్రం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏం పాటుపడ్డాడు అన్నది తేటతెల్లమవుతుంది అన్నారు. మంగళవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎం టూర్ కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర వైసీపీ నేతలతో కలిసి రాప్తాడు వద్ద ఆటోనగర్ ప్రాంతంలో సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాల సిద్ధం సభ ఈ నెల 18న రాప్తాడులో నిర్వహిస్తాం. ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయి. భారీగా పార్టీ క్యాడర్, నాయకులు ఈ కార్యక్రమంకు హాజరవుతారు. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, ఎంపిలు ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాను అని మంత్రి వెల్లడించారు. సీఎం వైఎస్.జగన్ పట్టుదలతో రాష్ట్ర అవసరాల మేరకు పని చేస్తున్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంత నీరు నిలబెట్టారో, సీఎం వైఎస్ జగన్ దానికి రెట్టింపు నిలబెట్టారు. టిడిపి ఏమి చేసింది అని చెప్పుకునే పరిస్థితిలో కూడా లేదు. షర్మిల టిడిపి అజెండాలో భాగంగా పని చేస్తున్నారు అని మంత్రి ఆరోపించారు. అందరూ ఏకం అవుతారని మొదటి నుంచి చెప్తున్నాం. సీఎం వైఎస్.జగన్ ఎప్పుడూ సింగిల్ గానే వస్తారు. టిడిపి నమోదు చేసిన దొంగ ఓట్ల వల్ల గతంలో మేము కొన్ని సీట్లు ఓడిపోయాం.. మేము ఎలాంటి ఓటర్ నమోదులు చేయలేదు. అధికారులను బ్లాక్‌మెయిల్ చేసే లక్షణం టిడిపి అధినేత చంద్రబాబుది అని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, శంకర్‌నారాయణ, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

**- ఒకేరోజు ఏడువాహనాలపై శ్రీవారి కటాక్షం**
**-ప్రత్యేక దర్శనాలు రద్దు-15నుండి 17వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు**

**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా



తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. దర్శన స్లాట్లను పాటించని భక్తులకు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. 16వతేదీ రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై మంగళవారం ఉదయం టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు ఆలయం ముందు, మాఢవీధులను పరిశీలించారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేశారు. కూల్‌పెయింటింగ్ వేశారు. ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీల్లో వేచివున్న భక్తులకు నిరంతరాయంగా సాంబారు అన్నం, పెరుగుఅన్నం, పులిహోర,పొంగలి అన్నప్రసాదాలు, మజ్జిగ,టీ,కాఫీ, పాలు పంపిణీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**-ప్రత్యేక దర్శనాలు రద్దు:** 16వతేదీ శుక్రవారం కావడంతో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అభిషేకసేవ నిర్వహించిన అనంతరం మిగిలిన అన్ని సేవలను రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 15వతేదీ నుండి 17వరకు తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం భక్తులు నిర్ధేశించిన టైమ్‌స్లాట్లు పాటించలేని భక్తులు టోకెన్‌లేని భక్తులతో కలిపి వైకుంఠమ్ 2ద్వారా దర్శనానికి పంపుతారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నాన మహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులు సాఫీగా మాఢవీధుల్లోకి వచ్చేలా చూడాలి

**- ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి మల్లికాగర్గ్**



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి వైభవంగా జరగనున్న ఒకరోజు అర్ధబ్రహ్మోత్సవమ్ పర్వదినాన వాహనసేవలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్ సూచించారు. భక్తులు మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా చేరుకునేలా చూడాలని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. మినీబ్రహ్మోత్సవమ్ పురస్కరించుకుని శుక్రవారం నాటి ఏర్పాట్లు, సౌకర్యాలపై మంగళవారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లికాగార్గ్, విఎస్ఒ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఏవిఎస్ఒ సాయిగిరిధర్, విజిలెన్స్ సిబ్బందితో కలిసి తిరుమలలో ఆలయ మాఢవీధులను పరిశీలించారు. వాహనసేవల వీక్షణకు భక్తులు గ్యాలరీల్లోకి వెళ్ళేందుకు తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు మార్గాలు సుగమంగా ఉండాలన్నారు.

## ప్రజలపై వెంకన్న ఆశీస్సులుండాలి

**- మాజీ సిఎస్ సుబ్రమణ్యం**



**తిరుమల,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలపై ఉండాలని మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు యధాతధం

**రైల్వేకి మాత్రమే రూ.100కోట్లు పెంపు**
**వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా**

**ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ నాగార్జునరెడ్డి**



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, రైల్వేకి మినహా విద్యుత్ ఛార్జీలు యధావిధంగానే ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ గౌరవాధ్యక్షుడు జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రి సిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘ (ఎస్ఎసి) సమావేశం మంగళవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయములో జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఎసి గౌరవ అధ్యక్షుడు జస్టిస్ నాగా ర్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు విద్యుత్ డిస్కమ్‌లకు సంబంధించి 2023-2024 వార్షిక ఆదాయ నివేదికను సమర్పించినట్లు తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరికమీషన్‌కు సండించినటారిఫ్, ఏ.పి,ట్రాన్స్‌కో,ట్రాన్స్ మిషన్ ప్రతిపాదనలను సమర్పించినట్లుతెలిపారు.జనవరి-29 నుండి ఫిబ్రవరి-01 వరకు ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరిపై బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలు నుండి అభ్యంతరానుల, సూచనలను స్వీకరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 19వ రాష్ట్ర సలహా సంఘం (ఎస్ఎసి) సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు, అధికారులుపాల్గొని,విద్యుత్‌టారీఫ్‌లపైకులంకశంగాచర్చలుజరిపినట్లు తెలిపారు. 2024-2025 వార్షిక సంవత్సరములో రైల్వేకి మాత్రమే అదనంగా రూ.100 కోట్లు రుపాయాల విద్యుత్ చార్జీలు పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజానీకంపై విద్యుత్ భారం ఉండదని, గతంలో ఉన్నవిధంగా విద్యుత్ ఛార్జీలు ఉంటాయే తప్ప, అదనంగా ఉండవని స్పష్టం చేసారు. రాష్ట్ర రైతాంగానికి నిరంతరాయంగా 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయా డిస్కమ్‌ల పరిధిలలో విద్యుత్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరిస్తామనితెలిపారు.చట్టబద్దంగానేవిద్యుత్ ఛార్జీలు విధించడం జరుగు తుందని, ఇతరత్రాల పేరుతో అదనంగా ఛార్జీలు వసూలు చేయబడవన్నారు. ఈ సమావేశంలో రామ్‌సింగ్, పి.వెంకటరామారెడ్డి పాల్గొన్నారు.

# మంత్రాల నెపంతో తల్లి కొడుకుల దారుణ హత్య

**గూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మంత్రాల నెపంతో ఓ యువకుడు ఇద్దరిని పట్ట పగలే నడి రోడ్డుపై దారణంగా హత్య చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనలో మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన తల్లి కొడకులు ఆలకుంట సమ్మక్క (60), ఆలకుంట సమ్మయ్య (40) అక్కడికక్కడే మృతి చెందారు. బొల్లెపెల్లి గ్రామానికి చెందిన శివరాత్రి కుమారస్వామి అనే యువకుడు ఇనుప రాడ్‌తో వీరిపై దాడి చేసి కొట్టడంతో తీవ్ర గాయాలై వారు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరిన స్థానికులు వెంటనే కుమారస్వామిని పట్టుకొని దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. తమ ఇంటి పక్కనే ఉండే సమ్మక్క కుటుంబం మంత్రాలు చేయడం వల్ల తన భార్య ఆరోగ్య పరిస్థితి బాగుండడం లేదంటూ నిందితుడు కుమారస్వామి గత కొన్ని సంవత్సరాలుగా వీరి వెంట పడుతున్నాడు. కుమారస్వామి నుండి తమకు ప్రాణహాని ఉందని ఇటీవల సమ్మక్క కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసారు. కాగా మంగళవారం మరో మారు గూడూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వస్తున్న సమ్మక్క కుటుంబ సభ్యులను బస్టాండ్ లో రోడ్డుపైనే అడ్డగించిన కుమారస్వామి వారిపై ఇనుపరాడ్‌తో దాడి చేసాడు. ఈ ఘటనలో సమ్మక్కతో పాటు ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

# కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది :నారా భువనేశ్వరీ

**మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం**

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎళ్ళ వేళలా అండగా ఉంటుందని నారా భువనేశ్వరీ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ చేపట్టిన నిజం గెలవాలి



కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సాగింది. ఉదయం శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకున్న ఆమెకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అటు పిమ్మట పుట్టపర్తి మండలంలోని నిడుమామిడి పంచాయతీ గాజులపల్లి గ్రామంలో అక్టోబర్ 1, 2023న చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన మునిమడుగు బాబాయ్య కుటుంబాన్ని పరామర్శించారు. దారి వెంబడి ఆమెకు మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చేరుకున్న ఆమె ఆయన కుటుంబాన్ని పరామర్శించి బాబయ్య చిత్రపటానికినివాళులర్పించారు. అనంతరం బాబయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్యకు రూ.3లక్షల చెక్కును అందజేశారు. అనంతరం ఓడిసి మండలంలోని గాజుకుంటపల్లి గ్రామంలో మృతి చెందిన రామచంద్ర కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందజేసి భవిష్యత్తులో టిడిపి పార్టీ అండదండగా ఉంటుందని మృతుల కుటుంబాలకు భరోసాను ఇచ్చారు. ఆ సందర్భంగా మృతుల కుటుంబీకులు భువనేశ్వరీని చూసి భావోద్వేగానికి గురయ్యారు. తదనానంతరం కదిరికి బయలుదేరి వెళ్ళారు. అక్కడ బిసి బాలికల హాస్టల్‌లో విద్యార్థులతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. కదిరిలో మద్దె గళ్ళ ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబును చేయని నేరానికి వైసిపి ప్రభుత్వం అన్యాయంగా 53 రోజులు జైల్లో పెట్టిన సమయంలో నాకు, నా కుటుంబానికి పార్టీ కార్యకర్తలే ధైర్యం కల్పించారని, వారి రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంబడి పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి పరిటాల సునీత, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బండారు శ్రావణి, పాముదుర్తి సంగా సుధాకర్, పెనుకొండ సవితమ్మ, సామకోటి ఆదినారాయణ, బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, పల్లపు జయచంద్రమోహన్, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# శివరాత్రికి సన్నాహాలు: ప్రారంభోత్సవాలు, సంబరాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మహాశివరాత్రి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో ప్రారంభోత్సవాలు సంబరాలకు శ్రీకారం చుట్టారు.అలాగే నియోజకవర్గంలో కూడా ప్రారంభోత్సవాల సందడి చోటు చేసుకుంది.వరుసగా ప్రారంభోత్సవాలు,భూమి పూజలు,శిలాఫలకాల సందడి చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో కాపు సామాజిక వర్గానికి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ప్రజల్ని ఆకట్టుకునే రీతిలో కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.ఎన్నికల వేళ ముందస్తు ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు.

**దేవస్థానం సారధ్యంలో ప్రారంభోత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మంగళవారం పలు ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారాన్ని కొత్తగా ఏర్పాటు చేసారు. ఇక్కడే కొత్తగా వంట శాలను ఏర్పాటు చేసారు. దానిని ప్రారంభోత్సవం చేసారు.

అలాగే ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో నిరుపేదల కోసం నిర్మించిన కళ్యాణమండపాన్ని ప్రారంభోత్సవం చేసారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బబియ్యపుమధుసూధనరెడ్డి హాజరయ్యారు.

**రూ.2కోట్లతో పనులకు ప్రారంభోత్సవాలు: చైర్మెన్** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన తాను తన హయాంలో సుమారు రూ.వంద కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. మంగళవారం భరద్వాజతీర్థానికి వెళ్ళు దారిలో కొండను తొలచి రోడ్డును వెడల్పు చేసి రూ.1.3కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించా మన్నారు. దానిని నేడు ప్రారంభోత్సవం చేసి భరద్వాజతీర్థంలోని భరద్వాజేశ్వరుని ఆలయం అలాగే గంగా సదన్ సత్రాలకు చక్కటి రోడ్డు నిర్మించామన్నారు. దానికి ముందు సుమారు రూ.3.5కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించామని వివరించారు. ముత్యాలమ్మగుడి ఆవరణలోని నిరుపేదలకు ఉపయోగపడే కళ్యాణమండపంను ఆధునీకరించామన్నారు. రూ.38 లక్షలతో ఈ పనులు చేపట్టి పూర్తి చేసామన్నారు. అలాగే నీలకంఠేశ్వరస్వామి ముఖ ద్వారం రూ.14లక్షలతో వంటశాలను రూ.14లక్షలతో నిర్మించామని దానిని నేడు ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభోత్సవం చేసినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

**అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన: ఎంఎల్‌ఏ** శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి బ్రాండ్ జగనన్న పాలన అని ఎంఎల్‌ఏ బియ్యపు



సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న దృశ్యం

మదుసూధనరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన దేవస్థానం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి మాట్లాడుతూ తాము బాధ్య తలు చేపట్టిన తరువాత దేవస్థానం సారధ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా గిరిప్రదక్షిణకు సంబంధించిన రోడ్డును రూ.23కోట్లతో చేపట్టామన్నారు.అలాగే స్వర ్ణముఖి అభివృద్ధికి చర్యలుతీసుకుంటుు న్నామ న్నారు. అలాగే ప్రాజెక్టు అభివృద్ధికి రూ.53కోట్లు నిధులు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఇఓ కె.యస్. రామారావు పర్యవేక్షణలో బోర్డు సభ్యులు లక్ష్మీ, సునీత, రమాప్రభ, మహేం ద్రరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జయశ్యాం, మున్నా రాయల్, చింతామణి పాండు ఆలయాధికారులు ఇఇ నూకారత్నం, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలో పలువురు అధికారుల బదిలీలు

**- ఆర్‌ఆర్‌బి చైర్మన్‌గా ఎన్.శ్రీనివాసరెడ్డి**

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార** రైల్వే శాఖలో వివిధ విభాగాలలో, వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు స్థాన చలనం కల్పిస్తూ రైల్వే మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం అర్బన్ ట్రాన్స్ పోర్ట్, హై స్పీడ్ డైరెక్టరేట్‌లో ప్రిన్సిపాల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అన్రూద్ గౌతంను పాటియాలలో కో మోటివ్ వర్క్స్ ప్రిన్సిపల్ సిఎంఇగా బదిలీ చేశారు. అలాగే లాతూరులోని మరాత్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ముఖ్య పరిపాలన అధికారిగా పని చేస్తున్న సిఎం రావున దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రిన్సిపాల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్‌గా నియమించారు.

# అడ్డదారుల వైఎస్సార్సీకి మంచిబుద్ధినివ్వు తల్లీ

**తిరుపతి,ఫిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దేశచరిత్రలోనే తిరుపతినియోజకవర్గంలో వైసిపి నేతలు, రెవెన్యూ,పోలీసు అధికారులు దొంగ ఓట్లకర్మాగారంగా తయారుచేశారని టిడిపి నేతలు మండిపడ్డారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా దొంగ ఓట్ల బాగోతంలో మొన్న ఐఏఎస్ అధికారి ,గత మున్సిపల్ కమిషనర్‌తోబాటు ఉప కమిషనర్, తాజాగా తిరుపతి జిల్లాలో ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐ,హెడ్‌కానిస్టేబుల్ సస్పెండ్ కావడం అక్రమాలకు పాల్పడినట్లు నిరూపితమైందన్నారు. వైసిపి నాయకులు అడ్డదారుల్లో నగరపాలకసంస్థ కౌన్సిల్ ఎన్నికలు, టౌన్ బ్యాంకు ఎన్నికలు ఏకంగా తిరుపతి ఎంపి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలిచారన్నారు. ఎన్నికల కమిషన్‌ను కన్నుకప్పి, ఎన్నికల అధికారులను భయపెట్టి 34వేల వరకు దొంగ ఓట్లు వేయించుకున్నారంటే ఈ పాపం వైసిపి నేతలదేనన్నారు. నిజంగా ప్రజలకు అభివృద్ధిపనులు, మంచి చేసివుంటే సంక్షేమంతో ఓట్లు వేసుకోలేనివాళ్ళు దొంగ ఓట్లతో అధికారంలో ఉన్నారన్నారు.

# న్యాయవ్యవస్థలో వచ్చిన సంస్కరణలు ప్రజలను ప్రయోజనకరమే

**- న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి**

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా న్యాయవ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలుంటున్నాయని న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి వ్యాఖ్యానించారు.న్యాయసేవాధికార వ్యవస్థ ద్వారా దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. లోక్ అదాలత్‌లో కక్షిదారుల నడుమ పరస్పర అవగాహన, ఒప్పందం కలిగించి వివిధ కేసులను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సాధారణంగా సత్వరం పరిష్కరించదగిన అనేక కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్ పడుతున్నాయన్నారు. ఇటువంటి పరిసి తుల్లో న్యాయ సేవాధికార సంస్థ ప్రయోజనాలు అందరికి తెలియాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని జిల్లా మండల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన కార్యక్రమాలను వివరిస్తూ ఏపీ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన న్యూస్ లెటర్ పుస్తకాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి న్యాయ సేవాధికారి సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి హైకోర్టులో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయవిజ్ఞానం పెంచడంలో ఈ సంస్థలు మరింత కృషి చేయాలన్నారు.ఈ న్యూస్ లెటరును ముద్రణా రూపంలో తేవడం మంచి ప్రయత్నం అన్నారు.ఇందువల న్యాయసేవాధికార సంస్థలు కోర్టు కక్షిదారులకు దీర్ఘకాలిక అపరిష్కృత కేసులను పరిష్కరించడంలో ఎంత ప్రయోజనం కలుగుతుంది.

pnb Housing Finance Limited
Ghar Ki Baat
www.pnbhousing.com

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# సంక్షోభంలో యువజనం

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు, యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజు రోజుకు నిరుత్సాహం, పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు.ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మిన హాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసి గ్రామంలో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాదిమంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతూ ఉన్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నది. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా, అర్ధాకలితో, అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు,వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మరొకపక్క నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్నవిజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేయవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్నది నిర్వివాదాంశం. అభివృద్ధి, సామాజిక చైతన్యం, ప్రణాళిక వ్యూహాలతో కాగితాలపై కలాలవిన్యాసంతో సిద్ధించేవి కావని, పల్లెపల్లెల్లో, ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా, సంస్కృతికంగా యువజనులంతా కృషిచేస్తేనే జాతి ఉజ్వల భవిష్యత్తుకు సుసాధ్యమవుతుందని ఏనాటి నుంచో పాలకులు వక్కాణిస్తూనే ఉన్నారు. ఇలాంటి ఎన్నో ఉపన్యాసాలు వింటూనే ఉంటాం. ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆచ్చెరువు గొలిపేలా పయనిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు యువజనుల్లో ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు.అటు గ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల,మత, వర్గ, బేధాలు అన్నవి లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు. ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీ కావు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు, దళారుల దక్షిణలు లేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా తీసుకోండి అందులో ఏ మేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి.అటు ఉద్యోగాలు రాక,స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకులోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు కూడా లేకపోలేదు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.ఇందుకు ముఖ్యంగాప్రభుత్వవైఖరిలో మార్పురావాలి.ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా వ్యవహరించాలి.

> విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.




రవీంద్రనాథ్ ఠాగూర్

> రాపిడి లేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.



చార్లెస్ డీగాల్

# ప్రజావాక్కు



## ప్రతిభ చాటితే ప్రభుత్వ ఉద్యోగం

ఎట్టకేలకు ఎన్నికలఏడాదిలో ఏపిప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనోటిఫికేషన్ ద్వారా 6100 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 2280ఎస్జీటి, 2299స్కూల్ అసిస్టెంట్, 1264 టిజిటి, 215 పిజిటి, 42 ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయి. మార్చి 15నుంచి 30వరకు నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. బిఈడి చేసిన వారికి కూడా ఎస్జీటి పోస్టులకు అవకాశం కల్పించారు. ఎడ్యుకేషన్‌లో డిప్లమా, బ్యాచిలర్ డిగ్రీ చదివి ఏళ్ల తరబడి ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న వారికి ఈ నోటిఫికేషన్ ఉపయోగకరం. పదవి విరమణ వయస్సు 62ఏళ్లు కాబట్టి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 50 ఏళ్లకు పెంచి ఉండాల్సింది. పోటీ తీవ్రంగా ఉన్నందున కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొంది తమ కలలను నిజం చేసుకోవచ్చు. అప్రెంటిస్ విధానాన్ని తెరపైకి తేవడం బాధాకరం.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అదనపు విద్యార్హతలు పరిగణనలోకి తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం త్వరలో నియమించబోయే లెక్చరర్, గురుకుల టీచర్, ఇతర నియామకాలలో నిర్ణయించిన విద్యార్హతలతోపాటుగా డిగ్రీ,పోస్టు గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి ఉపాధ్యాయ శిక్షణ, బిఇడి, ఎపిసెట్ వంటి ఉన్నత విద్య అర్హతతోపాటుగా, నిరుద్యోగుల ఎంప్లాయిమెంట్ సీనియారిటీ, వయోపరిమితి,ఎస్సీ,ఎస్టీ,బిసి వికలాంగుల రిజర్వేషన్ విధానంలో రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

ఈమధ్యకాలంలో కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి.ఒకవిధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమవుతుంది.ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

## సభా కాలాన్ని వృథా చేయకండి

ఇప్పుడు వేతకాల్సింది తప్పులు కాదు, చేయాల్సింది విమర్శలుకాదు. తెలంగాణ ప్రజలు ఆ సోయితో కాంగ్రెస్‌ని గెలిపించలేదు. మీరు మీకున్న ప్లానింగ్ ప్రాసెస్‌ని ముందు ఉంచండి అంతే కాని మీరు తప్పు చేశారు అంటే మీరు తప్పు చేశారు అని వాదులాడుకోవడానికి శాసనసభను వేదికగా చేసుకోవడం విచారకరం.గ్రావిటి ద్వారా కృష్ణనీళ్లు నల్గొండ మహబూబ్ నగర్‌కి ఎలా అందించొచ్చు ఆలోచించండి. తెలంగాణకు చిన్న నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని ఏ విధంగా వాడుకలోకి తీసుకొని రావొచ్చు ఆలోచన చేయండి. అంతేకాని వాదులాడుకోవడం వల్లవచ్చే ఉపయోగం ఏమి లేదు. ఇవ్వాలా నీటి వనరులు తెలంగాణకి అందకపోతే ఎలా వరి ఇంత విస్తృతంగా పండేదికాదు. విద్యాసాగర్ రావు గారి కృషి ఫలితంగా గోదావరి బేసిన్‌లో రావలసిన 79 శాతం వాటాను తెలంగాణ ఇవ్వాలా వాడుకుంటుంది. అదే బచావత్ ఆర్డర్ ప్రకారం 68 శాతంవాటా సాధించాలిసరే. కనీసంలో కనీసం 50 శాతం నీళ్లు అయినా సాధించాలి.

-భారత అవినాష్, హనుమకొండ

## నిరాటంకంగా కొనసాగించాలి

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-కె.నారాయణ రావు, నల్గొండజిల్లా

## శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి,పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతిసృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు,ఫ్యాక్టరీలో ఉత్పత్తి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద,ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉమ్మడి పౌరస్మృతితో సమానావకాశాలు!

**బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అం దుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు.కాంగ్రెస్ యువనేత పర్య టన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్ని కలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నా రు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.**

డా. కోలాహలం రామ్‌కిషోర్

ఏది ఏమైనా 'ఉమ్మడి పౌరస్మృతి' అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనే బిజెపి చిరకాల వాంఛ సాకారమయ్యే దిశగా వడివడిగా దాని అడుగులు పడుతున్నాయి.బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్లలో చాలావరకు నేర్చుకోగలిగింది. ముఖ్యంగా మొన్న అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరు మీద ఉంది. ఇప్పటికే కాశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరసంస్మృతిని ఆమోదిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈ 'ఉమ్మడి పౌరస్మృతి' ఆమోదించిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించింది.మానవజీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒకప్రధాన ఘట్టం. దానిలో వివాహం, దత్తత మొదలైన పౌర జీవితాన్ని ప్రభావితం చేసి వ్యవహారాలలో ఈ'ఉమ్మడి పౌరస్మృతి' అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అస్సాం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి అన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలే కావటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయటంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురు కావు.ఈ చట్టం ప్రకారం 'సహజీవనం' సాగిస్తున్న జంటలు కూడా వెంటనే తమ బంధాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అనే నిబంధనను ఈ చట్టంలో చేర్చారు.ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడు నెలల పాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్నవారికి పుట్టిన పిల్లలకు, వారి సంతానానికి సమాన హక్కులు ఉంటాయి.ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటిచట్టం అమలులో ఉండేది. ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, అదర్బజాన్, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా,సహజీవనం పేరిట జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది.సహజీవనం అనే భావన, ఆచరణ కూడా సంప్రసమాజానికి ఆమోదయోగ్యం కాదు. కానీ పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండా కొంతకాలం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయటం కలతలు, విభేదాలు రాగానే వెంటనే విడిపోయి,ఎవరికి వారుస్వతంత్రంగా బ్రతకటం మామూలైపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కువగా నలిగిపోతున్నది మహిళలు, వారికి కలిగిన సంతానం.సమాజ పరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు. ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన చట్టపరమైన రక్షణ గానీ,తమ కుటుంబ బంధు మిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతం అయ్యే మహిళలకు ఈ




చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుంది. అలాగే ముస్లీం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారు. అందువల్ల త్రిపుల్ తలాక్ 'చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్షత లేకుండా చేశారు.ముస్లిం సంప్రదాయంలో ఇది మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లీం మహిళల అందరిసామాజిక సమస్య ఇంతకాలం ఈ త్రిపుల్ తలాక్ అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు. అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశ విదేశాలలో పోరాటాలుచేశారు. అందుకే ముస్లీం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంలోనే 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో ఇస్లామిక్ దేశాలలో కూడా మార్పులు చోటు చేసుకుని ఈవిధానాన్ని రద్దే చేశాయని ఆయన పార్లమెంట్లో బలంగా తెలిపారు.సమానత్వం అనేది భావనలోనే కాకుండా ఆచరణలో చూపినప్పుడే అది సార్థకమవుతుంది. భవిష్యత్తులో దేశంలో అన్నీ రాష్ట్రాల్లో కూడా ఈ చట్టం అమల్లోకి వస్తే లింగ సమానత్వం సాధించిన దేశంగా భారత్‌కుమంచి పేరు వస్తుంది.'ఉమ్మడి పౌరస్మృతి'ని చాలా కాలం అనేక మంది అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకుంటున్నారు. వారి ఉద్దేశ్యంలో 'ముస్లింల అంతర్గత మత సంప్రదాయాల్లో జోక్యం చేసుకోవడం ఎందుకు? వారి మనోభావాలను దెబ్బతీయటం ఎందుకు' అనే ధర్మసంకటంలో పడి ఇలాంటి భావాలను అడ్డుకుంటున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు కూడా. దీనివల్ల మహిళలు నష్టపోతున్నారు. అనేక సమాన అవకాశాలూ,హక్కులను కోల్పోతున్నారు.మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వ విద్యాలయంలో,విద్యాసంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు లభిస్తున్నాయి. వీటిని ఇంకా విస్తృతపరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది.ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది.రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్‌సింగ్ దామి' ఈబిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి 'రంజనా పి.దేశాయ్' నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేకసార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన సిఫారసులను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సిఫారసుల్లో కుల, మతాలలో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు తీసుకుని రావడంతో తమపార్టీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా ఇలాంటి చట్టాన్ని తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు ప్రజలకు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రామాలయం నిర్మాణం సాకారం కావడంతో లోక్‌సభ ఎన్నికల్లో తమకిక తిరుగులేదనే ధీమాతో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని కూడా సహకారం చేస్తామన్న వారి వాగ్దానాలను జనం నమ్మేందుకు వీలుంది. బిజెపి ధీమా అంతా తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు. అందుకు తగినట్లుగానే ఇండియా కూటమి కూడా రోజురోజుకు బలహీన పడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. వారి మధ్య ప్రజల సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణ క్షేత్రం నుండి తప్పుకుంటున్నారు.కాంగ్రెస్ యువనేత పర్యటన పేరుతో దూరదూరంగా తిరుగుతున్నాడు. ఇందుకు భిన్నంగా బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటిలో లోక్‌సభ ఎన్నికలలోపే ఆ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమల నాథులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి పౌరస్మృతి మతమపరమైనది కాదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ●

# రసాయనిక ఎరువుల్లేని వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

పులి రాజు

వ్యవసాయంలో విషపూరితమైన క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపై తీవ్రమైన ఆరోపణలు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుగుమందుల వాడకంవల్ల మూడు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. సంవత్సరానికి 20వేల మంది మరణిస్తున్నారని అంచనా వేసింది. సంతాన ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఈ పురుగుల మందు వలన ప్రజల ఆరోగ్యం,భూమి, పర్యావరణం దెబ్బతింటున్నాయి. ప్రపంచంలో పురుగుల మందుల ఉత్పత్తుల్లో అమెరికా, జపాన్, చైనా, భారతదేశం నాలుగో స్థానంలో ఉన్నాయి. పురుగల మందుల ఉత్పత్తుల్లో భవిష్యత్తులో భారతదేశం 'ద గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా తయారయ్యే అవకాశంఉంది. ప్రభుత్వం భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 54,140 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్‌ను ఉపయోగిస్తున్నాం. మొదటిస్థానంలో మహారాష్ట్ర 13,175 మెట్రిక్ టన్స్, రెండోస్థానంలో పంజాబ్ 11,688 మెట్రిక్ టన్నుల పురుగుల మందులను ఉపయోగిస్తున్నారు. దేశంలో పెస్టిసైడ్స్ మూలంగా ప్రతి సంవత్సరం 42వేల కోట్లరూపాయల టర్నోవర్ అవుతున్నట్లు అంచనా. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, పంటలను కాపాడే లక్ష్యంతో వ్యవసాయంలో పురుగుల మందులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో ప్రభుత్వ ఆమోదం పొందిన 318 పురుగుమందుల కంపెనీలు ఉన్నాయి. ప్రపంచంలో ఒక హెక్టార్‌కు సగటున 500 గ్రాముల పురుగుల మందులు ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో ఒక హెక్టారుకు 381 గ్రాముల పురుగల మందులు వాడుతున్నాం. ప్రపంచ సగటుకంటే తక్కువ.ముఖ్యంగా కూరగాయల సాగు దాదాపు 13-14శాతం వరకు పురుగుమందులువాడతారు. మిరప, బెండకాయలో హెక్టారుకు 5.13 గ్రాముల పురుగుల మందును వాడుతున్నారు. దేశంలో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతో పురుగుల మందుల వాడకం దుకాణం యాజమానిపై ఆధారపడి వాడుతున్నారు. ఏ రోగానికి ఏ




మందుకొట్టాలో ఎంత మోతాదులో కొట్టాలో కూడా రైతులకు పెద్ద అవగాహనలేదు. పురుగుల బారినుండి పంటను రక్షించుకొని ఎక్కువ దిగుబడి రావాలని రైతులు పురుగుల మందు ఉపయోగిస్తున్నారు. విచక్షణారహిత వినియోగం పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవులకు ఆరోగ్యానికికూడా హానికరం.హరిత విప్లవం ప్రారంభం అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధి కోసం వ్యవసాయ రసాయనాల విస్తృత వినియోగం. తత్ఫలితంగా దేశం ఆహారఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. దేశంలో 234 పురుగుమందులలో 24 రకాల పెస్టిసైడ్స్ కేన్సర్ కారకాలుగా గుర్తించబడ్డాయి. కూరగాయలు, పండ్లలో క్రిమిసంహారక మందులను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవ శరీరంలో ఈ పురుగుల మందుల రసాయనాలు పేరుకుపోయి, ఫలితంగా కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి.దేశంలో ప్రజలు వారి ఆహారం ద్వారా ప్రతిరోజూ 0.5మిల్లీ గ్రాముల క్రిమిసంహారకాలను తీసుకుంటున్నారని 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ ప్రీవెన్షన్ అండ్ రీసెర్చ్ సెంటర్' వెల్లడించింది.రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్, పరిశోధనా కేంద్రం భారతదేశంలో కేన్సర్‌కు మొదటి కారణం పొగాకు,రెండవ కారణం పురుగుల మందుల వాడకం అని ధ్రువీకరించింది.పురుగులమందులు, రసాయనిక ఎరువుల ఉపయోగంతో మెదడు,కాలేయ, చర్మం పునరుత్పత్తిని, పక్షుల జనాభా తగ్గడానికి దారితీస్తుంది. పక్షుల, జంతువుల మరణాలపై ప్రభావం చూపుతుంది.పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమిలో రోజురోజుకు వానపాముల సంఖ్య తగ్గిపోవడంతో పంటల ఉత్పత్తి తగ్గుతుంది. క్రిమిసంహారకాలను, రసాయన ఎరువులను పొలాలకి ప్రయోగించినప్పుడు అది మొదట మట్టినికలుషితం చేస్తుంది. తర్వాత భూగర్భజలాలను కలుషితం చేస్తాయి.తాగే నీటిపైన ప్రభావంతో పుట్టే పిల్లలు వివిధ రకాల అంగవైకల్యంతో పుడతారు. నరాల సంబంధమైన వ్యాధులు కాలేయవ్యాధులు, కంటి సమస్యలు లాంటి అనేకరకాలైన వ్యాధులు వస్తాయి. కాబట్టి రైతులు అవసరం మేరకే పురుగుల మందులను,రసాయనిక ఎరువులను వాడాలి. పురుగుల మందులను రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని దానివల్ల వచ్చే నష్టాలను రైతులకు ప్రభుత్వాలు వివరించాలి. పురుగుల మందుల, రసాయనిక ఎరువుల కంపెనీలపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. ●

# ఓట్లలూటీతో ప్రజాస్వామ్యం ఖూనీ

జె.జె.సి.పి. బాబూరావు

అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెల్లువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండిగఢ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ఆ ఎన్నికల ఫలితాలు బూటకం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. చండీఘడ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్-కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ -కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ అయిన బిజెపి పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కి ఎన్నికలు జరగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ ఆప్-కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బిజెపి



అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయసంగా గెలిచి ఉండేవారు. కాని ఫలితాలు తారుమారు అయ్యాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిల్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ పిటిషన్‌పై సిజెఐ, జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పుపడుతూ అంతిమంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయినది' అని ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. రిటర్నింగ్ అధికారి వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలను నిర్వహించాల్సిన తీరు ఇలాగేనా? అని ఆ రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఓట్లను చెరిపేయడానికి వీలులేని విధంగా బ్యాలట్ పేపర్‌లను రూపొందించే విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన సూచిస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఇది ప్రజాస్వామ్యం హత్యే. ఆయనపై విచారణ జరపాలి అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు హర్షించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బ్యాలెట్ పేపర్లు, వీడియోలతో సహా ఈ ఎన్నికకు సంబంధించిన అన్ని రికార్డులనూ భద్రపర్చాలని, వాటన్నింటినీ పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు అందచేయాలి అని ధర్మాసనం ఆదేశించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఏదిఏమైనా ఎన్నికల కమిషన్ ఇలాంటి ప్రజాస్వామ్యహత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు పరుస్తూ సజావుగా ఎన్నికలప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# నిరుద్యోగులను మోసం చేసిన జగన్:జీవీ

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేసేందుకు సీఎం జగన్‌రెడ్డి దగా డిఎస్సీని విడుదల చేయడం దుర్మార్గమని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. మెగా డిఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగు యువత, తెదేపా ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ కార్యక్రమాలు మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీ.వీ ఆంజనేయులు నర్సరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి




నివాళులర్పించి ప్రసంగించారు. జీ.వీ మాట్లాడుతూ జగన్‌రెడ్డి నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఐదేళ్ళుగా నోటిఫికేషన్లు ఇవ్వకుండా కేవలం ఎన్నికలకు రెండు నెలలు సమయం ఉండగా 6100 పోస్టులు విడుదల చేయడం దుర్మార్గమన్నారు. అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ ఇస్తానని చెప్పి ఇప్పుడు దగా డిఎస్సీ ఇస్తారా అని ప్రశ్నించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి ఇవ్వకుండా యువతను నట్టేట ముంచారని దుయ్యబట్టారు. చంద్రబాబు హయాంలో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు. జగన్‌ను నమ్మి యువత దారుణంగా మోసపోయారన్నారు. యువతే జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించనున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బోడేపూడి శంకర్, లగడపాటి శ్రీనివాస్, జానీ, కూరపాటి హనుమంతరావు, నర్రా కిషోర్, వీరగంధం ఆనంద్, చింత గంగయ్య, వీరగంధం ప్రశాంత్, తెదేపా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'దూరవిద్య' పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : వర్సిటీలోని దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 20నుంచి జరగనున్న పరీక్షలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి పేర్కొన్నారు.రాష్ట్రంలోని వివిధ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో మంగళవారం వర్సిటీలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరవిద్య కేంద్రం విశ్వవిద్యాలయాలకు పట్టుకొమ్మలని వాటిని సమర్థవంతంగా నిర్వహించి




విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడాలన్నారు.ఆ దిశగా రానున్న పరీక్షలను ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.అందుకు చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యత వహించాలని కోరారు.వర్సిటీ న్యాక్ ర్యాంక్ సాధించే దిశలో తమవంతు పాత్రను పోషించాలని సూచించారు.దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర భట్టు నాగరాజు మాట్లాడుతూ ఈనెల 20వ తేది నుంచి మొదటి,రెండవ,మూడవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలతోపాటు వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.ఈ క్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ల సందేహాలను డైరెక్టర్,కోఆర్డినేటర్లు నివృత్తిచేశారు.సమావేశానికి వర్సిటీ పరిధిలో ఉన్న 130మంది చీఫ్ సూపరింటెండెంట్లు అకాడమిక్ కౌన్సిలర్లు హాజరయ్యారు.



# గుంటూరు వార్త

## యార్డుకు 1లక్షా 49వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,49,013బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,37,129 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 1,01,807 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 20,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.9,000నుంచి 20,000 వరకు, 273 నంబర్ రకం రూ.13,500 నుంచి రూ.20,500 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 21,500 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.21,500వరకు, బాడిగి రూ.10,000 నుంచి 21,000వరకు,తాలురకం రూ.5,500 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

# సర్వే బృందాలు ఇంటింటికీ వెళ్లి ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాలి

## -మునిసిపల్, వైద్య,ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష






గుంటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి: నగరంలో ప్రస్తుతం వాంతులు, విరోచనాలు తదితర అస్వస్థత లక్షణాలున్న వారి సంఖ్య తగ్గుముఖం పట్టిందని, పూర్తిస్థాయిలో తగ్గేదాకా ప్రత్యేక సర్వే బృందాలు ఇంటింటికీ వెళ్లి ముందస్తు జాగ్రత్త చర్యలు తెలియజేయటంతోపాటు, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్న ఆత్మస్తైర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్యేకాధికారి తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలిసి వైద్యఆరోగ్యశాఖ,. మునిసిపల్ ఇంటింటి సర్వే కోసం ఏర్పాటు చేసిన బృందాల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వాంతులు, విరోచనాల లక్షణాలున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక సర్వే బృందాలు వైద్యఆరోగ్యశాఖ అందించే కరపత్రాలను, అవసరమైన మందులను పంపిణీ చేయటంతోపాటు అస్వస్థత లక్షణాలతో ఉన్న వారికి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అస్వస్థతకు గల కారణాలు ఇప్పటికీ తెలియరాలేదని, మంచినీటి శాంపిల్స్ ఫలితాలు రావాల్సి ఉన్నందున, ప్రస్తుతం నగరపాలక సంస్థ ట్యాంకర్ల సరఫరా చేస్తున్న మంచినీటిని మాత్రమే కాచి చల్లార్చి తాగాలని తెలియజేయలన్నారు. కొద్దిపాటి అస్వస్థ లక్షణాలున్నా ప్రత్యేక మెడికల్ క్యాంపులకు వచ్చి వైద్యసేవలు పొందాలని ప్రజలకు తెలియజెప్పాలన్నారు. లక్షణాలను బట్టి స్థానిక ప్రాథమిక వైద్యకేంద్రం, జిల్లా ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి వైద్యసేవలు అందిస్తారని అవగాహన కల్పించాలన్నారు. సర్వే బృందాల పర్యవేక్షణ అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించిన పారిశుధ్యం, మంచినీటి పైప్‌లైన్లకు సంబంధించిన సమస్యలను ఎప్పటికపుడు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని అన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, జాయింట్ కలెక్టర్లు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ నిర్మలా గ్లోరి, రీజనల్ డైరెక్టర్ శోభారాణి, నగరపాలకసంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఎస్ఇ సుందరరామిరెడ్డి, వైద్యాధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.



ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామంలో సిఎం పర్యటనకు హెలిప్యాడ్ నిర్మాణం పరిశీలిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తదితరులు

## అద్భుతంగా అలరించిన చిన్నారి



గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : భీమవరానికి చెందిన 7ఏండ్ల బాల మేధావి బొలిశెట్టి చేతన చేసిన భగవద్గీత పారాయణం అందర్ని అచెర్రువు చెందేలా చేసిందని 3వ తరగతి చదువుతున్న చిన్నపాప తాత్పర్యంతో సహా భగవద్గీతలోని 700శ్లోకాలు చెప్పటం చాల గొప్పవిషయమని ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ అన్నారు.స్థానిక ఆర్టీసీ కాలనీలోని భూపాల్ హైట్స్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో అవగాహన సంస్థ ఆధ్వర్యంలో బొలిశెట్టి చేతన భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక అవగాహన సంస్థ సభ్యులు ఆపాప ప్రావీణ్యత ఆశ్చర్య చకితులై ఘనంగా సత్కరించారు.కార్యక్రమం ముగింపులో యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ప్రింట్‌మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బొలిశెట్టి చేతన గురించి తెలుసుకొని ఆహ్వానించామని అయితే తాము విన్నదానికన్నా ఆ పాప భగవద్గీత పారాయణం చేసినతీరు చాలా గొప్పగా ఉందన్నారు.అవగాహన సంస్థ సభ్యులు,విశ్రాంత ఎస్పీ మార్కండేయులు,శ్రీనివాసరావు,ప్రభాకరరెడ్డి,చేతనను ప్రశంసిస్తూ మాట్లాడారు.

## కలుషిత నీరు ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్రపురపాలక కమీషనర్ , పరిపాలన డైరెక్టర్ విస్తృత పర్యటన

గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : శారదా కాలనీలోని ప్రతి ఇంటిలో తాగునీటి సరఫరా జరిగే సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని,ఇళ్ళల్లో నిల్వ చేసిన నీటిన కూడా తొలగించేలా ఎమినిటి కార్యదర్శులు,ఇంజనీరింగ్ అధకారులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని కమీషనర్,డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీకేష్ బి.లత్కర్ తెలిపారు.మంగళవారం నగర కమీషనర్ కీర్తిచేకూరి,స్పెషల్ ఆఫీసర్,తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్,ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు,ఇతర అధికారులతో కలసి సిడిఎంఏ శారదాకాలనీ రిజర్వాయర్,పట్టణ ఆరోగ్యకేంద్రం,పలు వీధుల్లోని పైప్‌లైన్ కనెక్షన్స్‌ని పరిశీలించి,తగు ఆదేశాలు జారీ చేశారు.క్లోరినేషన్ ప్లాంట్‌నుండి గత 10రోజులుగా తాగునీటిలో కలపిన క్లోరిన్ వివరాలు నమోదుచేసిన రిజిస్టర్ తనిఖీ చేసి ఇంజనీరింగ్ అధికారులను సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.లైన్ల వారిగా విధులు కేటాయించబడ్డ ఇంజనీరింగ్ అధికారుల తప్పనిసరిగా ప్రతి ఇంటి నుంచి త్రాగునీటి సరఫరా సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని,అలాగే ఇళ్ళల్లో నీటినినిల్వ చేసుకుంటే వాటిని పరిశీలించి,ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ఆదేశించారు.శారదాకాలనీలోని ప్రతి వీధి లోని పైప్‌లైన్లను పూర్తిస్థాయిలో తనిఖీ నిర్వహించి,పైప్‌లైన్ లీకులు,సైడ్ కాల్వల్లో ,సమాంతరంగా ఉన్న పైప్‌లైన్లను,నీటి కుళాయిలను యుద్ధప్రాతిపదికన షిఫ్ట్ చేయడానికి అవసరమైన సిబ్బంది,సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని ఎస్ఈని ఆదేశించారు.అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి,చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.కేంద్రంలో అదనపు వైద్యులు,వైద్య సిబ్బంది,తగిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు.కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ శారదకాలనీ రిజర్వాయర్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి,లైన్లవారీగా సీనియర్ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని తెలిపారు.రిజర్వాయర్ల వద్ద క్లోరినేషన్ ను డిఈఈలు నేరుగా పరిశీలించి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇప్పటికే రిజర్వాయర్లు వారీగా తాగునీటి సరఫరా,ఆరోగ్య సమస్యలపై ఆటోల ద్వారా మైక్ ప్రచారం చేస్తున్నామని తెలిపారు.

## కుట్టుమిషన్ రిపేర్‌పై శిక్షణ కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : వర్సిటీలోని కమ్యూనిటి సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) విభాగంలో నైపుణ్య శిక్షణ కేంద్రంలో కుట్టుమిషన్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రిపేర్,సర్వీసింగ్‌లపై తగు శిక్షణ ఇవ్వడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య కరుణ పాల్గొని సిఎస్ఆర్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేయబడం అభినందనీయమన్నారు.గ్రామీణ మహిళలు ఈ శిక్షణలో నైపుణ్యం పొంది వారి కుట్టుమిషన్ రిపేర్,సర్వీసింగ్ చేసుకోవడం ద్వారా సమయాన్ని డబ్బుని ఆదా చేసుకుంటారన్నారు.భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ కుట్టుమిషన్లపై శిక్షణ ఇవ్వాలని సూచించారు.సిఎస్ఆర్ కోఆర్డినేటర్ ఆచార్య సరస్వతి రాజు మాట్లాడుతూ వచ్చే వారంలో జూట్ బ్యాగ్‌లు తయారీ,వివిధ రకాల ఉత్పత్తుల పై నెలరోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న మహిళలు 9848286477నంబర్ లో సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో 20మంది వర్సిటీ పరిసర ప్రాంతాల మహిళలు శిక్షణ పొందడం గమనార్హం.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ,కే.రూప,శిక్షకులు షేక్ కరీముల్లా,సిబ్బంది సాయిలీల,ఎన్ శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన శాఖ సంచాలకులు


గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్నకుమార్, టి.విజయలక్ష్మి, డైరెక్టర్ లైబ్రరీస్,బ్రిటిష్ కౌన్సిల్,మేఘా కక్కర్,హెడ్ లైబ్రరీస్,బ్రిటిష్ కౌన్సిల్ సందర్శించి పౌరగ్రంథాలయాలను డిజిటలైజ్ చేయడం,పేద విద్యార్థులకు బాసటగా ఉండి ఉచిత సాఫ్ట్‌వేర్ పాలసీ అంశాల గురించి చర్చించారు.జిల్లా గ్రంథాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని



విద్యార్థులతో చర్చించి సంతృప్తి వ్యక్తంచేశారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు జి.మహేష్,ఉపసంచాలకులు షేక్ పీర్ అహ్మద్,సహాయ సంచాలకులు రవికుమార్,కందుల ఝాన్సీ లక్ష్మీ కార్యదర్శి,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయ,జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : వర్సిటీలోని ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.గాయత్రీ రమ్య తెలిపారు.ఈ నెల 15,16తేదీల్లో జరిగే కాంటెంపరరీ స్ట్రాటజీస్ ఇన్ డ్రగ్ ప్రొడక్ట్ డిజైన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే చంద్రబాబు సిఎం కావాల్సిందే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కాలన్నా, గ్రామాలు తిరిగి కోలుకోవాలన్నా చంద్రబాబే సరైన వ్యక్తి అని, ఆయన ముఖ్యమంత్రి అయితేనే తమ సమస్యలకు పరిష్కారమని, ప్రజలంతా స్పష్టతతో ఉన్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో కొత్త రాజాపేట నుంచి 20 కుటుంబాలు, గొట్టిపాడు గ్రామాలకు చెందిన 6 కుటుంబాల వైసిపి కార్యకర్తలు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలోకి చేరారు. మాజీమంత్రి ప్రత్తిపాటి వారందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎలాంటి స్వప్రయోజనాలు ఆశించని సామాన్య కార్యకర్తలు సైతం వైకాపాకు దూరం అవుతుండటానికి కారణాలు ఏమిటో జగనైనా జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. వైకాపా వైఖరి నచ్చక టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చి తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో టిడిపిలోకి వారు చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, కొత్త రాజాపేట గ్రామ పార్టీ నాయకులు గోపాల శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, కృష్ణ, వేణు, బిక్షాలు, మరియు గొట్టిపాడు గ్రామ పార్టీ నాయకులు శివ, చిన్న తదితరులు పాల్గొన్నారు.



### ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

నాదెండ్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త: మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన రాళ్లబండి వాసు, వల్లేరు శ్రీనివాసరావులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి ఆ యువకులను పరామర్శించి వారికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ10వేలు చొప్పున మొత్తం 20వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కనపర్రు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం చేయాలి

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: రానున్న తెలుగుదేశం, జనసేన ప్రభుత్వంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఉమ్మడి ఆలోచనతో రూపొందించిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీసుకువెళ్లాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం రాత్రి పట్టణంలోని 9వ వార్డులో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని సిఆర్ కాలనీ, రజకకాలనీలలో ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తల్లికి వందనం పేరిట ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అందరికి ఒక్కొక్కరికి రూ15వేల చొప్పున ప్రతి ఏటా ఇస్తామని, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. వార్డు పరిధిలో ఉన్న ఓ టీస్టాల్ వద్ద ప్రత్తిపాటి ఆగి వారితో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీ స్టాల్ వద్ద ప్రజలు ప్రత్తిపాటితో మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వ పన్నులపై తమ ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు బిల్లులు వేలల్లో వస్తున్నాయని అవి తీవ్ర భారంగా మారాయని టీస్టాల్ యజమాని ప్రత్తిపాటికి తెలిపారు. మరో రెండు నెలల్లో ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వారికి తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆ టీస్టాల్లో ప్రత్తిపాటి టీ త్రాగారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జనసేన నాయకులు మునీర్‌హసన్, సుభాని తదితర నాయకులు పాల్గొన్నారు.



### టిడిపి కార్యకర్త మృతికి నివాళి

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త అన్నపురెడ్డి హరి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం 26వ వార్డులోని హరి నివాసానికి వెళ్లి హరి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం హరి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, యూనిట్ ఇన్‌ఛార్జ్ షేక్ మస్తాన్‌వలి, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ నజీరున్నీసా బేగం, మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.

### చిలుకూరి కుటుంబానికి మర్రి రాజశేఖర్ పరామర్శ

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: అన్నంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన చిలుకూరి బ్రహ్మం సోమవారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి బ్రహ్మం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తోపాటు వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసు, గొట్టిపాటి సాంబశివరావు, పమిడి శ్రీనివాస్, సొంబాబులు నివాళులు అర్పించారు.



### నాదెండ్ల మండలం వైసిపి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి బాధ్యతల స్వీకారం

నాదెండ్ల,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: మండల వైసిపి అధ్యక్షుడిగా గొంటు శ్రీనివాసరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త శ్రీనివాసరెడ్డిని మండలపార్టీ అధ్యక్షులుగా ప్రకటించారు. వైసిపి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డిని రాజేష్‌నాయుడు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికలలో శ్రీనివాసరెడ్డి ఎంతో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ గెలుపుకోసం కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, చిలకలూరిపేట ఎంపిపి దేవినేని శంకర్రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా వేములయ్య, వైసిపి నాయకులు గంటా శంకర్, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, పిడతల ఝాన్సీసాగర్, పెదవలి చినబాబు, వెంగళరాయుడు, నాగరాజు, వీరాంజనేయులు, కోటేశ్వరరావు, నాగూర్, సురేష్, శ్రీకాంత్, మంగు ఎడుకొండలు, గోపతోటి జాన్ తదితరులు పాల్గొన్నారు.



### జనసేన-టిడిపి కూటమిని గెలిపిస్తే ప్రజల జీవితాల్లో అనూహ్య మార్పు

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: జనసేన-టిడిపి కూటమిని గెలిపిస్తే ప్రజల జీవితాలలో అనూహ్యమార్పు సాధ్యమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన ప్రతి సర్వే జనసేన, టిడిపి విజయాన్ని స్పష్టం చేస్తున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి జగన్ తాను బటన్ నొక్కుతున్నాను ప్రజలు తన పార్టీకు బటన్ నొక్కుతారనే భ్రమలో ఉన్నారని, వైసిపి నాయకులకు సైతం అహంకారం తలకెక్కిందని అన్నారు. ఈ అహంకారాన్ని కిందకు దించాలంటే ఒకే ఒక్క శక్తి జనసేన,టిడిపి కూటమి వల్లే సాధ్యం అవుతుందని వివరించారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలతో, ప్రజాకంటక పాలనతో రాష్ట్రాన్ని పాలించే అధికారం వైసిపి కోల్పోయిందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జనసేన,టిడిపి కూటమికి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

### హోంగార్డుల కుటుంబాలకు అండగా నిలిచిన ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : అనారోగ్యంతో మరణించిన, బాధపడుతున్న హోంగార్డుల కుటుంబాలకు పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అండగా నిలిచారు. తమ సహ ఉద్యోగుల కుటుంబాలకు సహాయం చేసేందుకు ఒక రోజు వేతనాన్ని అందించిన జిల్లా హోంగార్డులను మంగళవారం ఆయన అభినందించారు. అనారోగ్యంతో మరణించిన ఏ.శేషుకాంతారావు కుటుంబానికి రూ.5 లక్షల సహాయాన్ని అందించారు. మరో హోంగార్డు కె.మోహన్‌శేషుకుమార్ ఆరోగ్యం బాగలేకపోవడంతో వారి కుటుంబానికి రూ.4 లక్షలను జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన హోంగార్డులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. వై.రవికిరణ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## తిరుమల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు జస్ట్ డయల్ సంస్థలో ఉద్యోగాలు సాధించారు. మొత్తం 120 మంది విద్యార్థులు ఆన్‌లైన్ టెస్ట్‌కు హాజరయ్యారు. వారిలో గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా 23 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.2.76 లక్షలు వార్షిక వేతనం ఉంటుందని సంస్థ ప్రతినిధులు సంపూర్ణరావు, సుధీర్‌లు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ మాట్లాడుతూ అత్యధిక వేతనాలతో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణలు అభినందించారు.



### కర్లకుంటలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు విగ్రహావిష్కరణ

రొంపిచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మండలంలోని కర్లకంట గ్రామంలో మాజీ సర్పంచ్ మందలపు వెంకటేశ్వర్లు విగ్రహావిష్కరణ కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందలపు వెంకటేశ్వరరావు పార్టీ పటిష్టతకు చేసిన కృషిని గుర్తు చేశారు. అదే విధంగా కర్లకుంట గ్రామ అభివృద్ధిలోనూ ఆయన కీలకపాత్ర పోషించారని తెలిపారు. కర్లకుంట గ్రామం తెలుగుదేశంపార్టీకి గతంలో కంచుకోటగా ఉండేదన్నారు. తిరిగి అటువంటి పరిస్థితిని గ్రామంలో తీసుకురావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని పూర్తి మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. మరో కొద్ది నెలల్లోనే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్ర పాలన ప్రారంభిస్తారని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు మంచి చేసే కార్యక్రమాలను చేపడతామని వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, గ్రామ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.



### విద్యార్థుల నైపుణ్యాలకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం: ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనల ఏర్పాటు ఎంతో సంతోషమని, విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు



దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న వివిధ కార్యక్రమాలను, నాడు - నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని ఆయన వివరించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వారిని బావి శాస్త్రవేత్తలుగా ఎదిగే విధంగా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. మొత్తం పాఠశాల నుండి 126 ప్రాజెక్ట్‌లు వచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. సి.హెచ్.విజయ, జి.నీలిమ, పి.పుణ్యవతి, ఎస్.జమీర్, పి.సమీరా, పి.సంధ్య, జి.వీరలక్ష్మి, ఎస్.రయ్యన్, కె.మమత, డి.భానుబేగం, బాల ఏసు తదితరులు విజేతలుగా నిలిచారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ ఏఏ మధుకుమార్, డాక్టర్ మహిమ, సీతారామయ్య, చిన్నఆదెయ్య, వీరప్పయ్య, శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### యువత కోసం మినీ జాబ్ మేళా

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనీ ఆధ్వర్యంలో ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మినీ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారు. వివరాలను జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 14న కలెక్టరేట్‌లో జాబ్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేతనం వారి విద్యార్హతను బట్టి రూ.25 వేల వరకు ఉంటుందన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, బిటెక్, డిప్లమో ఫార్మసీ చదివిన విద్యార్థులు 18-35 సంవత్సరాలలోపు ఉన్నవారు బయోడేటాతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని జిల్లా అధికారి సంజీవరావు కోరారు.

### జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన యువకుడు



యడ్లపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని,మైమునాల మూడవ కుమారుడు షేక్ షరీఫ్ జేఈఈ మెయిన్స్ పరీక్షలలో తన సత్తాచాటాడు. ఈ సందర్భంగా తండ్రి సుభాని తెలుపుతూ విజయవాడలో విద్యనభ్యసించుతున్నాడని, జేఈఈ మెయిన్స్‌కు సంబంధించి ఫలితాలలో 99.51శాతంతో ఉత్తీర్ణత సాధించటం జరిగిందన్నారు. షరీఫ్ అప్లికేషన్ నెంబరు 240310955711 తెలిపాడు. మంచి ఉత్తీర్ణతశాతం సాధించిన సంధర్భంగా షరీఫ్‌ను పలువురు అభినందనలు తెలిపారు.

### మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలి : సిపిఐ డిమాండ్

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ డిమాండ్‌చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు జీఓ రూపంలో విడుదల చేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ మంగళవారం మున్సిపల్ కార్మికులు, సిపిఐ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ సమ్మెచేసినప్పుడు ప్రభుత్వం కార్మిక నాయకులకు పిలిచి రూ21వేలకు జీతం పెంచుతామని చెప్పి ఇప్పటివరకు ఉత్తర్వులు విడుదల చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఒప్పుకున్న విధంగా సమస్యలు పరిష్కరించకపోతే దశలవారిగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏఐటియుసి ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, బొంతా భగత్‌సింగ్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె చెంచయ్య, చిన యోగయ్య, పోలయ్య, ఎడుకొండలు, పోతురాజు, నాగేంద్రబాబు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్‌కు అందచేశారు.



### ప్రపంచ రేడియో దినోత్సవం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 13,ప్రభాత వార్త : టివిలు,ఇంటర్నేట్‌లకు ప్రజలు ఎంతగా అలవాటు పడినప్పటికీ అర్ధవంతమైన ఆరోగ్యవంతమైన భాషా వినియోగానికి,భావాల ప్రసారానికి రేడియో ఎంతో ఉపయోగపడే మాధ్యమంగా ఇప్పటికీ కొనసాగుతుండడం గొప్పవిషయమని అవగాహన సంస్థ సభ్యులు కొనియాడారు. నాటక రచయిత కావూరి సత్యనారాయణ వి.వి.రావ్‌తదితరులు మాట్లాడారు.

## పార్వతీ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నూజెండ్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త: మండలంలోని అప్పాపురం గ్రామంలో పార్వతీ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయంలో 11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హోమాలు, అభిషేకాలు, కళ్యాణోత్సవం ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు చిట్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



### 'అప్రెంటీస్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి.'

వినుకొండ, ఫిబ్రవరి13, ప్రభాతవార్త: ఉపాధ్యాయ నియామకాల్లో బానిస వ్యవస్థగా ఉన్న అప్రెంటిస్ విధానం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్‌కుమార్ తెలియజేశారు. ఈ మేరకు పట్టణంలోని ప్రధాన వీధుల్లో నోటిఫికేషన్ జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఐదేళ్ళుగా డిఎస్సీ ప్రకటించకుండా కేవలం 6100 పోస్టులకు అది కూడా అప్రెంటిస్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి పోస్టులను పెంచాలని, అప్రెంటిస్ విధానం తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### 16న గ్రామీణ బందు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలి

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: ఈ నెల 16వ తేది ఏఐటియుసి ఆధ్వర్యంలో జరగనున్న గ్రామీణ బందు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా నాయకులు మారుతీ వరప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, సిపిఐ నాయకులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### పలువురు తెదేపాలో చేరిక

సత్తెనపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో పలు కుటుంబాలు చేరాయి. పట్టణంలోని 22వ వార్డు నుండి నాయకులు ఎం.నరసయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 20 కుటుంబాల వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలతో పాటు తెలుగుదేశం ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, రాంబో బుడే, ముస్తఫా, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



## నందిగామ గ్రామంలో కన్నా పర్యటన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మండలంలోని నందిగామ గ్రామంలో మంగళవారం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పర్యటించారు. గ్రామంలో ఇనకోలు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా జనసేన, టిడిపి నాయకులతో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడారు. నాయకులు ఆళ్ల సాంబయ్య, అమరేశ్వరరావు, అంచుల ఆంజనేయులు, ఉల్లిగడ్డ నాగాంజనేయులు, ఇనకలు శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### రాజులకాలనీలో వీధి కుక్కల స్వైర విహారం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పట్టణంలోని రాజులకాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు . పట్టణంలోని రాజుకాలనీతో పాటు వాల్మీకి కాలనీలోనూ కుక్కల సంచారం ఎక్కువగా ఉందని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. కుక్కలు నడిరోడ్డుపై కూర్చోని ఆయా మార్గాలలో వెళ్లేవారిని కరిచి గాయపరుస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ప్రాంతంలో రాఘవేంద్ర బాలకుటీర్, వాసవి జూనియర్ కళాశాల, కృష్ణవేణి జూనియర్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. నిత్యం పదుల సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇటువంటి సమయాలలో కుక్కలతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాలలో పరిస్థితి ఇబ్బందిగా ఉందని స్థానికులు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



### రాజుపాలెం ఎస్.ఐ.గా సమీర్‌బాషా



రాజుపాలెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : రాజుపాలెం నూతన ఎస్.ఐ.గా సయ్యద్ సమీర్‌బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విధులు నిర్వహించి అక్కడి నుండి బదిలీపై స్థానిక స్టేషన్‌కు వచ్చారు. ఎలక్షన్ సమయంలో గ్రామాలలో అధికంగా నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. అల్లర్లకు, గొడవలకు దిగితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. సయ్యద్ సమీర్‌బాషా తెలిపారు.

### నీటి బోర్ పంపునకు మరమ్మతులు

రాజుపాలెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మండలంలోని చౌటపాపాయపాలెం గ్రామంలో గత కొద్దికాలంగా బోరు పంపులు పని చేయడం లేదు. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సర్పంచ్‌కి, అధికారులకు చెప్పినా వారు స్పందించలేదు. దీంతో ఉప సర్పంచ్ పేతురు స్పందించి స్వయంగా తానే దగ్గర ఉండి బోరు పంపును బాగు చేయించారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా చేశారు. గతంలోనూ గ్రామ సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు.



### హుస్సేన్ మృతికి 'ప్రత్తిపాటి' సంతాపం

యడ్లపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ మంగళవారం ఉదయం మృతి చెందటం జరిగింది. మృతి చెందిన విషయం తెల్సుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హుస్సేన్ పార్ధివదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా హుస్సేన్ కుటుంబ సభ్యులకు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు పది వేల రూపాయల అర్థిక సహాయాన్ని అందజేసారు. అయనతోపాటు పట్టణ ప్రదాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జాని భాష, గ్రామ నాయకులు బుడే పాల్గొన్నారు.



## వైసిపి కార్యకర్త మృతికి నేతల నివాళి

నాదెండ్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త: మండలంలోని నాదెండ్ల గ్రామానికి చెందిన గుడికందుల సాంబయ్య అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ మల్లెల రాజేష్‌నాయుడు ఆదేశాలమేరకు మల్లెల కోటేశ్వరరావు ఆ గ్రామానికి వెళ్లి సాంబయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, పార్టీ నాయకులు జి ఎల్లారావు, జి గరటయ్య, నాగయ్య, శేషయ్య, మస్తాన్‌వలి, లక్ష్మినారాయణ, రమణయ్య, గోవిందు, సురేష్, చంటి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



### అసిస్ట్‌చే వృద్ధాశ్రమంల్లో మహిళలకు ఉచిత వసతి

చిలకలూరిపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో అసిస్ట్ కార్యాలయ ఆవరణలో ఉన్న వృద్ధాశ్రమంలో 60 సంవత్సరాలు నిండిన ఒంటరి మహిళలను చేర్చుకొని అన్నివసతులను ఉచితంగా కల్పించబడతాయని మంగళవారం నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కలిగినవారు సెల్ నెంబర్ 9848978614 ను సంప్రదించవలసినదిగా వారు కోరారు.

## నారా లోకేష్ స్ఫూర్తితో చిరు వ్యాపారికి బడ్డీకొట్టు పంపిణీ

మంగళగిరి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ ఆర్థికసాయంతో పెదవడ్లపూడి గ్రామంలో చిరు వ్యాపారి షేక్ మస్తాన్‌వలీకి నారా లోకేష్ స్ఫూర్తితో బడ్డీ కొట్టును అందజేశారు.తమ జీవనోపాధికి తోడ్పాటు నందించిన నారా లోకేష్‌కు, జవ్వాది



కిరణ్‌చంద్‌లకు,తెలుగుదేశం పార్టీ నాయకులకు మస్తాన్‌వలీ కుటుంబం ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు మాదల రమేష్‌బాబు,షేక్ అమీర్ బెగ్,శరణు విష్ణు,షేక్ సర్వర్,మొగల్ లాల్‌బేగ్,జవ్వాది రామారావు,కటారీ శ్రీను,షేక్ మీరా హుస్సేన్,భావనబాబు,షేక్ భాషా,మీరా అన్నే వెంకటేశ్వరరావు,షేక్ చాని,చంద్ర,గోపి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత మహిళలకు 10వ విడత నూలువడికే రాట్నాల పంపిణీ

మంగళగిరి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 10వ విడతలో మంగళగిరి పట్టణంలోని 8,19,21,22,26 వార్డులకు చెందిన 50మంది చేనేత మహిళలకు చేనేత



కమిటీ నాయకులు రాట్నాలు అందజేశారు. మంగళవారం టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో చేనేత కమిటీ నాయకులైన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు ఆధ్వర్యంలో రాటా ్నలు పంపిణీచేశారు.తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు అర్జీరూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గుత్తికొండ మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా నారా లోకేష్ చేనేత కు చేయుత అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో చేనేతల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.చేనేతలను జగన్మోహనరెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు.చేనేత ముడి సరుకులు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పనుల్లేక చేనేత కార్మికులు జీవనోపాధికి దూరమయ్యారన్నారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు గోవాడ దుర్గారావు,22వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు కాశిన కొండలరావు,బలభద్ర రమేష్,వడిశా రమేష్,కాట్రు రవికుమార్,పేరం శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## తప్పులుంటే మా దృష్టికి తీసుకురండి

పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: ఓటర్ల జాబితాలో తప్పులుంటే తమ దృష్టికి తీసుకురావాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన వివిధ రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు వివిధ రకాల క్లెయిములను స్వీకరిస్తామని, అయితే అవి వాస్తవమైనవిగా



ఉండాలన్నారు. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన సందర్భంగా పెద్ద ఎత్తున క్లెయిములను వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికే దాదాపు అనేక పర్యాయాలు క్లెయిములను స్వీకరించి, అర్హులందరికీ ఓటు హక్కును కల్పించడం జరిగింది. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. అలాంటి వారు ఉన్నట్లయితే వారిచేత దరఖాస్తు చేయించాలని కోరారు. సమావేశంలో పొన్నూరు,చేబ్రోలు తహశీల్దార్లు రసపుత్ర సూర్యనారాయణ సింగ్, రమాదేవి, మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహమ్మద్, సినియర్ అసిస్టెంట్ ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా రవీంద్రనాథ్, బిజెపి నాయకులు కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, వైకాపా నాయకులు బొద్దులూరి రంగారావు, గోపిశెట్టి వాసు, టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రవణమ్మకు ఘన సన్మానం

పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్ళిన డిప్యూటీ కమీషనర్ ఆర్.రవణమ్మను కార్యాలయ



సిబ్బంది సత్కరించారు. భావదేవుని దేవాలయంలో సుమారు నాలుగేళ్ళపాటు పనిచేసిన అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసిన రవణమ్మ దేవాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల జరిగిన పదోన్నతుల్లో భాగంగా డిప్యూటీ కమిషనర్‌గా శ్రీశైలం మల్లిఖార్జునస్వామి దేవాలయానికి బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. రవణమ్మ మాట్లాడుతూ తాను పనిచేసిన కాలంలో భక్తులు, సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరూ సహాయసహకారాలు అందించారని, వారందరికీ కృతజ్ఞతులు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజేటి జగన్నాథరావు, బాపట్ల వెంకటేశ్వరరావు, డోలు శ్రీనివాసరావు, రత్నం, భావనారాయణ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. స్థానిక



మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా ఆయా గ్రామాల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాలను, అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్, ఎంపిడిఓ జ్యోతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, మాజీజడ్పీటీసీ కోట శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసిలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

పెదకాకాని,ఫిబ్రవరి13ప్రభాతవార్త: పెదకాకానిలోని రాష్ట్రీయ చాలాక్ ఏక్తామహామంచ్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలోరాష్ట్రీయ చాలాక్ ఏక్తా మహామంచ్ ట్రేడ్ యూనియన్ వ్యవస్థాపకులు,ఛైర్మన్ షేక్.హబీబ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ అనే



చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈచట్టం వల్ల డ్రైవర్లతోపాటు,సామాన్యప్రజానీకానికి కూడా అన్యాయం జరుగుతుందని,దీనివల్ల డ్రైవర్లకి 10సంవత్సరాలు జైలు,7లక్షల రూపాయలు జరిమానా విధిస్తారని,ఇది కేవలం డ్రైవర్ సమాజ ంకోసమే అని భారతదేశంప్రజలు అనుకుం టున్నారు అని ఈయొక్క చట్టం ప్రతిఒక్క భారతీయడికి వర్తిస్తుందని తెలిపారు.అందుకే ఫిబ్రవరి 8వతేదిన గవర్నర్‌కి,ప్రధానమంత్రికి,సుప్రీంకోర్టు జడ్జికి,కేంద్రహోమ్ మినిస్టర్,కేంద్ర రోడ్డు,రవాణా,కేంద్ర లేబర్ మినిస్టర్‌లవారికి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో వినితిపత్రం అందజేశామని తెలిపారు.కేంద్రప్రభుత్వానికి డ్రైవర్లకోసం కూడా డ్రైవర్ చట్టం,ఫిబ్రవరి 6వతేదిని డ్రైవర్స్‌డే ప్రకటించాలని, డ్రైవర్ల సంక్షేమ బోర్డును కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్,మహబూబ్ భాషా,వైస్‌ప్రెసిడెంట్ చిన్నబత్తుని చిన్నయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరాతో అక్కచెల్లెమ్మల కళ్ళల్లో వెలుగులు

### -పార్లమెంట్ వైకాపా అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణ

పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: ఆసరాతో అక్కచెల్లెమ్మల కళ్ళల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని గుంటూరు ఎంపి అభ్యర్థి ఉమ్మారెడ్డి వెంకటరమణ అన్నారు. స్థానిక వివిఆర్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2019లో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఆసరా మాఫీణి చెల్లిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాదిమంది మహిళలకు రుణాలు తీరి ఆనందంగా గడుపుతున్నారన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. జగన్మోహనరెడ్డి ఎన్నో సంస్కరణల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పాలనను గడప వద్దకు తీసుకెళ్ళిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. చేసిన అభివృద్ధిని, మేలు చూసి ఓటెయ్యండి అని అడుగుతున్న ఏకైక నాయకుడు జగన్మోహనరెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబునాయుడు తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యండి అని అడిగే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు. వాలంటీర్, సచివాలయ



వ్యవస్థల ద్వారా వేకువజామునే ఫించన్ అందించడంతోపాటు పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగాపథకాలను అందజేస్తున్న ఘనత కూడా వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. ఈ విధంగా చెప్పుకొంటూ పోతే ఎన్నో కార్యక్రమాలున్నాయన్నారు.రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైకాపాను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి.రత్నజ్యోతి, ఎపిఎం అత్తలూరి గోపి, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కొఠారు వెంకటరమణ, మాజీజడ్పీటీసి కోట శ్రీనివాసరావు, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు ఎంఎ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలపాటి 'పెళ్లి కానుక' కిట్లు పంపిణీ

తెనాలి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త: నియోజకవర్గంలో కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పేదింటి ఆడపడుచుల పెళ్లిళకు పెళ్లి కానుక కిట్లు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



అందజేయడం జరుగుతుందని టిడిపి నాయకులు తెలిపారు. తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన కట్టా కోటేశ్వరరావు, శ్రీదేవి దంపతుల కుమార్తె లక్ష్మీ తిరుపతమ్మ వివాహ సందర్భంగా రాజేంద్రప్రసాద్ పంపిన పెళ్లికానుక కిట్లు టిడిపి నాయకులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ తిరపతమ్మను పార్టీ నేతలు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా: మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక

తెనాలి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త: పట్టణ పరిశుభ్రతకు, సుందరీకరణకు పురప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాటిబోయిన రాధిక పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా ఆమె మంగళవారం స్థానిక 17వ వార్డులో స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ అధికారులతో కలసి పర్యాటించారు. మురుగు కాలువలోని సిల్ట్‌ను తొలగించే పనులను పరిశీలించి, సిబ్బందికి పలు



సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగు కాలువ్వల్లో వ్యాపారులు, ప్రజలు వ్యర్థాలు, పాస్టిక్ వస్తువులు వేయడం వలన కాలువ్వల్లో నీటిపారుదల నిలిచిపోతుందని, వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది అందజేయాలని కోరారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగకుండా యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తాడిబోయిన రమేష్, కౌన్సిలర్ అన్నం పిన్నారావు, వైసిపి నాయకులు అనందన్న, కావేటి ఈశ్వర్, శానిటరీ ఇనెస్పెక్టర్ రామచంద్రరావు, ఆర్ఐ కుర్రా శ్రీనివాసరావు, ఎఇ చైతన్య, సచివాలయం సిబ్బంది, మున్సిపల్, ఎలక్ట్రికల్, గ్రీనరీ సిబ్బంది పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్‌లో ఎన్ఆర్ఐ విద్యార్థులు విజయ ఢంకా

తెనాలి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త: ఇటీవల ప్రకటించిన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో తెనాలి ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల సిఇఓ సిహెచ్.ఉమామహేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థులు జె.జగన్నాథ సూరి 99.85శాతం, ఎం.రోహిత్ 99.81శాతంతో ఉత్తీర్ణత సాధించారని, వీరితో పాటు 44మంది విద్యార్థులు 90శాతం



సాధించి తెనాలి చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఫేజ్-2, జెఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఎస్.శివన్నారాయణ, కె.కృష్ణారెడ్డి, పి.కిషోర్, ఎల్.మల్లేశ్వరి, వి.కిషోర్, లాజరస్, కె.సురేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా..లో ఏసి కళాశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

గుంటూరు విద్య, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : స్థానిక ఆంధ్రక్రైస్తవ కళాశాలలో బిఏ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆర్.దివ్యశ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "ఆడుదాం ఆంధ్ర" క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచింది.జనవరి 24న సత్తెనపల్లిలోని వావిలాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో విన్నర్‌గా



విజయం సాధించింది.అంతేకాకుండా జనవరి 31న నరసరావుపేటలోని కోడెల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో రన్నర్‌గా విజయం సాధించింది.ఈ విద్యార్థిని మంగళవారం కళాశాల్లో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మోజస్,వ్యాయామ విభాగాధిపతి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఏ.ప్రీతం ప్రకాష్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయకుమార్,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# సమిష్టి కృషితో జోన్-3 ని విద్యాభివృద్ధిలో నిలపాలి

గుంటూరు విద్య, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డి గుంటూరులోని పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,తెనాలి పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించి ఒకటి,మూడవ తరగతి విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం,రాయడం వచ్చే విధంగా



ఉండాలని,పాఠశాల్లో విద్యాబోధన ఐఎఫ్‌బి ప్యానల్స్ ఉపయోగించి చేయాలని సూచించారు.ముఖ్యంగా జోన్-3పరిధిలోని పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలన్నారు.జోన్-3 పరిధిలోని మండల విద్యాశాఖాధికారులందరూ సమిష్టికృషితో విద్యాభివృద్ధిలో జోన్‌ను ప్రధమస్థానంలో ఉండేలా కృషిచేయాలన్నారు.విద్యాశాఖలో అమలు చేస్తున్న నాడు నేడు,అమ్మఒడి,జగనన్న గోరుముద్ద వంటి పలు పథకాలు విజయవంతంగా అమలు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని,సమిష్టి కృషితో జోన్ పరిధిలోని పాఠశాలలన్నీ సమర్థవంతంగా పనిచేసే విధంగా కృషిచేయాలని దానిక నావంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు నిరంతరం పాఠశాలను పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి ఉప విద్యాశాఖ అధికారి ఎం.నిర్మల,వివిధ మండలాల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఎమ్మెల్యే రోశయ్య: తెదేపా విమర్శ

పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అడుగడుగునా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఆసరా పంపిణీ ప్రభుత్వ కార్యక్రమమా? వైసిపి ఎన్నికల ప్రచార కార్యక్రమమా? అని ప్రశ్నించారు. ఆసరా సభలో వైకాపా నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటరమణ ప్రచారంపై ఎన్నికల సంఘానికి, ప్రభుత్వానికి ఫిర్యాదు



చేస్తామన్నారు. పట్టణంలో జరిగిన ఆసరా పంపిణీ కార్యక్రమంలో నిబంధనలకు తూట్లు పొడిచారన్నారు. ఎమ్మెల్యేగా రాజ్యాంగంపై ప్రమాణం చేసి కిలారి వెంకట రోశయ్య ప్రొటోకాల్‌ను పూర్తిగా ఉల్లంఘించారన్నారు. అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనన్నారు. ఉమ్మారెడ్డి వెంకటరమణను వైకాపా ఎంపి అభ్యర్థిగా మాత్రమే ప్రకటించిందన్నారు. ఆయన ఎంపి కాదన్నారు. ఆసరా పంపిణీకి వెంకటరమణకు ఏమి సంబంధమన్నారు.ఆసరా పథకం పంపిణీ కార్యక్రమం వేదికపై ఏ ఒక్క అధికారి లేకపోవడాన్ని బట్టి చూస్తే ప్రజాస్వామ్యానికి వైసిపి నాయకులు తూట్లు పొడిచారన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘన చేసిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా ఎన్నికలకు సిద్ధం కావాలి: ఆలపాటి రాజా

తెనాలి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికలు అత్యంత కీలకమని రాష్ట్ర దిశా నిర్దేశాని మార్చే ప్రక్రియ జరగబోతుందని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని23, 24, 25 వార్డుల కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. అధికార పార్టీ ఓటరులను ప్రలోభాలకు గురిచేయడానికి ప్రయత్నాలు చేస్తారని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి పార్టీ గెలుపుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, త్రిమూర్తి, పినపాటి రవీంద్ర, కొండా రమావేవి, యుగంధర్, కరిమూల్లా, డా .శివ అనిత, హైమారావు, నాగూర్, పి.దుర్గ, డి.అనిత, రవితేజ, వి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి ఇవ్వాలి


గుంటూరు విద్య, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారికి ఇద్వా,చార్వాక యూత్ అసోసియేషన్ క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త,విద్యాదాత, డాక్టర్ పుల్లగూర రంజన్‌బాబు విగ్రహాన్ని గుంటూరు నగరంలోని పట్టాభిపురంలోకానీ,ఎన్జీవోకాలనీలో గాని లేక కలెక్టరేట్ పరిధిలో గానీ లేక ఏసి కళాశాల పరిధిలో గానీ ప్రతిష్టించేందుకు పర్మిషన్ ఇవ్వాల్సిందిగా కోరుతూ డాక్టర్ గోళ్ళమూడి




రాజసుందరబాబు ఆధ్వర్యంలో రిప్రజెంటేషన్ సమర్పించడం జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందించి దానిపై చర్య తీసుకునేందుకు హెచ్ సెక్షన్ వారికి పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు మీడియాతో మాట్లాడుతూ గుంటూరు ఏసి కళాశాలలో పనిచేస్తూ సోషియాలజీ విభాగానికి అధిపతిగా పనిచేస్తూ కార్డ్స్ సంస్థని స్థాపించి దాని ద్వారా పలు సాంఘీక సేవా కార్యక్రమాలు డాక్టర్ రంజన్ బాబు తలపెట్టారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో కొన్ని లక్షలమంది విద్యార్ధులకు పేద విద్యార్థులకు పాఠశాల తదనంతరం ఇంటి వద్దనే కమ్యూనిటీ సెంటర్లో వారికి విద్యను బోధించడం ఆటపాటలు నేర్పడం లాంటివి చేశారు.అంతేకాకుండా జూనియర కళాశాలలు,డిగ్రీ కళాశాలలో దళిత ఓపెన్ యూనివర్సిటీ,ఫిజియోథెరఫీ కళాశాలలు కూడా నర్సింగ్ కళాశాలల స్థాపించి లక్షల సంఖ్యలో పేద విద్యార్థులకు విద్యాదానం చేశారని,రాజ సుందర బాబు తెలిపారు.చార్వాక యూత్ అధ్యక్షులు చెన్నం డేవిడ్ విలియమ్స్,క్రైస్తవ నాయకులు రాయపూడి మరియదాసు,ఇద్వా అధ్యక్షురాలు బేతపూడి భారతి కార్యదర్శి జాయింట్ కలెక్టర్ ని కలసిన వారిలో ఉన్నారు.విగ్రహ నిర్మాణ కార్యక్రమం ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని త్వరితగతిన విగ్రహ ప్రతిష్టకు పర్మిషన్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు..

# యువతరం రాజకీయాల్లోకి రావాలి

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : దేశానికి నిజమైన సంపద యువతరమే నని అలాంటి యువత నేడు రాజకీయాల్లోకి రానంతకాలం దేశంలో అవినీతి విద్వేషరాజకీయాలు కొనసాగుతూనే ఉంటాయని,యువతలో నాయకత్వలక్షణాలు పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశానికి సంస్థ



సభ్యులు వెంకటరత్నం అధ్యక్షత వహించారు.సమావేశంలో వాణిజ్యవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి రాజకీయాలన్న రాజకీయాలంటే ప్రజాసేవ అనే విషయాన్ని సమాజంలోకి,యువతరంలోకి తీసుకెళ్ళలేక పోతున్నామని డబ్బు,కుటుంబ వారసత్వం,కులం లాంటివే రాజకీయలకు ప్రధానంగా మారటంతో సామాజిక ఉద్యమాల్లో విద్యార్థి ఉద్యమాల్లో యువతరం చురుగ్గా పాల్గొనలేక పోతున్నారన్నారు.కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి,పిఎస్‌మూర్తి,ఎల్ మురళీకృష్ణ,మల్లేశ్వరరావు,తదితరులు ప్రసంగించారు.

# ఎస్ ఎఫ్ ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త : భారత విద్యార్థి ఫెడరేషన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థులకు అన్ని అంశాలపై తగు సూచనలు,సలహాలు ఇవ్వాలని వర్సిటీలో ఉన్న మౌలిక సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని,తద్వారా ఉన్నత లక్ష్యాలవైపు పయనించాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నవిత,యూనివర్సిటీ అధ్యక్షులు సంతోష్,కమిటీ మెంబర్స్,రాజేష్,దిలీప్,కోటి,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎంపి అభ్యర్థి అనీల్‌కు స్వాగత ఏర్పాట్లు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌కు సా గ్వతం పలుకుతూ బుధవారం భారీ బహిరంగ సభను, ర్యాలీని ఆ పార్టీ నాయకులు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం బహిరంగ సభ



జరిగే పల్నాడు బస్టాండ్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైకాపా యువజన విభాగం రాష్ట్ర నాయకులు పిన్నెల్లి వెంకట రామిరెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనీల్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులకు సంబంధించి ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో సమాచారాన్ని పంపడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని మొదట దర్శించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పెట్లూరివారిపాలెం చేరుకుంటారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు పల్నాడు బస్టాండ్‌లో జరిగే బహిరంగ సభకు హాజరౌతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైకాపా యువజన విభాగం రాష్ట్ర నాయకులు పిన్నెల్లి వెంకట రామిరెడ్డిలు తెలిపారు.

## పేటసన్నెగండ్లలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కారంపూడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: పేటసన్నెగండ్లలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా॥ఎం.విజయ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్యాంపులో ప్రసూతి వైద్యనిపుణులు డా॥ పి.సింధూజ, పిల్లల వైద్యనిపుణులు డా॥ ఆర్.అలైక్య, డా॥



ఎం.లక్ష్మణరెడ్డి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 420 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కంటి సమస్యలు ఉన్న 110 మందికి ఆప్మాలిక్ ఆఫీసర్ డి.ప్రసాద్ కంటి పరీక్షలు చేసి సుమారు 100 మందికి కళ్లజోళ్ల కోసం రిఫర్ చేశారు. గత క్యాంపులో సుమారు 180 మందికి కళ్లజోళ్లు వచ్చాయి. వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రసూల్, విజయలక్ష్మి, సరళ, శ్రీనివాసరావు, రాము, సునీత, రాణి, షాహినా, సుబ్బారెడ్డి, రామ్మోహన్, వెంకటరత్నం, సాగర్, రత్నకుమారి, విజయలక్ష్మి, కీర్తన, రజని, ధనలక్ష్మి, 104 సిబ్బంది ఎం.రమేష్, శివసుధాకర్‌రెడ్డి, ఆశాలు లీలారాణి, కోటేశ్వరమ్మ, శాంతిబాయి, రమాదేవి, మల్లేశ్వరి, రమణ, సుజాత, అంగన్‌వాడీ టీచర్స్, వలంటీర్లు పాల్గొన్నారు.

## 16న తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయండి

చందర్లపాడు ఫిబ్రవరి 13 ప్రభాత వార్త : చందర్లపాడు మండల కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో



కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుయొలు సైదులు, మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి ఏడుకొండలు, ఎస్ లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ హుస్సేన్, షేక్ వద్దండు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు తోట రామారావు, రైతు సంఘం నాయకులు నల్లాని శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివార్ల కళ్యాణం

నందిగామ , ఫిబ్రవరి 13 ప్రభాత వార్త : కాపా వంశికులు ఏర్పాటు చేసిన శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండుగాగా జరిగాయి. భద్రాచలం శివాలయంలో శత జయంతి ఉత్సవాలను మూడు రోజుల పాటు కాపా వంశీయులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీ గణపతి పూజ, గోపూజ, అఖండ స్థాపన, రుద్రపాశుపత హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ప్రతి ఒక్కరు చల్లగా ఉండాలని, అయ్యప్ప స్వామి సుబ్రహ్మణ్య



హోమం అత్యంత భకినత శ్రద్దలతో నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు కాపా వంశీయులు మాట్లాడుతూ 100 సంవత్సరముల క్రితం భద్రాద్రి శ్రీ రామచంద్రుల వారు నడయాడిన ప్రదేశంలో ప్రతిష్ట చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలిగేశ్వర స్వామి వార్ల అలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా అత్యంత మహిమాన్వత క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిదన్నారు. తమ పూర్వికులు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం, మఠం వలన మేమం ఎంతో మంది భక్తులకు భోజన సౌకర్యం, వసతి సౌకర్యం కల్పిచడం అనందంగా ఉదన్నారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాత్మిక పండితులు మాట్లాడుతూ కాపా వంశీయుల చేస్తున్న సేవలు వెలకట్టలేనివని తెలిపారు. అనంతరం ట్రస్ట్ ఛైర్మన్ కాపా రామసీతమ్మ కాపా కృష్ణ ప్రసాద్ కాపా రవీంద్రనాథ్ కాపా భాను ప్రసాద్‌లు స్వామి వారి చెంత సేవ చేయడం తమకు పూర్వికులు అందించి అదృష్టమని వివరించారు. అలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రస్తుతం ఎటువంటి లోటు లేకుండా ఆలయాన్ని అభివృద్ధి చేశామన్నారు. చివరి రోజు నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్ మొహనరావు ఎంఎల్సీ అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, తదితర అద్యాత్మిక వెత్తలు, ప్రముఖులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబంలోని ప్రతిఒక్క సభ్యులు, భక్తుల సహాయ సహకారాలతోనే ఉత్సవాలు ఘనంగా జరిగాయని తెలిపారు. ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## వైకాపాను వీడి తెదేపాలో చేరికలు

నందిగామ ఫిబ్రవరి 13 ప్రభాత వార్త : వైయస్సార్ పార్టీ దురాగతాలను చూడలేక వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని నందిగామ మాజా శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆరోపించారు. నందిగామ పట్టణ పరిధిలోని వైయస్సార్ పార్టీని చెందిన ఒకటవ వార్డు దామాల మరియమ్మ, దామాలక్ష్మి మూడవ వార్డుకు చెందిన షేక్ హుస్సేన్ అహ్మద్ షేక్ ఫైజుల్ల అదం ఖాన్ లను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ పార్టిలోకి చేరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వీరిని మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆగడాలు మితిమీరిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే అందువల్లే ప్రతి ఒక్కరూ వైయస్సార్ పార్టీని వీడి టీడీపీలోకి వస్తున్నారన్నారు.

# శివరాత్రి తిరునాళ్ళను సమష్టి సహకారంతో విజయవంతం చేయాలి

నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శివరాత్రి తిరునాళ్ళను సమిష్ఠి సహకారంతో అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు జిల్లాలోని వివిధశాఖల అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో శివరాత్రి తిరునాళ్ళ సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొని మాట్లాడారు. తిరునాళ్ళ విజయవంతానికి ప్రథమంగా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ చాలా కీలకమని, పోలీస్‌శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ గత ఏడాది తిరునాళ్ళలో తలెత్తిన ట్రాఫిక్ ఇబ్బందులు, ట్రాఫిక్ జామ్‌లు కనిపించకూడదన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఏ సమయంలో కూడా తమ విధులను మరిచి హాయిగా సెల్‌ఫోన్లు చూసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారని, భక్తుల గురించి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బయట నుండి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో కనీస బాధ్యత లేదన్నారు. విద్యుత్ సౌకర్యాలను లోటు లేకుండా చూడాలని, పాత కోటయ్యస్వామి గుడి వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌తో ఎక్కడ లోపం ఉన్నా సరిదిద్దాలన్నారు. శానిటేషన్‌కు సమీప పురపాలక సంఘ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు అదనంగా ఏర్పాటు చేసి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ క్యాంప్‌లు, ప్రత్యేక బెడ్‌లు, అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణీ ఏర్పాటు చేయాలన్నారు. విఐపీలకు ప్రత్యేక బస్ సర్వీసులను ఆర్టీసీ ఏర్పాటు చేయాలన్నారు. చలివేంద్రాలను అత్యధికంగా ఏర్పాటు చేయాలని, స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ, వాటర్




ప్యాకెట్ల పంపిణీ చేయాలన్నారు. భక్తులకు దర్శనం అనంతరం అరిసె, లడ్డూ ప్రసాదాలను అందుబాటులో ఉంచాలన్నారు. క్యూలైన్లలో మహిళలకు, చిన్నారులకు పాలు, రొట్టె, బిస్కెట్లు ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార ్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, అదనపు ఎస్పీ రామచంద్రరాజు, ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి రైతు మృతి



మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః విద్యుత్ షాక్‌తో రైతు మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణానికి చెందిన శంకరరెడ్డి (65) అనే రైతు పట్టణ శివారులోని రామప్ప ఆలయం వద్ద ఉన్న తన పొలానికి నీరు పెట్టేందుకు మంగళవారం వెళ్లారు. మోటారును ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## వాణీ విద్యానికేతన్‌లో ఫ్యాన్సీ డ్రస్ పోటీలు

మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పట్టణంలోని వాణీ విద్యానికేతన్‌లో మంగళవారం విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు దేశ నాయకులు, స్వాతంత్ర్య




సమరయోధులు, దేవతామూర్తుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమణ మాట్లాడుతూ విద్యార్థులతో చదువుతోపాటు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అంజనీకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ కార్యాలయం ప్రారంభం

మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పట్టణంలోని నెహ్రూనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని బుధవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రారంభించనున్నారు. మండాది రోడ్డు నుంచి నెహ్రూనగర్ వరకు భారీ ర్యాలీ జరపనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యెనుముల కేశవరెడ్డి ఆధ్వర్యాన టీడీపీలో భారీ చేరికలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు కోరారు.

## అక్రమ మద్యం స్వాధీనం



మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః సెబ్ అధికారులు మంగళవారం పట్టణంలోని పాతూరు శివాలయం వద్ద దాడులు జరిపారు. ఘంటా మణికంఠ అనే వ్యక్తి 15 బాటిళ్ల అక్రమ మద్యం కలిగి ఉన్నట్లు గుర్తించారు. మద్యం స్వాధీనం చేసుకొని మణికంఠను అదుపులోకి తీసుకున్నారు.

## దివ్యాంగులు, అనాథలకు అన్నదానం

మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పట్టణంలోని సూర్యకిరణ్ దివ్యాంగుల పాఠశాల, వివేకానంద అనాథ ఆశ్రమంలో మంగళవారం ఎన్‌ఆర్ఐ కృష్ణ ప్రసాద్ అన్నదానం చేశారు. తన మనుమడు




జన్మదినం సందర్భంగా ఆయన ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు మాట్లాడుతూ ఎన్‌ఆర్ఐ కృష్ణ ప్రసాద్ సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు గోవిందరెడ్డి, పాఠశాల డైరెక్టర్ జనార్ధన రాణి, విజయలక్ష్మి, దుర్గ, జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్‌లో శ్రీచైతన్య ఐఐటి అకాడమీ విద్యార్థుల ప్రభంజనం

గుంటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ శ్రీచైతన్య ఐఐటి అకాడమీ ఫలితాల ప్రభంజనం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని జెఇఇ మెయిన్ 2024 సెషన్1 ఫలితాలు నిరూపించాయని శ్రీచైతన్య ఐఐటి అకాడమీ ఎగ్జిక్యూటివ్ డీన్ కె.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఎజిఎం





ఎం.మురళీకృష్ణ తెలిపారు.మంగళవారం మీడియాతో మాట్లాడారు.. జెఇఇ మెయిన్ 2024 సెషన్ 1 ఫలితాల్లో 300 మార్కులకు 300 మార్కులు సాధించిన అన్నారెడ్డి వెంకట తనిష్‌రెడ్డితోపాటు ప్రతిభకనబర్చిన విద్యార్థులం దరిని అభినందించారు. సబ్జెకులవారీగా మ్యాథ మ్యాటిక్స్‌లో 100 శాతం సాధించినవారు 14, ఫిజిక్స్‌లో 100శాతం సాధించినవారు 12మంది, కెమిస్ట్రీలో100శాతం సాధించినవారు 22 మంది విద్యార్థులున్నారని తెలిపారు. విజయవాడలోమొత్తంగా 99 శాతంకుపైగా సాధించినవారు 288 మంది విద్యార్థులున్నారని ఇదొక రికార్డు అని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డీన్స్ పివిఆర్, మురళీరావు, కృష్ణారెడ్డి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## అనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

గురజాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పట్టణానికి చెందిన బండి వెంకటేశ్వర్లు వర్ధంతిని పురస్కరించుకొని అతని కుమారులు పెద వీరభద్రుడు, చిన వీరభద్రుడులు మంగళవారం పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. వృద్ధాశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య ఈ సేవా కార్యక్రమం పట్ల అభినందనలు తెలిపారు.



## టిప్పర్ ఢీకొని వృద్ధురాలు మృతి

గురజాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః టిప్పర్ ఢీకొని వృద్ధురాలు మృతిచెందిన సంఘటన గురజాల పట్టణంలో జరిగింది. పట్టణంలోని దివ్యాంగుల కాలనీకి చెందిన దేవండ్ల రాములమ్మ (64) మంగళవారం జంగమ హేశ్వరపురం వెళ్లేందుకు బస్టాండ్ వద్దకు వచ్చింది. ఈ క్రమంలో వెనుకగా వచ్చిన టిప్పర్ ఆమెను ఢీకొంది. ఈ సంఘటనలో ఆ వృద్ధురాలు అక్కడికక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు వృద్ధురాలి మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## స్మైల్ ఫౌండేషన్ అన్నదానం

గురజాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం స్మైల్ ఫౌండేషన్ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ మండల కన్వీనర్ సిద్ధారపు గాంధీ ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, షేక్ అజీజ్, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో అందుబాటులోకి మెడికల్ కళాశాల,వైద్యశాల

### -గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల, పిడుగురాళ్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పిడుగురాళ్లకు అతి సమీపంలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, వైద్యశాల అందుబాటులోకి రానున్నట్లు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.



రెండేళ్లలోనే పల్నాడు ప్రాంతానికి 600 పడకల కళాశాల వైద్యశాల మంజూరు చేశామన్నారు. ముందుగా పదిహేను రోజుల్లో 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వందశాతం పూర్తి చేశారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా నిత్యసహాయ మాత మహోత్సవాలు

మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః పట్టణంలోని ఆర్‌సీఎం చర్చిలో మంగళవారం నిత్య సహాయమాత మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెవ. ఫాదర్ కొమ్మారెడ్డి లూర్థు మర్రెడ్డి ఆధ్వర్యాన సమిష్టి దివ్యబలిపూజ నిర్వహించారు. క్రైస్తవులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని



ఒత్తులను సమర్పించారు. బాణాసంచా, విద్యుత్ దీప వెలుగులతో పురవీధుల్లో తేరు ప్రదిక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు కొమ్మారెడ్డి రఫేల్‌రెడ్డి, మర్రెడ్డి, రత్నబాబు, జోసఫ్, బాలసాగర్, కన్నా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై దాడి


మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః మండలంలోని జమ్మలమడకలో కోడి పందాల స్థావరంపై మంగళవారం మాచర్ల రూరల్ పోలీసులు దాడి చేశారు. కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 11960లతోపాటు కోడిని స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కుర్రి రాజశేఖర్ హెచ్చరించారు.



# పాక్‌లో నవాజ్ పార్టీ.. పిపిపి సంకీర్ణ సర్కార్

## ప్రధానిగా తెరపైకి బెనజీర్ భుట్టో తనయుడు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** ఇటీవల జరిగిన పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ దక్కలేదు. మొత్తం 265 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ నుంచి పోటీ చేసిన స్వతంత్రులు 101 చోట్ల విజయం సాధించారు. తర్వాత నవాజ్ షరీఫ్ పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్ ఎన్ 75 చోట్ల, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లలో గెలుపొందాయి. ఎవరికీ పూర్తిస్థాయి సంఖ్యాబలం లేకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సైన్యం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న నవాజ్ షరీఫ్ పాకిస్తాన్ పగ్గాలు చేపట్టేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ఎన్, బిలావల్ భుట్టో జర్దారీ నాయకత్వంలోని పిపిపిలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితే, అధికార పంపకంపై కొన్ని కీలక ప్రతిపాదనలు ముందుకొచ్చినట్లు సమాచారం. తమ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీకి ప్రధాని పదవి కావాలని పిపిపి గట్టిగా పట్టుబడినట్లు తెలుస్తోంది. దీంతో ప్రధాని పదవిని పిఎంఎల్ ఎన్ మూడేళ్లు, పిపిపి రెండేళ్లు పంచుకోవాలన్న ప్రతిపాదనపైనా కసరత్తు జరుగుతోందని బిలావల్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ప్రావిన్సుల్లోనూ ఈ రెండు పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి చర్చలు జరుగుతున్నాయి. అక్కడ కూడా ముఖ్యమంత్రి పదవి కూడా ఫిఫ్టీ ఫిఫ్టీ విధానానికి పట్టుబడుతున్నారు. గతంలో 2013 ఎన్నికలప్పుడు బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో పిఎంఎల్ఎన్, నేషనల్ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేయగా సిఎం పదవిని చెరో రెండున్నరేళ్లు దక్కింది.



# కర్ణాటకలో మారనున్న సమీకరణాలు

# ఎన్నికల బరిలోకి రాజ్‌కుమార్ ఫ్యామిలీ!

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** మాజీ ముఖ్యమంత్రి కుటుంబంలోని ముగ్గురి మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం సీటు పంపిణీ విషయంలో ఏ విషయం కొలిక్కిరాలేదు. మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కుమార్తె, కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ ఇంటి పెద్ద కోడలు. హ్యాట్రిక్ హీరో డాక్టర్ శివరాజ్‌కుమార్ భార్య గీతా శివరాజ్‌కుమార్ ఈసారి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి గెలవాలనే పట్టుదలతో ఉన్నారని వెలుగు చూసింది. కర్ణాటకలోని 28 లోక్‌సభ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుతో అధికారానికి దూరం అయిన బిజెపి ఎలాగైనా లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ పుంజుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. శివమొగ్గతో పాటు చాలా నియోజవర్గాల్లో ఇన్‌చార్జి మంత్రులు పోటీకి దిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు చెబుతున్నారు. శివమొగ్గ నుంచి కర్ణాటక మాజీ సిఎం బంగారప్ప కుమారుడు, ప్రస్తుత మంత్రి మధు బంగారప్ప బరిలోకి దిగుతారని వెలుగు చూడటం ఉత్కంఠగా మారింది. మరోవైపు మంత్రి మధు బంగారప్ప సోదరి, హ్యాట్రిక్ హీరో శివకుమార్ భార్య గీతా శివకుమార్ కూడా శివమొగ్గలో పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మీడియాలో ప్రచారం సాగుతోంది. శివమొగ్గ సీటు గీతా శివరాజ్ కుమార్‌కు ఇచ్చి ఉత్తర కన్నడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆమె సోదరుడు కుమార్ బంగారప్ప లేదా ఆర్ దేశ్ పాండేకి ఇవ్వాలని సిద్ధరామయ్య, డికెశివకుమార్ ఆలోచిస్తున్నారని తెలిసింది. కుమార్ బంగారప్ప శివమొగ్గ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. కుమార్ బంగారప్పను రంగంలోకి దించి ఈడిగ కులం ఓట్లు రాబట్టి బిజెపికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని తెలిసింది. మరోవైపు ఉత్తర కన్నడలో గీతా శివరాజ్‌కుమార్, శివమొగ్గలో కుమార్ బంగారప్ప పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. కుటుంబ కలహాలు సద్దుమణిగేలా సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్ బంగారప్ప ఫ్యామిలీ విషయంలో చర్చలు జరుపుతారని తెలిసింది. ఇదే విషయం ఆలోచించి దక్షిణ కన్నడ లోక్‌సభ ఎన్నికల ఇన్‌ఛార్జ్ మంత్రిగా మధు బంగప్పను నియమించినట్లు సమాచారం. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ ఎన్నికల ప్రచారంలో మధుబంగప్ప చురుకుగా పాల్గొంటున్నారు. శివమొగ్గలో కుమార్ బంగారప్పను తీసుకురావాలని కాంగ్రెస్ హైకమాండ్ మాస్టర్‌ప్లాన్ వేసింది. గతంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు చూపారు. అదే సమయంలో కుమార్ బంగారప్ప కాంగ్రెస్‌లో చేరడానికి ఆయన సొంత సోదరుడు, ప్రస్తుత మంత్రి మధుబంగప్ప అడ్డుపడుతున్నారని, అందుకే సిద్ధరామయ్య సందిగ్ధంలో పడ్డారని ప్రచారం జరిగింది.





## సినీనటి జయప్రదను వెంటనే అరెస్ట్ చేయండి

### ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి13:** సినీనటి, మాజీ ఎంపి జయప్రదను సమస్యలు చుట్టుముట్టాయి. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రజాప్రతినిధుల కోర్టు పోలీసులను ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థిగా యూపిలోని రాంపూర్ నుంచి జయప్రద పోటీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఆ సమయంలో ఆమెపై అక్కడ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించిన విచారణ ప్రజాప్రతినిధుల కోర్టులో జరిగింది. అయితే కోర్టుకు హాజరు కావాలంటూ ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా ఆమె స్పందించలేదు. దీంతో గతంలో ఒకసారి ఆమెకు నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు ఏడు సార్లు వారెంట్ జారీ చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ క్రమంలోనే ఆమెను వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచాలని రాంపూర్ ఎస్పీని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 27కి వాయిదా వేసింది.

# కోటాలో మరో విద్యార్థి బలన్మరణం..



## యేడాదిలో నాలుగో ఘటన

**కోటా, ఫిబ్రవరి 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటి జెఇఇకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యల కట్టడికి చర్యలు చేపడుతున్నప్పటికీ, ఈ యేడాదిలో ఇది నాలుగో మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఝార్ఖండ్‌కు చెందిన శుభ్ చౌధరీ, గత రెండేళ్లుగా ఐఐటి జెఇఇకి సిద్ధమవుతున్నాడు. సోమవారం జెఇఇ మెయిన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షలో తన అంచనాకు తగ్గట్టుగా మార్కులు సాధించలేక పోయాడు. ఫలితాలు చూసుకున్న తర్వాత గదికి వచ్చేశాడు. మంగళవారం ఉదయం సీలింగ్‌కు ఉరేసుకుని వేలాడుతున్న అతడి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారం ఇచ్చారు. శవపరీక్ష తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడించారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా'లో ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఒత్తిడితోనే ఇలా బలవన్మరణానికి పాల్పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. కోటాలోని విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచింది.

# లోక్‌సభలో ఐదేళ్లలో ఒక్కసారి కూడా మాట్లాడని 9మంది ఎంపిలు

## వారిలో ఆరుగురు బిజెపి సభ్యులే!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ముగియగా.. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో ఈ ఐదేళ్ల కాలానికి లోక్‌సభ సమావేశాలు ముగిశాయి. 17వ లోక్‌సభ చివరిగా మొన్నటికే వాయిదా పడింది. ఈ క్రమంలోనే లోక్‌సభ సెక్రటేరియట్ కొన్ని ఆసక్తికర అంశాలను వెల్లడించింది. ఈ 17వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 9 మంది ఎంపిలు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా సభలో మాట్లాడలేదని పేర్కొంది. ఆ 9 మంది ఎంపిలు ఎలాంటి చర్చలో పాల్గొనలేదని తెలిపింది. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 10న నిరవధికంగా వాయిదా పడ్డాయి. అంటే మళ్లీ లోక్‌సభకు ఎన్నికలు జరిగి కొత్త ఎంపిలు ఎన్నిక అయిన తర్వాత 18వ లోక్‌సభ కొలువుదీరనుంది. ఎన్నికలకు కొన్ని రోజుల సమయం ఉన్నా.. పార్లమెంట్ సమావేశాలు మాత్రం ముగిశాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో లోక్‌సభలో 9 మంది ఎంపిలు ఒక్కసారి కూడా నోరు విప్పలేదని తాజాగా లోక్‌సభ సచివాలయం తెలిపింది. ఇక ఆ తొమ్మిది మంది ఎంపిల్లో బాలీవుడ్ స్టార్లు సన్నీ డియోల్, శత్రుఘ్నసిన్హా ఉన్నారు. సన్నీడి యోల్ తొలిసారిగా గురుదాస్‌పూర్ నుంచి ఎన్నికయ్యారు. అయితే గత ఐదేళ్లలో సన్నీడియోల్ కొన్ని సందర్భాల్లో లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వగా.. ఇక శత్రుఘ్నసిన్హా మాత్రం ఆ మాత్రం కూడా చేయలేదని లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది.



2019లో 17వ లోక్‌సభ కొలువుదీరగా.. తొలి సమావేశాలు జూన్ 17న ప్రారంభమయ్యాయి. లోక్‌సభలో ఉన్న మొత్తం 543 ఎంపిలలో ఈ 5 యేళ్ల కాలంలో ఎటువంటి చర్చలో పాల్గొనని వారి సంఖ్య 9మంది కాగా.. అందులో ఆరుగురు ఎంపిలు బిజెపికి చెందినవారే కావడం గమనార్హం. మిగిలిన వారిలో ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్, మరొకరు బిఎస్పీ ఎంపి ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ నుంచి శత్రుఘ్న సిన్హాతోపాటు దిబ్యేందు అధికారి.. బిఎస్పీ నుంచి ఎంపి అతుల్‌కుమార్ సింగ్ లోక్‌సభ ఐదేళ్ల కాలంలో మాట్లాడలేదు. ఇక బిజెపి నుంచి సన్నీడియోల్‌పాటు రమేశ్ చందప్ప జిగజినాడి, బిఎన్ బచేగౌడ, ప్రధాన్ బారువా, అనంత్ కుమార్ హెగ్డే, వి శ్రీనివాస్ ప్రసాద్ ఉన్నారు.

2022 ఏప్రిల్ 16వ తేదీన జరిగిన లోక్‌సభ ఉపఎన్నికల్లో టిఎంసి తరఫున పోటీ చేసిన శత్రుఘ్నసిన్హా విజయం సాధించి లోక్‌సభలో అడుగుపెట్టారు. లోక్‌సభలో జరిగేప్రశ్నో త్తరాలు, జీరో అవర్‌లో సన్నీడియోల్ ఒక్కసారి కూడా పాల్గొనకపోవడం గమనార్హం. అయితే సభలో మాట్లాడాలని స్పీకర్ ఓంబిర్లా రెండుసార్లు సన్నీ డియోల్‌ను కోరినా ఆయన నోరు విప్పలేదని తెలుస్తోంది.



# బిజెపిలో చేరిన అశోక్ చవాన్..

**ముంబై, ఫిబ్రవరి 13:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహారాష్ట్రలో సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. ఇటీవల హస్తం పార్టీలో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. రాజ్యసభ ఎన్నికలకు బుధవారం నామినేషన్ వేయనున్నారు. చవాన్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ రోజు నా జీవితంలో కొత్త రాజకీయ ప్రయాణానికి నాంది. బిజెపిలో చేరడం నా స్వతంత్ర నిర్ణయం అని అన్నారు. చవాన్ 2014-2019 లో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలేతో ఉన్న విభేదాలే ఆయన రాజీనామాకు దారితీసి ఉండొచ్చని వార్తలు వచ్చాయి. కాగా కొద్ది కాలంగా మహారాష్ట్రలోని కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిందే శివసేలో చేరారు. ఆ తర్వాత 48యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్దిక్ కాంగ్రెస్ నుంచి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరిన విషయం విదితమే. బిజెపి ముంబయి కార్యాలయంలో పార్టీ అధినేతలు, డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ల సమక్షంలో పార్టీ సభ్యత్వం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకనేటినుంచి తాను తన జీవితంలో కొత్తకెరీర్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కానీ, పార్టీపరంగా ఎవ్వరినీ విమర్శించని అశోక్‌చవాన్ హుందాగా వ్యవహరించారు. అయితే బిజెపి ఆయనకు రాజ్యసభ సభ్యత్వం హామీ ఇవ్వడం వల్లనే ఆయన పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరినట్లు కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.


# ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై స్టేకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్లు, ముఖ్య ఎన్నికల కమిషనర్ నియామకాలకు సంబంధించి కేంద్రంతెచ్చినచట్టంపై స్టే విధించేందుకు సుప్రీం బెంచ్ నిరాకరించింది. ఇదే అంశంపై దాఖలయిన ఈ కేసును పెండింగ్ కేసుల జాబితాలో ఉంచాలని సూచించింది. ఈ పిటిషన్లన్నింటినీ ఏప్రిల్‌నెలలోనే విచారణ చేస్తామని, సార్వత్రిక ఎన్నికలకు ముందు మాత్రమే వీలువుతుందని కోర్టు సూచించింది. అయితే ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం నోటీసులు జారీచేసింది. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఇందుకు సంబంధించి ఒక కొత్తపిటిషన్‌ను దాఖలుచేసింది. ఈకేసును ఎడిఆర్ తరఫున వాదిస్తున్న ప్రశాంత్ భూషణ్ ఈపిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ చట్టాన్ని రద్దుచేయాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఎన్నికల కమిషనర్లలో ఒకరయిన అనూప్‌చంద్రపాండే బుధవారం రిటైర్ అవుతున్నారని చెప్పారు. ఇక కొత్తచట్టం ప్రకారం చూస్తే ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసుతోనే నియామకాలుజరుగుతాయని ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి ఈసారి ప్రధానినరేంద్రమోడీ, కేంద్ర మంత్రివర్గంనుంచి ఒకరు అని ఉన్నారు. మూడో వ్యక్తిగా చీఫ్‌జస్టిస్‌ను ఈసారి కమిటీలో చేర్చకపోవడం ఏమిటని అన్నారు. సుప్రీంబెంచ్‌పై ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దీపాంకర్ గుప్తాలుమాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై చర్చలు అనవసరం అన్నారు. మేం తాత్కాలిక ఊరటను ఇవ్వలేమని, రాజ్యాంగ విలువలు, కాలపరిమితికి సంబంధించి ఎప్పుడూ అనవసరంగా భావించకూడదని తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు అవసరమయిన పారామీటర్లు ఏమిటన్నది మాకు తెలుసునని బెంచ్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్‌కు వివరించింది. గతనెలలో కూడా కోర్టు ఈ చట్టాన్ని రద్దుచేసేందుకు నిరాకరించింది. కాంగ్రెస్ నాయకుడు జయాఠాకూర్ దాఖలుచేసిన ఈ పిటిషన్‌ను ఇప్పటికే పరీక్షించామని, కేంద్రానికి నోటీసులు, ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు పంపించామని జడ్జిలువివరించారు. ఈచట్టంద్వారా ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల సంఘం కమిషనర్లనియామకంపై పట్టు మరింతపెరుగుతుందని, నిష్పాక్షిక నియామకాలు అంటూ ఉండవని జయాఠాకూర్ వాదించారు. ఇకపై మోడీయే ఎన్నికల కమిషన్‌ను పర్యవేక్షించే విధంగా తయారవుతుందన్నారు. గత ఏడాది మార్చిలో జరిగిన విచారణలో కోర్టుకూడా మూడో వ్యక్తిగా సుప్రీంప్రధాన న్యాయమూరినత ఉంటారని అన్నారు. అయితే వివాదాస్పదంగా ఈ నిర్ణయాన్ని తిప్పికొడుతూ ప్రభుత్వం బిల్లును పాస్‌చేసింది. చీఫ్‌జస్టిస్ స్థానంలో కేంద్ర కేబినెట్‌నుంచి ఒకరిని నియమించింది. ఈ బిల్లును లోక్‌సభలో గత ఏడాది డిసెంబరులోనే ఆమోదించారు. అయితే విపక్షం మాత్రం ఈ బిల్లుపట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తూ ఈ బిల్లు వల్ల ఎన్నికల సంఘం స్వతంత్రప్రతిపత్తిని హరించినట్లవుతుందని వాదించింది.



# ఉక్రెయిన్‌పై తొలిసారి జిర్కాన్ క్షిపణిని ప్రయోగించిన రష్యా..

**మాస్కో, ఫిబ్రవరి 13:** రష్యా తన అమ్ముల పొదిలోని అత్యాధునిక అస్త్రాన్ని ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. ఈ విషయాన్ని మాస్కో బహిర్గతం చేయకపోయినా, కీవ్ ఫోరెన్సిక్ పరిశోధనా సంస్థ బృందం గుర్తించింది. ఫిబ్రవరి 7వ తేదీన కీవ్‌పై జరిగిన ఒక దాడిలో జిర్కాన్ హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణిని వాడినట్లు ఆ బృందం వెల్లడించింది. 'సేకరించిన శకలాలు, విడిభాగాల ముక్కలు, దాడి జరిగిన తీరు ఆధారంగా ఇది ఏమిటో గుర్తించాము. యుద్ధంలో తొలిసారి రష్యా జిర్కాన్‌ను ప్రయోగించింది' అని ఆ సంస్థ ప్రకటించింది. కాకపోతే దీనిని ఎక్కడి నుంచి ప్రయోగించారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇప్పటికే మాస్కో నుంచి నిత్యం జరుగుతున్న దాడులతో కీవ్ గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా అలసిపోయింది. తాజాగా రష్యా జిర్కాన్ క్షిపణుల వినియోగం ప్రారంభించడంతో ఉక్రెయిన్ సమస్యలు మరింత పెరిగినట్లయింది. ఒక్కసారి ఈ క్షిపణి గాల్లోకి ఎగరడం మొదలుపెడితే దానిని ప్రపంచంలోని ఏ అత్యున్నత గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోలేదు. అమెరికాకు చెందిన మిస్సైల్ డిఫెన్స్ అడ్వొకసి అలయన్స్ అంచనా ప్రకారం ఈ క్షిపణి గంటకు 9,900 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. వారు చెప్పిన సమాచారం నిజమైతే, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణి జిర్కాన్. దానిని అడ్డుకోవడం అసాధ్యం. ఈ క్షిపణి ప్రయాణించే సమయంలో వేగానికి చుట్టూ ప్లాస్మా మేఘంతో వలయం ఏర్పడుతుంది. గగనతల రక్షణ వ్యవస్థల నుంచి వచ్చే రాడార్ సంకేతాలను అది తనలో కలిపేసుకొని ప్రతిఫలించనివ్వదు. దీంతో ఈ క్షిపణిని గుర్తించలేం అని ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అమెరికాకు చెందిన ఏజిస్ క్షిపణి రక్షణ వ్యవస్థకు శత్రు అస్త్రాలను నేలకూల్చడానికి 8-10 సెకన్ల సమయంల అవసరం. ఇంత స్వల్ప వ్యవధిలో జిర్కాన్ 20 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. అందువల్ల ఏజిస్ క్షిపణికి కూడా అది అందదని రష్యా నిపుణులు చెబుతున్నారు. గతేడాది జనవరిలో జరిగిన ఓ కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశీ శక్తుల నుంచి కాపాడడానికి జిర్కాన్ ఓ నమ్మదగిన ఆయుధమన్నారు.



# శ్రీలంక, మారిషస్‌లో భారత్ యుపిఐ సేవలు

## మూడు దేశాల ప్రధానులచే ప్రారంభం

**అబుదాబి, ఫిబ్రవరి 13:** యుపిఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభమయ్యాయి. భారత, శ్రీలంక, మారిషస్ ప్రధానులు నరేంద్రమోడీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత యేడాది జూలైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యుపిఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రెండు దేశాల్లో యుపిఐ సేవలను ప్రారంభించిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు. నేడు మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నామని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్దమార్పును తీసుకువచ్చిందని, పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతోపాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారత దేశ విధానమన్నారు. మారిషస్‌లో యుపిఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్-మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నామన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యుపిఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తున్నారు.



# దేశంలో కరోనా తాజా కేసులు-123, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 123 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి.

దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,27,348కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,93, 006మంది కోలుకోగా 876 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,466కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,567 కి చేరగా, 80,26,759 మంది వరకు కోలుకున్నారు. 1,48,589 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,544కి చేరింది. అందులో 68,45,427 మంది కోలుకున్నారు. 72,102మంది మరణించారు.

# అమెరికా అధ్యక్ష బాధ్యతలకు సిద్ధమే: కమలా హారిస్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడానికి తాను సిద్ధమేనని ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. అధ్యక్షుడు జో బైడెన్ జ్ఞాపకశక్తి, వయసుపై తీవ్ర విమర్శలు వస్తోన్న వేళ, ఆమె స్పందన ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఏదైనా అనూహ్య పరిస్థితిలో ఆ పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే, ఉపాధ్యక్ష పదవిలో ఉన్న వారు ఆ బాధ్యత చేపడతారు. అలా చూస్తే, హారిస్‌కే ఆ బాధ్యతలు దక్కుతాయి. అయితే ఆ బాధ్యతలు చేపట్టే విషయంలో ఆమె సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అనుమానాలను తోసిపుచ్చుతూ, 'నేను అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాను. అందులో ఎలాంటి సందేహం లేదు. నన్ను గమనించిన ప్రతి ఒక్కరికీ నా సామర్థ్యం గురించి తెలుసు' అని బదులిచ్చారు. వయసురీత్యా వచేనచ ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఒక నివేదిక పేర్కొంది. దానికి రెండు రోజుల ముందు హారిస్ ఇంటర్వ్యూ జరిగింది. 81యేళ్ల వయసున్న బైడెన్ జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన జ్ఞాపకం తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడి మరణం విషయమూ గుర్తులేదని ఆ నివేదిక పేర్కొంది. బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌ను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ స్పెషల్ కౌన్సిల్ రాబర్ట్ హుర్ ఈ నివేదికను రూపొందించారు. దీనిని వైట్ హౌస్ తీవ్రంగా ఖండించింది. అలాగే హారిస్ కూడా బైడెన్‌కు మద్దతుగా స్పందించారు. ఎన్నికలు సమీపిస్తోన్న వేళ వెలువడిన ఈ నివేదిక రాజకీయ ప్రేరేపితమని తోసిపుచ్చారు.



# ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు పట్టణం జగ్గయ్యపేటలో గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కృతం కానున్న భారీ జాతీయజెండా



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగు పెట్టటంతోనే దేశభక్తిని ప్రబోధిస్తూ ఆహ్వానం పలుకురీతిలో భారీ జాతీయ జెండా రెపరెపలాడుతూ కనువిందు చేయనుంది. ఈ నెల 16వ తేది ఉదయం గం.10లకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈచారిత్రాత్మక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మంగళవారం వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో శాంతినగర్ వద్ద రూ.1.5 కోట్ల నిధులతో దాదాపు 1.50 ఎకరాల స్థలంలో 150 అడుగుల ఎత్తులో దాదాపు 12 నుండి 15 కిలోమీటర్ల వరకు కన్పించేరీతిలో భారీ జాతీయ జెండాను ఏర్పాటుచేయాలన్న విప్ ఉదయభాను సంకల్పం నెరవేరనుంది. మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, మాజీ కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ పాలకపక్ష కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు ప్రత్యేక శ్రద్ధతో ఈకార్యక్రమ నిర్వహణ చేపట్టారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిధిగా, విశిష్ట అతిధిగా ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను విచ్చేయు ఈబృహత్ కార్యక్రమాన్ని విజయంతం చెయ్యాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్లు తుమ్మల ప్రభాకర్, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పార్టీ నేతలు విజ్ఞప్తిచేశారు.

# పార్టీ ఫిరాయింపుదారులకు ప్రాధాన్యత ఇవ్వడం దురదృష్టకరం

### సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ



డాక్టర్ కామినేని పట్టాబి రామయ్య సన్మాన కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీరమణ,లోక్‌సత్తా నేత జయప్రకాశ్,మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌లు

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజకీయ పార్టీలు కూడా ఫిరాయింపు దారులకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరం అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి వారికే ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరం అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాలు అత్యంత విచారకంగా ఉన్నాయి. ఫిరాయిపుల చట్టం పూర్తిగా నిర్వీర్యమైంది. ఓ పార్టీలో ఉండి పదవులన్నీ అనుభవించాక. మరో పార్టీలోకి దూకుతున్నారు.. విజయవాడకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య 50 ఏళ్ల వైద్య వృత్తి జీవితాన్ని పూర్తిచేసారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ ఎన్ వి రమణ మాట్లాడుతూ. ప్రస్తుతం నేతలు విలువలు కలిగిన రాజకీయాలకు చెల్లుచీటి చెప్పి. కుప్పిగంతుల రాజకీయాలకు తెరలేపా రన్నారు. నాలుగేళ్ల 11 నెలల రెండు రోజులు ఓ పార్టీలో అధికారం అనుభవించి. ఎన్నికల ముందు మరో పార్టీలోకి మారుతున్నారు. ప్రజాదరణ కోల్పోయినా. డబ్బు సంచులతో అధికారంలోకి వస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇలాంటి నేతలదే పై చేయి అవుతోంది. ఇకముందు మరెన్ని చూడాల్సి వస్తుందోననే భయం వేస్తోంది. ఇలాంటి వాటిని ప్రజలే నియంత్రించాలి అని జస్టిస్ రమణ ఆందోళన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ నైతిక విలువలతో జీవితం కొనసాగించిన పట్టాభిరామయ్య లాంటి వ్యక్తులు ముందుకు వచ్చి ఏమైనా చేయాలని ఎన్ వి రమణ విజ్ఞప్తి చేశారు. తాను ఈ స్థాయికి రావడం వెనుక పట్టాభిరామయ్య పాత్ర ఎంతో ఉందని వెల్లడించారు. తనకు 10 ఏళ్ల వయసున్నప్పటి నుంచి జడ్జి అయ్యే వరకూ గార్డియన్‌గా ఆయనే ఉన్నారని తెలిపారు.లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ రాజకీయాలు సరిగ్గా లేవన్నారు.వీటిని వ్యక్తిగత అంవాఆలు తీసుకుంటున్నారన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో మంచి వాతావరణం ఉండేదని. ప్రస్తుతం కుల, మతత్వాలు కొందరిని ఆవహించాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థిత ప్రజ్ఞత కలిగిన పట్టాభిరామయ్య వంటి వారి స్ఫూర్తిని యువ వైద్యులు తీసుకోవాలని సూచించారు. మాజీమంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ కలిగిన పరిపూర్ణుడు పట్టాభిరామయ్య అని కొనియాడారు.పట్టాభిరామయ్య మాట్లాడుతూ చేసే పని ఏదైనా నిక్కచ్చిగా, నిబద్ధతతో చేయాలన్నారు. గతంలో ఒకసారి జస్టిస్ ఎన్ వి రమణ ఎన్నికల్లో పోటీ చేస్తానంటే అప్పుడే వద్దు అన్నాను. ఆ రోజు సీటు రాకపోవడంతో రాజకీయ నాయకుడు కాలేదు.మంచి న్యాయమూర్తిగా పేరు సాధించడం ఆనందంగా ఉంది అని పట్టాభిరామయ్య పేర్కొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకులాల్లో 8వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ, ఫిబ్రవరి 13:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థ (ఎస్‌వో ఈసీవీఈ)ల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 8వ తరగతి,ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు సంబందించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ(గురుకులం)నోటిఫికేషన్ విడుదల చేసింది.గిరిజన బాలబాలికలకు మాత్రమే ఈ గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారు.ఆసక్తి కలిగిన బాలబాలికలకు మాత్రమే ఈ గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారు.ఆసక్తి కలిగిన బాలబాలికలు మార్చి 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థ(ఎస్‌వోఈసీవీఈ)ల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 8వ తరగతి,ఇంటర్మీయట్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ(గురుకులం) నోటిఫికేషన్ విడుదల చేసింది.గిరిజన బాల బాలికలకు మాత్రమే ఈ గురుకులాల్లో ప్రవేశాలు కల్పిస్తారు.ఆసక్తి కలిగిన బాలబాలికలు మార్చి 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య,వసతి కల్పిస్తారు.అలాగే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు.ఇంటర్ ఎంపీలో 300 సీట్లు ఇంటర్ బైపీసీలో 300సీట్లు 8వ తరగతిలో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి.గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలున్న ప్రదేశాలు ఇవే,కాలేజి ఆఫ్ ఎక్స్‌లెన్స్(పీజీటీ),మల్లి.స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్.విశాఖపట్నం,స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్,పార్వతీపురం(జోగింపేట),కాలేజి ఆఫ్ ఎక్స్‌లెన్స్,విస్సన్నపేట.స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్,శ్రీకాళహస్తి,స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్,శ్రీశైలం డ్యామ్,కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్,తనకల్లు ఎవరు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు ఎవ్వరంటే ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా పాఠశాలలో 2023-24విద్యా సంవత్సరానికి ఏడో తరగతి ఉత్తీర్ణులై విద్యార్థులు8వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో2023-24విద్యా సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించరాదు.8వ తరగతి ప్రవేశ పరీక్ష,ఇంటర్ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. పరీక్ష విధానం ఇలా ఎనిమిదో తరగతి ప్రవేశ పరీక్షను మొత్తం 100మార్కులకు 100 ప్రశ్నలకు ఉంటుంది.ఏడో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు.తెలుగు సబ్జెక్ట్ నుంచి 10మార్కులు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ నుంచి10మార్కులు,హిందీ సబ్జెక్ట్ నుంచి 10మార్కులు,మ్యాథ్స్ సబ్జెక్ట్ నుంచి20మార్కులు,ఫిజికల్‌సైన్స్ సబ్జెక్ట్ నుంచి 15 మార్కులు,బయోసైన్స్ సబ్జెక్ట్ నుంచి15 మార్కులు, సోషల్ స్టడీస్ సబ్జెక్ట్‌నుంచి20 మార్కులు వస్తాయి. ఇంటర్ ప్రవేశ పరీక్షకు పదో తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. ఇంగ్లిష్ సబ్జెక్ట్ నుంచి20 మార్కులు,మ్యాథ్స్ సబ్జెక్ట్ నుంచి40మార్కులు,ఫిజికల్ సైన్స్ సబ్జెక్ట్ నుంచి20మార్కులు,బయోసైన్స్ సబ్జెక్ట్ నుంచి20మార్కులు సబ్జెక్ట్ నుంచి 20మార్కులు సబ్జెక్ట్ వస్తాయి.ముఖ్యమైన తేదీల వివరాలు.. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీగా మార్చి 25,2024గా నిర్ణయించారు.హాల్ టిక్కెట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మార్చి30,2024గా నిర్ణయించారు.ప్రవేశ పరీక్ష తేదీ ఏప్రిల్ 7,2024గా నిర్ణయించారు.మెరిట్ జాబితా వెల్లడి తేదీ మెరిట్ జాబితా వెల్లడి తేదీ;మే 05,2024గాను,మొదటి దశ కౌన్సెలింగ్ తేదీ;మే 20వరకు నిర్ణయించారు.రెండో దశ కౌన్సెలింగ్ తేదీ;మే 25న జరుగుతాయి.


# హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతించకపోవటంతో పవన్‌కళ్యాణ్ భీమవరం పర్యటన వాయిదా

**అమరావతి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ప్రతినిధి: జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ భీమవరం పర్యటన విషయలో ఆర్‌అండ్‌బి శాఖ మోకాలొడ్డిందని, ఈ కారణంతో బుధవారం జరగాల్సిన పవన్ భీమవరం పర్యటన వాయిదా వేయటమైందని జనసేన ఉపాధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి మంగళవారం రాత్రి తెలిపారు. పర్యటన ఎపుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామన్నారు.. విష్ణు కాలేజీ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌లో పవన్ ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండ్ చేసేందుకు అనుమతి కోరితే అధికారులు అభ్యంతరాలు చెబుతూ నిరాకరించాని ఆయన పేర్కొన్నారు. దూరంగా ఉన్న భవనాన్ని సాకుగా చూపిస్తూ అభ్యంతరపెట్టం వెనుక అధికారా పక్షం ఒత్తిళ్లు ఉన్నట్టు అర్థమవుతోందన్నారు.. విష్ణు కాలేజీలో ఉన్న హెలిప్యాడ్‌ను భీమవరం పర్యటనకు వచ్చిన పలువురు ప్రముఖల కోసం వినియోగించారని, ఇపుడు పవన్ పర్యటన విషయంలోనే అభ్యంతరాలు చూపటం విచిత్రంగా ఉందన్నారు. ఇదే తరహాలో అమలాపురంలోనూ ఆర్‌అండ్‌బి అధికారులుతో అనుమతుల విషయంలో మెలికలు పెట్టిస్తున్నారన్నారు. అధికార యంత్రాంగానిన రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకోవాటాన్ని తాము ఖండిస్తున్నామని మహేందర్‌రెడ్డి ప్రకటన చేశారు.

# జెఇఇ మెయిన్-2023 సెషన్-1లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

### 300కి 300 మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జేఈఈ- మెయిన్-2023 తొలివిడత ఫలితాల్లో దేశం నుంచి ఏ ఇతర విద్యా సంస్థ సాధించనటువంటి అరుదైన ఘటనతను నారాయణ తన పేరున లిఖించింది. ఎం సాయితేజ, షేక్ సూరజ్, ఆర్యన్ ప్రకాష్, పి రోహన్ సాయి, హెచ్ విదిత్, ఎం అనూప్ వంటి విద్యార్థులు 300 మార్కులకు 300 మార్కులను సాధించి ఫలితాలోలన పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా 23 మంది విద్యార్థులు 100 పర్సంటైలన సాధించగా వరిలో 8 మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం. అలాగే వివిధ సబ్జెక్టుల్లో 154 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధింగడం గర్వకారణమని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 154 మంది 100 పర్సంటైల్ సాధించినట్టు తెలిపారు. వారిలో ఎక్కువ మంది విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులు కావడం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్లు తెలిపారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్ లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ- మెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీ మెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కొరకు నిర్వహించే జేఈఈ- అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఈఈ-మెయిన్ నుంచి క్వాలిఫై కావటం గర్వకారణంగా ఉందని పత్రికాముఖంగా తెలిపారు.



# నిర్మాణం పూర్తయిన మణికేశ్వరం రోడ్డుపై కట్టుకథలు

### ఖండించిన సర్పంచ్‌లు

**అద్దంకి , ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలలోని లింకు రోడ్డును గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా అభివృద్ధి చేస్తుంటే పచ్చ పత్రికకు అభివృద్ధిని చూడలేక కుట్ర పూరితమైన కథనం వ్రాసిందని కొరిశపాడు మండలం అనమనమూరు సర్పంచ్ జంపు హరిబాబు మణికేశ్వరం సర్పంచ్ మందా రూత్‌వేణి నాగయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. 2021-22 మధ్య కాలంలో ఉపాధి హామి నిధులు 30లక్షలతో అనమనమూరు అంకమ్మ దేవాలయం నుండి మణికేశ్వరంలోని మాండుకేశ్వర దేవాలయం వరకు 1.1 కిలోమీటరుల తారు రోడ్డు 1.4కిలోమీటర్ రోడ్డును నిర్మించారు. అయితే ఈ రోడ్డు నిర్మాణం వలన ఈ రెండు ఆలయాల మధ్య దూరం తగ్గిందని తద్వారా భక్తులకు ప్రయాణ సౌకర్యం సులభతరమైయిందని వారు వివరించారు. ఈ రోడ్డుకి మోదపల్లి నుండి కూడ భక్తులు కాలిబాటనుండి వచ్చి ఈ రెండు ఆలయాలను సందర్శించుకునేందుకు అతి దగ్గర మార్గంగా వుందన్నారు. అయితే ఆ పత్రిక అభివృద్ధిని అడ్డుకునే కుట్రలో భాగంగానే రెండేళ్ళ క్రితం నిర్మాణం పూర్తి అయిన రోడ్డుపై కట్టుకథలతో కూడిన అభూత కల్పనమైన వార్తను ప్రచరించి వారి అభివృద్ధి నిరోధక బుద్దిని బయట పెట్టుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణంవలన 200మందికి పైగా రైతులకు పోలాలకు రాత్రి పూటకూడ నిర్భయంగా వెళ్ళెందుకు రాకపోకల సౌకర్యం మెరుగైనట్లు వారు వివరించారు.

# అప్పులకోసం విద్యార్థుల భవిష్యత్ తాకట్టు

### -రాష్ట్రవ్యాప్తంగా మూతబడ్డ 4,709 ప్రభుత్వ పాఠశాలలు

### - ప్రపంచ బ్యాంకు నిబంధనకు తలొగ్గి 15 వేల ఉపాధ్యాయ పోస్టులకు గండి

నీలాయపాలెం విజయ్‌కుమార్



**అమరావతి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** కోట్లాది రూపాయల అప్పుల కోసం జగన్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను తాకట్టుపెడుతోందని, ప్రపంచ బ్యాంకు ఎస్.ఎ.ఎల్.టి ఒప్పందానికి కట్టుబడి డిఎస్సీలను వాయిదా వేసి, చదువులను చట్టుబండలు చేస్తోందని. టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ ఆరోపించారు.. మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి అప్పులపిచ్చితో 4.5 లక్షల మంది విద్యార్థులు వెళ్లిపోయారన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 4709 ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయని తెలిపారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయని చెప్పి 6,100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వటం ఎన్నికల స్టంట్ కాదా? అని ప్రశ్నించారు.. మొత ంగా ప్రపంచ బ్యాంకు నిబంధనకు తలొగ్గి 15,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గండికొట్టారని దుయ్యబట్టారు.. 1బి విద్యావిధానం, బైజూస్ కంటెంట్ అని గొప్పలు చెప్పుకునే సిఎం జగన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు మూతబడ్డాయో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం బడుల నుంచి ఎందుకు వెళ్లిపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.. దేశంలోనే గొప్ప విద్యావిధానం అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోని విద్యావిధానం గొప్పగా ఉందని ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ అంసెబ్లీలోచెప్పిన మాటలకు, క్షేత్రస్థాయిలో జగన్‌రెడ్డి, వైకాపా ప్రభుత్వం నిర్వాకాలకు ఎక్కడా పొంతలేదన్నారు.. 3 ఏళ్లుగా లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు గుడ్‌బై చెప్పినా, ప్రభుత్వంలో చలనం లేదన్నారు.. ప్రాథమికోన్నత విద్యను హేతుబద్ధీకరణ పేరుతో విలీనం చేస్తూ..ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు తప్ప.. కొత్తగా నియామకాలు చేపట్టలేదని అన్నారు.. 5 ఏళ్ల తర్వాత విధిలేకనే ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రంలో విద్యావిధానం జగన్‌చెప్పినంత గొప్పగా లేదన్నారు. జగన్ పాలనలో 4.50 లక్షల పైచిలుకు విద్యార్థులు ప్రభుత్వం పాఠశాలలు నుంచి వెళ్లిపోయారనే వాస్తవం విద్యాశాఖలోని అధికారులకు తెలుసా? అని ప్రశ్నించారు.. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అయినా ఈ వాస్తవాలు బయటపెట్టారా? అని నిలదీశారు.. నూతన విద్యావిధానం పేరుతో వైకాపా ప్రభుత్వం చేసిన దిక్కుమాలిన ప్రయోగాలతో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు గడచిన మూడేళ్లలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారనేది వాస్తవం అన్నారు.. జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుటున ఘనమైన విద్యావిధానానికి విరుద్ధంగా ఎపి విద్యారంగం పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందన్నారు.

ప్రపంచ బ్యాంకు రుణాలు:

ఎస్.ఎ.ఎల్.టి (సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్) ఒప్పందలో భాగంగా ప్రపంచ బ్యాంకు నుంచి 2021లో అయిదేళ్ల కాలానికిగానూ విద్యారంగ అభివృద్ధికి 250 మిలియన్ యుఎస్ డాలర్ల ప్రపంచ బ్యాంకు లోన్ (రూ.2,200 కోట్లు) తీసుకున్నారని . మొత్తం ప్రాజెక్టు వ్యయం 1020 మిలియన్ డాలర్లు (రూ.8,500 కోట్లు) అని దానిలో ప్రపంచ బ్యాంకు వాటా రూ.2,200 కోట్లు అని తెలిపారు.

# కిట కిట లాడిన సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల [illegible] విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు.

# శ్రీచైతన్యకు పోటీ లేదు.. పర్సంటైల్‌లో తిరుగులేదు

### 300కి 300 మార్కులతో 162 మంది 100 సర్వంటైల్ సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జెఇఇ మెయిన్-2024 జనవరి సెషన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో 100 పర్సంటైల్‌తో పాటు రెండు సబ్జెక్టుల్లోనూ 13 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించటమే కాకుండా మ్యాథ్స్‌లో 100 పర్సంటైల్ 34 మంది, ఫిజిక్స్‌లో 100 పర్సంటైల్ 68 మంది, కెమిస్ట్రీలో 100 పర్సంటైల్ 58 మంది విద్యార్థులు సాధించటం గర్వకారణం. మొత్తం సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్‌ను 162 మంది సాధించడంతో శ్రీచైతన్య జేఈఈ మెయిన్‌లో పర్సంటైల్‌లో అయినా ప్రోగ్రామ్స్‌లో అయినా తిరుగులేదని మరోసారి నిరూపించింది.

శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ అనితరసాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్, ఆన్‌లైన్ యాప్, దేశంలోనే నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని, స్కూల్ స్థాయి నుంచి మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. అందువల్లే ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులందరి దృష్టి శ్రీచైతన్యపైనే పడిందని వివరించారు.

గత సంవత్సరం జేఈఈ మెయిన్‌లోనూ, అడ్వాన్స్‌డ్‌లోనూ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన స్ఫూర్తితో రాబోయే పరీక్షల్లోనూ అద్భుత విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు.

# జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్‌గా నిర్మాత బన్నీ వాస్ వైస్ ఛైర్మన్ గా జానీ మాస్టర్

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** జనసేన పార్టీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో విస్తృత స్థాయిలో ప్రచారాన్ని చేపట్టింది.ఈ క్రమంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రచార కమిటీని ప్రకటించారు. జనసేన పార్టీలో చేరిన ప్రముఖ చలన చిత్ర నిర్మాత బన్నీ వాస్‌ను ఈ కమిటీకి ఛైర్మన్ గా నియమించారు. గతంలో జగన్‌కు అనుకూల వ్యాఖ్యలు చేసి.ఇటీవలే జనసేనలో చేరిన టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఈ కమిటీ వైస్ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. మరో వైస్ ఛైర్మన్ గా యాతం నగేశ్ బాబు, కార్యదర్శిగా వబిలిశెట్టి రామకృష్ణ సంయుక్త కార్యదర్శులుగా పోగిరి సురేశ్ బాబు, బెల్లంకొండ అనిల్ కుమార్, బండి రమేశ్ కుమార్ నియమితులయ్యారు.

# శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలోని సేవాఘడ్‌లో బంజారాల ఆరాధ్యదైవమైన శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్రస్ట్ ముఖ్యుల ఆధ్వర్య ంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కొన్ని వందల సంవత్సరాల క్రితం గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలో బీమ్లానాయక్ బర్మానిబాయ్ అనే దంపతులు పశువులు మేపుకుంటూ జీవనం సాగించేవారు. అయితే వారికి వివాహమై 12 సంవత్సరాలు కావస్తున్నా పిల్లలు జన్మించకపోవడంతో అమ్మవారి కృపతో 12 సంవత్సరాల తరువాత మొదటి సంతానంగా శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మించారు. అనంతరం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ భారతదేశంలో అనేక రాష్ట్రాల్లోని దేవాలయాలు తిరుగుతూ బంజారాలకు దేవుని గురించి బోధిస్తూ మరణించారు. అయితే శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జన్మస్థలం సేవాఘడ్ కావడంతో శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్‌కు అక్కడ ఆలయాన్ని నిర్మించారు. ఈ సంత్‌సేవాలాల్ మహారాజ్‌ను బంజారాలు తమ కులదైవంగా కొలుస్తూ పూజలు చేస్తుంటారు. దీంతో బంజారాల ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం ఓ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది. దేశవ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయం దేశంలో ఈ ఒక్క ప్రాంతంలోనే వుండడంతో బంజారాలు తమ కుల దైవంగా భావిస్తూ ఓ కాశీగా గుర్తిస్తారు.


ఆనాటి నుండి నేటి వరకు ఆయన జయంతి ఉత్సవాలను ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత ్సవాల్లో భాగంగా 13న మంగళవారం జగదాంబ ఆలయంలో జరిగిన ప్రత్యేక హోమాలు, వ్రతాలు, పూజల్లో ట్రస్ట్ ముఖ్యులతో పాటు పలు రా ష్ట్రాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. 14న సాంస్కృతిక కార్య క్రమాలు చేపడతారు. 15న 108 మంది కన్నెలచే కలశ ఊరేగింపు చేసి అనంతరం కలశంలో ఉంచిన నీటిని జగదాంబ అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు.

అలాగే అనేక మంది భక్తులు సంత్‌సేవాలాల్ మహారాజ్ మాలను ధరించి 41 రోజులు దీక్ష చేపట్టి 14వతేదీన ఇరుముడులు సమర్పించి అనంతరం 15న మహాభోగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.

ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు పక్కనున్న కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుండి సంత్‌సేవాలాల్ భక్తుల లక్షల సంఖ్యలో తరలివచ్చి ఆలయాన్ని సందర్శించి దేవుని ఆశీస్సులు పొందుతారు.

# ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి తాళాలు వేసిన వైఎస్సార్సీ నేతలు

### - 17 కోట్ల రూపాయల మంచినీటి బిల్లుల కోసం ఆందోళన !!



**కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార వైఎస్సార్సీ పార్టీకి మంచినీటి బిల్లులు చెల్లింపు వ్యవహారం ఆపార్టీ నేతల ద్వారానే పెద్ద ముప్పుగా మారుతోంది. మంగళవారం శాంతిపురం, కుప్పం మండలాలకు చెందిన ట్యా ంకర్ల ద్వారా గ్రామాల్లో మంచినీటిని సరఫరా చేసిన పలువురు వైఎస్సార్సీ నేతలు కుప్పంలోని ఆర్‌డబ్లు ్యఎస్ కార్యాలయానికి తాళాలు వేసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. కార్యాలయంలో వెళ్లేందుకు ఉద్యోగులు ఎవర్నీ అనుమతించలేదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి తాము బిల్లుల కోసం ఎదురుచూసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. వడ్డీలకు అప్పులు తెచ్చి ట్యాంకర్లతో నీటి సరఫరా చేశామని అయితే బిల్లులు మాత్రం రాకపోవడం పట్ల తమకు ఆత్మహత్యలే శరణ్యంగా మారాయని పలువురు పేర్కొన్నారు. ఇంకొందరైతే తమ ఇళ్లలోని మహిళల నగలు, తాళిబొట్లు సైతం తాకట్టు పెట్టి వడ్డీలు చెల్లించామని పలువురు ఫైనాన్షియర్లు ట్రాక్టర్లను సైతం తమవెంట తీసుకెళ్లిపోయారని పేర్కొన్నారు. ఇప్పటికే బిల్లుల విషయంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లను సైతం కలసి తమ గోడు వెలిబుచ్చినట్లు తెలిపారు.

# వాగ్దానాలు విస్మరించి రైతులను సిఎం జగన్ అవమానించారు : పురందేశ్వరి


కిసాన్ మోర్చా సభలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** ముఖ్యమంత్రి జగన్ నిజంగా రైతుల పక్షపాతి అయితే వారంతా ఎందుకింత నైరాశ్యంలో ఉన్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రచారం చేసుకుంటోన్న సీఎం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అవమానించిన మాట వాస్తవం కాదా? అంటూ సీఎం జగన్‌ను ప్రశ్నించారు. రైతులకు ఆయన ఎంతో నష్టం కలిగించారన్నారు. ప్రతి ఒక్కరి తలపై రూ.2.5 లక్షల అప్పు ఉంచాన్నారు. విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆమె ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.
విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు రైతులను ముందుండి నడిపిస్తామని జగన్ అధికారంలోకి రాకముందు చేసిన ప్రసంగాలకు వాస్తవాలకు మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలవడం అత్యంత ఆవేదన కలిగిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన వ్యవసాయదారులను ఆదుకోలేదు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఏమయ్యాయి? నీటిపారుదల ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అన్నమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ న్యాయం చేయలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదల చేస్తోన్న నిధులత కనీసం సాగునీటి కాలువ మరమ్మతులు కూడా చేయించలేని దయనీయ పరిస్థితిలో పాలన సాగిస్తున్నారు. తనకున్న అలవాటు ప్రకారం బటన్ నొక్కి చివరికి రైతులకు కేంద్రం ఇస్తోన్న నిధులను కూడా లాగేసుకుంటున్నారు. అని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రైతులను కూడా అరెస్టు చేస్తూ దుర్మార్గ పాలన సాగిస్తున్నారని భాజపా జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్ ధ్వజమెత్తారు. వ్యవసాయ రుణాలు సక్రమంగా ఇవ్వడంలేదని, యాంత్రీకరణ అటకెకినకంచారని, ప్రకృతి, వైపరీత్యాల సమయంలో ముందస్తు జాగ్రత్తలను సూచించే వాతావరణ కూడా రాష్ట్రంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏడు సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో తీసుకొని వాటి పూర్తికి సహకరిస్తామని ముందుకొచ్చినా సమగ్ర ప్రాజెక్టు నివేదిక పంపించే తీరిక కూడా జగన్ సర్కార్‌కు లేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నట్లు తన సొంత పత్రికల్లో ప్రకటనలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద అంచనాలు పెంచి నిధుల కోసం కేంద్రానికి వినతులు ఇస్తున్నారని. కేంద్రం నంచి రూ.55 వేల కోట్ల నిధులు మంజూరైతే అందులో పదివేల కోట్ల రూపాయలను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జే ట్యాక్స్ పేరిట అందరిపై అదనపు భారం మోపుతున్నారని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు విమర్శించారు.

# మన ప్రభుత్వ పాఠశాలలకు అంతర్జాతీయ ఖ్యాతి

## - యుఎస్,జపాన్‌లలో మన విద్యావిధాన ప్రతిభను చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు: సిఎం జగన్



**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి :** మన ప్రభుత్వ పాఠశాలలకు అంతర్జాతీయ ఖ్యాతి లభిస్తోందని సీఎం జగన్ స్పష్టం చేస్తున్నారు..విద్యారంగంలో మనం తీసుకుని వచ్చిన మార్పులను సామాన్య,మధ్యతరగతి పిల్లలు అందిపుచ్చుకుంటున్నారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.మన బడి పిల్లలు అంతర్జాతీయ స్థాయి సదస్సుల్లో పాల్గొంటున్నారు.ఇది ఏపీ సీఎం జగన్ తన లేఖలు ద్వారా ప్రజలకు తెలియజేస్తున్న కీలకంశం,ఆయన అన్నట్లుగానే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్నారు.సీఎం జగన్ లేఖారూపంగా తెలుపుతున్న సమాచారం,విద్యాశాఖ,సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి సరైన సదుపాయాలు కల్పిస్తే తామెంతో అద్భుతంగా రాణించగలమని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిరూపిస్తున్నారు. జాతీయ స్థాయిలోనే కాదు. అంతర్జాతీయ స్థాయిలోనూ ఇప్పుడు వీరు తమ ప్రతిభను చాటుతున్నారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. దీంతో అక్కడి సైన్స్ ల్యాబ్స్ నిష్టాతులైన ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిర్వహించే ఇన్‌స్పైర్ పోటీల్లో వారిప్పుడు తమ సత్తా చాటుతున్నారు. 2019 నుంచి 2022 విద్యా సంవత్సరం వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏడుగురు విద్యార్థులు తమ సైన్స్ ప్రతిభతో జపాన్ సకురా పోటీలకు ఎంపిక కాగా, వీరిలో ముగ్గురు జపాన్‌లో పర్యటించి వచ్చారు. మరో నలుగురు వచ్చే మేలో జపాన్ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. నిజానికి 2019కొ ముందు జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో ఉంటే ఇప్పుడు 3వ స్థానానికి చేరుకుంది. గతంలో రెండు మూడేళ్లకు ఒక్కరు ఈ పోటీలకు ఎంపికపడమే గగనంగా ఉండే పరిస్థితి నుంచి ఇప్పుడు ఏటా ముగ్గురు నుంచి నలుగురు ఎంపికవుతుండడం విద్యా ప్రమాణాలు సదుపాయాల పెరుగుదలకు ఉపాధ్యాయుల శిక్షణ కారణమని విద్యావేత్తలు అభినందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థుల్లో 10 మంది గత సెప్టెంబరులో అమెరికా, యూఎన్‌ఓలో ప్రసంగించారు.ఇప్పుడే అదే స్థాయిలో స్పూర్తిదాయకంగా విద్యార్థులు జపాన్‌కు వెళ్లి ఏపీ విద్యా ప్రగతిని చాటుతున్నారు.ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్ (ఇన్‌స్పైర్) పేరుతో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సైన్స్ పోటీలను నిర్వహిస్తోంది. దీనిద్వారా పాఠశాల స్థాయిలోని విద్యార్థులు తమ దైనందిని జీవితంలో చూసిన సమస్యలకు పరిష్కారాలను చూపుతూ నమూనాలను తయారుచేయలి. ఇందుకోసం ఇన్‌స్పైర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుంటే ఆకర్షణీయమైన అంశాలపై ప్రాజెక్టు చేసేందుకు అవకాశం కల్పిస్తుంది. గత నాలుగేళ్లుగా 40 వేల మందికి పైగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రాజెక్టులు నమోదుచేస్తున్నారు. వీటి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు 400 వరకు ఎంపికవుతుండగా, జాతీయ పోటీలకు 40 నుంచి 45 ప్రాజెక్టులు ఎంపికవుతున్నాయి. జాతీయ పోటీల్లో రాష్ట్రం నుంచి ఇంత పెద్దస్థాయిలో విద్యార్థుల ప్రాజెక్టులు ఎంపికవడం ఇప్పుడే జరుగుతోంది.గత ఏడాది గుంటూరు జిల్లా అత్తోట జెడ్పీ స్కూల్ విద్యార్థిని పి కీర్తి వీధుల్లో కూరగాయలు అమ్ముకునే వారికి ఉపయోగపడే వెండర్స్ ఫ్రెండ్లీ సోలార్ కార్ట్‌ను రూపొందించింది. రూ.10 వేల ఖర్చుతో తయారుచేసిన ఈ బండిపై ఆకు కూరలు వారంరోజుల పాటు తాజా ఉంటాయిజ చిత్తూరు జిల్లా ఏఎల్‌పురం జెడ్పీ స్కూల్ విద్యార్థిని కె ప్రయణ దాదాపు 15 రోజులపాటు కూరగాయలు పాడవకుండా ఫ్రెష్‌గా నిల్వచేసుకునే గార్లిక్ బ్యాగ్‌ను రూపొందించింది. వెల్లుల్లి పేస్టును గోనె సంచికి పూసి తయారుచేసిన ఈ సంచిని నిపుణులు పరిశీలించారు.

# ఉత్తరాంధ్రలో విప్లవం మొదలైంది

## పాలకొండ శంఖారావం సభలో యువనేత నారా లోకేష్


మంగళవారం పాతపట్నంలో జరిగిన శంఖారావం సభలో పాల్గొన్న లోకేష్ తదితర నేతలు

**పాలకొండ (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఊపే వేరు. ఉత్తరాంధ్ర అంటేనే విప్లవం. ఆ విప్లవం మొదలైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. మంగళవారం పాలకొండలో జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడిచిన పుణ్యభూమి. ఇలాంటి ప్రాంతానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.ఎన్నికలకు రెండు నెలల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ పేరుతో డ్రామా ఆడుతున్నారు. ఎన్నికలకు కనీసం నాలుగు నెలల ముందు కూడా గ్రూప్ 2 విడుదల చేయలేదు. కేవలం రెండు నెలల ముందు విడుదల చేస్తున్నారు. లక్షలు పెట్టి కోచింగ్‌లు తీసుకుంటే కేవలం 800 గ్రూప్ 2 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. జగన్ మీ బిడ్డనంటూ ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. చంద్రబాబు జైలులో ఉంటే ఆయన చేసిన మంచి పనులు రోజుకొకటి బయటకు వచ్చాయి. జగన్ లోపలుంటే ఆయన చేసిన కుంభకోణాలు బయటకొచ్చాయి. జగన్‌రెడ్డిని తల్లి, చెల్లే నమ్మడం లేదు. జనం ఎలా నమ్మాలి? ఎన్నికల అవసరం తీరాక తల్లి చెల్లిని మెడ పట్టుకుని బయటకు గెంటేశారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, పెన్షన్లు కట్ చేశారు. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు భరోసా కల్పించేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ సూపర్ 6 పథకాలను ప్రకటించారని అన్నారు. యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగం వచ్చే వరకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తాం. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15వేలు ఇస్తాం, ప్రతి రైతుకు అండగా నిలబడేందుకు ఏడాదికి 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా 3 సిలెండర్లు ఇస్తాం. విశాఖ రైల్వే జోన్‌కు భూములు కేటాయించలేదు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి మాట తప్పారు. వంశధార, తోటపల్లి, నాగావళి ప్రాజెక్టులకు ఒక్క తట్ట మట్టి వేయలేదు. 2014లో టీడీపీ గెలవకపోయినా పాలకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. రూ.192 కోట్లతో తోటపల్లి ఆధునీకరణ పనులు చేశాం. 2019లో వైకాపాను గెలిపించారు. కళావతిని రెండుసార్లు గెలిపించారు. మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? అని ప్రశ్నించారు.
**పాతపట్నంలో...:** ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి పందికొక్కుల్లా మెక్కేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మండిపడ్డారు. రెండు మాసాల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని వారు తిన్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాతపట్నం నియోజకవర్గంలో జరిగిన భారీ సభలో ఆయన ప్రసంగించారు. జగన్‌రెడ్డి పనైపోయిందని, ఈ మాట వారి సొంత పార్టీ ఎంపీలే చెబుతున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే వారంలోగా సీపీఎస్ రద్దు చేస్తానని జగన్ మాటిచ్చారని నాలుగేళ్ల పది మాసాలైంది. ఉద్యోగులు కూడా వైసీపీకి బైబై అనేస్తున్నారు. జగన్ అన్నం తినడం మానేసి ఇసుకను తినడమే పనిగా పెట్టుకున్నారని, రోజుకు 3 కోట్లు రూపాయలు, ఏడాదికి రూ.1080 కోట్లు ఐదేళ్లలో 5400 కోట్లు రూపాయలు దోచేస్తున్నారు. మరో రెండు మాసాలు ఓపిక పట్టండి టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చాక ఇసుక ధరలు తగ్గిస్తామని అన్నారు. అన్న క్యాంటీన్లు, ప్రమాదబీమా కట్. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్. 6 లక్షల మందికి పింఛను కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. ఇలా వంద సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. చట్టాలను ఉల్లంఘించిన వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసాం. దీనిపై కేసు కూడా పెట్టారు. మాతాత, మా నాన్నలా మంచి పేరు వస్తుందో లేదో నాకు తెలియదు. చెడ్డ పేరైతే తీసుకురాను. టీడీపీ జనసేన అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు ఆపేస్తారని వలంటీర్ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు ఆపేది లేదు. ఆ తప్పుడు ప్రచారం నమ్మవద్దని తెలిపారు.

# వసంత పంచమి పర్వదినానికి సర్వం సిద్ధం


నృత్యరీతులతో అలరిస్తున్న కళాకారిణులు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పున:నిర్మాణం ఈనెల 14నుండి 18 వరకు నిర్వహించనున్నామని ఆలయ ఇఓ కెఎస్ రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజస్థంబ ప్రతిష్ట, స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 14వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుండి వాస్తు మండప ఆవాహన, వాస్తు హోమము, వాస్తుపర్యగ్నికరణ, క్షేత్రపాలకయోగిని నవగ్రహ సహిత ప్రధాన మండప ఆవాహనలు, అంకురారోహణము, అగ్ని మథనము, నీరాజనం, మంత్రపుష్పము జరుగుతాయన్నారు. 15వ తేదీన శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహవచనము, మంటపపూజలు, మంటపదేవతాహోమాలు, మూలమంత్ర హోమాలు, మధ్యాహ్నం 3 గంటలకు సంభారహోమములు, అంగహోమములు, మంటపపూజలు, నీరాజనం, మంత్రపుష్పం జరుగుతాయన్నారు. 16వ తేదీన శాంతిహోమం, పుణ్యాహవచనం, మంటపహోమాలు, అంగహోమాలు, జలాధివాసం, మధ్యాహ్నం 3గంటలకు అభివాస హోమాలు, మంటపపూజలు, నీరాజనం, మంత్రపుష్పం, 17వ తేదీన శాంతిపాఠము, గణపతిపూజ, పుణ్యాహవచనం, మంటపపూజలు, మంటప హోమాలు అంగహోమము, మధ్యాహ్నం 3 గంటలకు ధాన్యాధివాసము, ఫలాధివాసము, పుష్పాదివాసము, శయ్యాదివాసము, నీరాజనం, మంత్రపుష్పము, 18వ తేదీన శాంతిపాటము, గణపతిపూజలు, కర్మణ పుణ్యాహవాచనము, అధివాసహోమాలు, గర్తన్యాసము, ధాతున్యాసము, బీజన్యాసం, రత్నన్యాసము, ముహుర్త సమయానికి యంత్రస్థాపనము, విగ్రహ ప్రతిష్టాపనము, కళాన్యాసము, కళాహోమములు, పూర్ణాహుతి, అవభృతము, కళ్యాణోత్సవము, ఆశీర్వచనములు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులెల్లరూ పాల్గొనాలన్నారు. ఈనెల 14వ తేదీన శ్రీ పంచమి సందర్భంగా వాగ్దేవి అయిన సరస్వతి దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులను అభయ ప్రధానం చేస్తుందని ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. మూలమూర్తితో ఉత్సవ మూర్తికి కూడా శ్రీ సరస్వతి మాత అలంకారం చేస్తామన్నారు. చిన్నరాజగోపురం వద్ద శ్రీ లక్ష్మిగణపతి స్వామివారి ఆలయం వద్ద శ్రీ పంచమి సందర్భంగా సరస్వతి మంత్ర హననము నిర్వర్తిస్తామని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఇఓ పేర్కొన్నారు. శ్రీ పంచమి రోజున స్కూల్, కాలేజి యూనిఫాంలో వచ్చిన విద్యార్థులకు వారి గుర్తింపు కార్డును చూసి దుర్గమ్మ దర్శనం అర్జున వీధిగుండా అనుమతిస్తామన్నారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సరస్వతి అమ్మవారి రక్షాకంకణధారణ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందజేయబోయే పెన్నులను అందించే దాతలు 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆలయ కార్యాలయం నందు సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు విద్యార్థులకు సులభంగా దర్శనమయ్యేలా చేసిన ఏర్పాట్లపై పశ్చిమ ఏసిపి మురళీకృష్ణారెడ్డి, ఆలయ కార్యనిర్వహక ఇంజనీర్ కెవిఎస్ఆర్ కోటేశ్వరరావు, సిఐ ద్వారంపూడి దుర్గాశేఖర్‌రెడ్డి తో కలిసి ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు మంగళవారం సమీక్షించారు.

# వైఎస్సార్సీ అభ్యర్థుల మరో జాబితా ఖరారుకు సీఎం జగన్ కసరత్తు

## సిఎం జగన్ కార్యాలయానికి రండన్న కబురుతో కదిలివచ్చిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు

**విజయవాడ,ఫిబ్రవరి13 ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అధికార పార్టీ ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీలు(అభ్యర్థులు) మార్పు,చేర్పులపై తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు.పార్టీకి అత్యంత విదేయులుగా ఉన్న ఎంఎల్ఏలు,మంత్రులు నియోజకవర్గంలో జనసేన- టీడీపీ కూటమి బలీయమైన ఎన్ఆర్ఐ అభ్యర్థులను బరిలో దించుతుందనే అంశంపై సీఎం జగన్ కీలకంగా దృష్టి పెట్టారు.తాను ఎప్పటికే మార్పులు చేర్పులుతో టిక్కెట్లు కేటాయించిన మంత్రులు,మంత్రి వర్గ విస్తరణ తరువాతకు పార్టీకి అత్యంత విదేయుడిగా ఉన్న కొడాలి వెంకటేశ్వరరావు(నాని),గత ఎన్నికలో 800 ఓట్ల తేడా టీడీపీ అభ్యర్థిగా గెలుపొందిన వల్లభనేని వంశీ ప్రస్తుతం వైకాంగ్రెస్‌లోనే ఉన్నారు.కొడాలి నాని,వంశీ వైకాంగ్రెస్ టీడీపీ విమర్శలు దీటుగా కౌంటర్ ఇచ్చే పరిస్థితుల్లో ఉన్నారు.ఈ ఇద్దరి నాయకులను టీడీపీ మీడియా వ్యక్తిగతంశాలపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేయడంతో దాంతో టీడీపీపై తీవ్ర ఘర్షణ వైఖరిని నాలుగేళ్ళ పూర్వకంగా కొనసాగిస్తున్నారు.ఈ నాయకులు ఇప్పటి అవకాశం చిక్కితే చంద్రబాబుపై తీవ్ర పదజాలంతో తెగబడుతుంటారు,ఒక దశలో వీరికి ఒక సామాజికవర్గపరంగా హెచ్చరికలు చేసారు.చంద్రబాబు అనుచరణ గణం తమ వ్యక్తిత్వాన్ని తొలుత హననం చేసిన తరువాతనే తాము అదే స్థాయిలోనే స్పందిస్తామని కొడాలి నాని స్పష్టం చేసారు.ఈ క్రమంలో వంశీ ప్రాతినిధ్యం వహిస్తున్న గన్నవరం, నాని ప్రాతినిధ్యం వహిస్తున్న గుడివాడలో ఎన్ఆర్ఐలను పోటీలోకి దించుకుతుంది.వారి దీటుగా నాని,వంశీ పోటీకి సిద్ధంగా ఉన్నారు.సీఎం జగన్ వారినికి ఈ రెండు నియోజకవర్గాలో అనుకూల, ప్రతికూలతపై ఆరా తీసారంటున్నారు.అంతే విజయం తిరిగి వారిదేనని,ఈ విషయంలో ప్రజాభిప్రాయం ద్వారా సీఎం జగన్ సమాచారం నాని,వంశీకి తెలిపినట్లు ప్రచారం జరుగుతుంది.ఇక వైకాంగ్రెస్‌లో పలు లోక్‌సభ.అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు మార్పు ప్రక్రియ సోమవారం కొనసాగింది.మార్పులు చేర్పులు చేయనున్న నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యేలకు తాడేపల్లి నుంచి పిలుపు వచ్చింది.పలువురు ఎంఎల్ఏలకు సీఎం జగన్ ముందస్తుగా సమాచారం ఇవ్వడంతో పాటు,వారితో అత్యంత బుజ్జగింపు వైఖరితో మాట్లాడాంటున్నారు. ఇప్పటికే 6 జాబితాలు ప్రకటించి 31 మంది సిట్టింగన ఎమ్మెల్యేలు,8మంది ఎంపీలపై వేటు వేసిన ముఖ్యమంత్రి జగన్ మరి కొంతమందిపై వేటు వేసేందుకు సిద్ధమవుతున్నారు.,కర్నూలు సిట్టింగ్ ఎంఎల్ఏను హఫీజ్‌ఖాన్ మార్చి మాజీ ఎంఎల్ఏ అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్నారు.కనిగిరి ఎమ్మెల్యే స్థానంలో వేరొకరిని ఇటీవల సీఎం జగన్ మార్చారు.అయితే ఆయన తనకు మరోచోటులో సీటింగ్ కేటాయించాలన్నారు.మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి తనకుమారుడికి ఒంగోలు ఎంపీ టిక్కెట్టు ఇవ్వాలని,తాను సూచించిన వారికి ఎంఎల్ఏ ఇవ్వాలనే ప్రచారం జరుగుతుందని,అయితే ఈ అంశాన్ని ఆయన ఖండిస్తున్నారు.తాను సీఎం జగన్‌తో ఉంటానని,పార్టీ నిర్ణయాలు ప్రశ్నించనంటున్నారు.కొండెపి అభ్యర్థిగా ఆదిమూలపు సురేష్‌ను సీఎం జగన్ నిలపడంతో కొంత ఇబ్బంది పడ్డా,ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తానని బాలినేని అంటున్నారు.ఎర్రగొండ బాలెం,సంతనూతలపాడు నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించుకుని తీసుకుని వస్తానని బాలినేని అంటున్నట్లు సమాచారం.తాను అధిష్టానాన్ని విమర్శించినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నవి నిజాలు కాదని బాలినేని స్పష్టం చేస్తున్నారు.మొత్తమ్మీద వైకాంగ్రెస్ టిక్కెట్లు రాని వారిని సీఎం జగన్ బుజ్జగిస్తున్నారు.

# విశాఖ వచ్చేదాకా హైదరాబాద్ రాజధానిగా ఉండాలి: మీడియాతో వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధికారంలోకి వచ్చాక విశాఖను పరిపాలన రాజధానిగా అనుకున్నాం.కానీ దానిపై న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.విశాఖ రాజధానిపై వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి మంగళవారం మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ,సామాజిక మాధ్యమాలు ట్రోల్స్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు.విశాఖ రాజధానిగా వచ్చేంత వరకు ఏపీకి కూడా హైదరాబాద్ రాజధానిగా కొనసాగితే బాగుంటుందని అన్నారు.గత ప్రభుత్వంకూడా అమరావతిలో తాత్కాలిక రాజధానినే నిర్మించారని,రాజధాని నిర్మించే స్తోమత ప్రసుత్తం ఏపీలో లేదని అన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక విశాఖను పరిపాలన రాజధానిగా అనుకున్నాం.కానీ,దాని పై న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.న్యాయపరమైన చిక్కులు ఎప్పుడు వీడుతాయో తెలియదు..ఎన్నికల తర్వాత జగన్ మోహన్ రెడ్డి దానిపై వివరణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.విశాఖ రాజధాని అయ్యేంత వరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగాలని నా భావన అని సుబ్బారెడ్డి అన్నారు. ఎన్నికల ముందు నుంచే విశాఖపట్టణం రాజధానిగా పాలన చెయ్యడానికి సిద్దం ఉన్నాం..కానీ,ఇక్కడ ఉద్యోగులు గురించి ఆలోచించాలి.ఈరోజుకీ హైదరాబాద్ నుంచే ఉద్యోగులు వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు.మనకంటూ ఓ రాజధాని లేదు..విశాఖ రాజధానిగా న్యాయపరమైన చిక్కులు లేకుండా పరిపాలన సాగించే వరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.గత ప్రభ్వుతం వైఫల్యం కారణంగా రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని విమర్శించారు.ఒక్కరోజులో విశాఖను రాజధానిగా తరలించలేము...సీఎం ఒక 《డే ఉంటే సరిపోదు..దానికి సంబంధించి సీఎంతో పాటు ఉద్యోగులు,అధికారులు రావాలి.వారికి సౌకర్యాలు కల్పించాలి.అందుకే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ లో ఉండాలని కోరుతున్నాము.మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే..వచ్చే చట్టసభల్లో దీనిపై పోరాటం చేస్తామని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.విశాఖను మజిలీ పరిపాలనా రాజధానిగా చేయాలనే ఏపీ ప్రభుత్వ ఆలోచనలకు తరచు న్యాయస్థాన పరంగా ఇబ్బందులు ప్రత్యార్ధి వర్గాల నుంచి ప్రభుత్వానికి ఎదురవుతున్నాయి.అమరావతి అభివృద్ధిలో ఆ ప్రాంగంలో కార్పోరేషన్,మున్సిపాలిటీ ఏర్పాటును రైతులు వ్యతిరేకిస్తున్నారు.అంతేకాకుండా అక్కడ ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ళపట్టాలు ఇస్తున్నాయి.న్యాయస్థానం పరంగా ఇబ్బందులు ఎదురయ్యాయి.

# ఇక 'బిసి బంధు' బంద్!

## దరఖాస్తు చేసుకున్న 3.60 లక్షల మంది ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 'బిసి బంధు' పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం పక్కన పెట్టింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రాధాన్యతల్లో మార్పులు చేస్తోంది. ఇందులో భాగంగా బిసి బంధు పథకాన్ని ప్రక్షాళన చేసి కొనసాగించాలా లేక దీన్ని రద్దుచేసి, ఆ స్థానంలో మరో కొత్త పథకం తేవాలా అనే విషయమై పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. దీంతో పథకం కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న 3.60 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులకు నిరాశే ఎదురైంది. బిసి వర్గాల్లోని కుల, చేతి వృత్తిదారులకు యంత్ర పరికరాలు, ముడిసరుకుల కొనుగోలు నిమిత్తం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల వరకూ ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఈ బిసి బంధు పథకాన్ని అసెంబ్లీ ఎన్నికలకు ముందు అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా 5,28,862 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో బిసి ఎ నుండి 2,66,000 దరఖాస్తులు, బిసి బి నుండి 1,85,136 దరఖాస్తులు, బిసి డి నుండి 65,310 దరఖాస్తులు, ఎంబిసిల నుండి 12,415 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల పరిశీలన తదుపరి 4.13 లక్షల మందికి బిసి బంధు పథకానికి అర్హులుగా అధికారులు లెక్క తేల్చారు. అర్హులైన వీరందరికీ ప్రతీ నెల 15వ తేదీన ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడంతోపాటు, ఈ పథకాన్ని నిరంతరం కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి విడత గత యేడాది జూలై 15న ఈ పథకాన్ని ప్రారంభించింది. ఎన్నికల ముందు వరకూ దాదాపు 40 వేల మందికి ఆర్థిక సహాయం అందించింది. ఇంకా 3.60 లక్షల మంది అర్హులకు ఈ పథకం కింద ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాల్సి ఉంది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని పెండింగ్‌లో పెట్టడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నేడు హైదరాబాద్‌లో పోలీసు కొలువుల జాతర

**15వేల మందికి నియామకపత్రాలు అందజేత**

**ఉదయం గం.10-30 నుంచి**

**రాత్రి గం. 9-00 వరకు ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బి స్టేడియంలో బుధవారం నాడు పోలీసు కొలువులకు ఎంపికైన 15 వేల మందికి పైగా అభ్యర్థులకు సిఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో ఉదయం పదిన్నర గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. 1. పబ్లిక్ గార్డెన్స్ నుంచి బిజెఆర్ విగ్రహం చౌరస్తా వరకు వచ్చే వాహనాలను నాంపల్లి వైపు మళ్లిస్తారు. 2. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ఏఆర్ పెట్రోల్ బంక్ మీదుగా పబ్లిక్ గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను నేరుగా బిజెఆర్ చౌరస్తా మీదుగా గన్‌ఫౌండ్రివైపు మళ్లిస్తారు. 3. సుజాత హై స్కూల్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ వైపు వచ్చే వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు. ఈ వాహనాలను సుజాత స్కూల్ జంక్షన్ నుంచి నాంపల్లి వై పు మళ్లిస్తారు. పంజాగుట్ట, ఖైరతాబాద్ చౌరస్తా, సోమాజిగూడ అవకాశాలున్నాయి.

# అగ్రి కార్పొరేషన్ల ఎండిలకు ఉద్వాసన?

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా పరమైన వాటిల్లో మార్పులపై ఇప్పటికే దృష్టి సారించింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ కార్పొరేషన్లకు ప్రస్తుతం మేనేజింగ్ డైరక్టర్లుగా ఉన్న వారికి పదవీ గండం పొంచి ఉన్నట్లు తెలియవచ్చింది. వారితో పాటు సంబంధిత కార్పొరేషన్లకు జనరల్ మేనేజర్లను కూడా బదిలీ చేసే ఆలోచనలో రేవంతరెడ్డి సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. వ్యవసాయ శాఖలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), ఆయిల్ ఫెడ్, ఆగ్రోస్, విత్తనాభివృద్ధి సంస్థ, హాకా, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్లు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తర్వాత కూడా వీటిల్లో కొన్నింటికి ఐఎఎస్‌లు ఎండీలుగా ఉన్నారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో మాత్రం ఐఎఎస్‌లు కాని వారిని వివిధ కార్పొరేషన్లకు ఎండీలుగా నియమించి వారినే కొనసాగించింది. గత ప్రభుత్వ హాయంలో మార్క్‌ఫెడ్‌కు సత్యనారాయణరెడ్డిని ఎండీగా నియమించింది. అలాగే వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఎండీగా జితేందర్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా కేశవులు, ఆగ్రోస్ ఎండీగా రాములు, హాకా, ఆయిల్ ఫెడ్‌కు ఎండీగా సురేందర్ ఉన్నారు. తాజాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతో ప్రస్తుతం వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్పొరేషన్లలో ఎండీలుగా పని చేస్తున్న వారి గురించి సమాచారాన్ని సేకరిస్తోంది.

# నల్లా చట్టాలపై 16న నిరసనలు

## కాంగ్రెస్ సీనియర్ నేతలు జగ్గారెడ్డి, కోదండరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశంలో మోడి ప్రభుత్వం తెచ్చి నల్ల చట్టాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదిన ఇందిరాపార్కు వద్ద నిరసన తెలుపాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మంగళవారం గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ నల్ల చట్టాలను తెచ్చి రైతులను మోసం మోడి మోసం చేశారన్నారు. రైతుల ఆందోళనతో వెనక్కి తీసుకుంటున్నామని అన్నారు.

## రోహన్ బోపన్నకు రూ.50 లక్షల క్యాష్‌ప్రైజ్!

**బెంగళూరు:** ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్ టైటిల్ గెలిచిన రోహన్ బోప్పన్నకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భారీ నగదు నజరానాప్రకటించారు. రూ.50 లక్షలరూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసీస్ ఓపెన్ టైటిల్ గెలిచిన ఆతనికి సిద్ధరామయ్య శుభాకాంక్షలు తెలిపారు. బోపన్ననను తన కుటుంబసభ్యుల మధ్యే తస్కరించారు. ఐటిశాఖమంత్రి ప్రియాంకఖర్గే, మంత్రి శివరాజ్ తంగద్గి కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మెన్స్ డబుల్స్ కేటగిరీలో గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన మూడో ఇండియన్‌గా బోపన్న నిలిచాడు. గతంలో భారత టెన్నిస్ ఆటగాళ్లలో లియాండర్‌పేస్, మహేష్‌భూపతిలు మాత్రమే మెన్స్‌డబుల్స్‌లో టైటిల్స్ గెలిచారు. ఇకమహిళల కేటగిరీలో సానియా మార్జ డబుల్స్ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. బెఓపన్న తన కెరీర్‌లో రెండుగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌లనుకైవసంచేసుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌కూడా గెలిచాడు.





## గాంధీనగర్ లోక్‌సభ ప్రీమియర్‌లీగ్ షురూ!

**అహ్మదాబాద్:** గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్ ప్రారంభోత్సవ వేడుకల్లో కేంద్ర మంతి అమిత్‌షాతోకలిసి హార్ధిక్ పాండ్యా పాల్గొన్నాడు. ప్రధానిమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా పార్లమెంటేరియన్ స్పోర్ట్స్ కాంపిటీషన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా గాంధీనగర్ లోక్‌సభప్రీమియర్‌లీగ్‌నుప్రారంభించారు. మొత్తం ఏడు అసెంబ్లీసెగ్మెంట్లకు చెందిన జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. గుజరాత్‌ప్రభుత్వం పర్యవేక్షణలో జరుగుతున్న ఈమెగా టోర్నీకి హార్ధిక్ పాండ్యా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి అమిత్‌షా, బిసిసిఐ కార్యదర్శి జైషాతో కలిసి టోర్నీనిప్రారంభించారు. వన్డే ప్రపంచకప్‌లో చీలమండ గాయంతో భారత జట్టుకు దూరం అయిన హార్ధిక్ పాండ్యా మైదానంలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రమిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌నుంచి క్యాష్‌ట్రేడింగ్ ద్వారా ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన హార్ధిక్ పాండ్యాకు జట్టు సారథ్య బాధ్యతలుకూడా దక్కాయి. రోహిత్‌ను కాదని పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపైట్రోలింగ్‌కూడా నడిచింది. ఈక్రమంలో దేశంలోనే పవర్‌ఫుల్‌మ్యాన్ అయిన అమిత్‌షాతోకనిపించడంతో నెటిజన్లు షాక్ అయి పాండ్యాకూడా భారతక్రికెట్‌లో పవర్‌ఫుల్ మ్యాన్ అయ్యాడని చెపుతున్నారు.

## బిసిసిఐ ఆదేశాలతో ఇషాన్ రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** మానసిక అలటతో క్రికెట్‌కు దూరం అయిన ఇషాన్‌కిషన్ తిరిగి బరిలోకి దిగుతున్నాడు. ముంబయిలో జరగనున్న డీవై పాటిల్ టోర్నమెంట్‌లో ఇషాన్ పాల్గొంటున్నట్లు సమాచారం. బిసిసిఐ ఆదేశాలతోనే ఆతడు రీఎంట్రీ ఇస్తున్నాడు. సెంట్రల్ కాంటాక్టు పొందిన ఆటగాళ్లకు బిసిసిఐ కీలక ఆదేశాలు జారీచేస్తూ దేశవాళీ టోర్నీలో ఆటగాళ్లంతా తప్పక పాల్గొనాలని ఆదేశించింది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతూ ఎన్‌సిఎలో శిక్షణ పొందుతున్నవారికిమాత్రమేమినహాయింపునిచ్చింది. మిగిలిన వారంతాకూడా విధిగా ఆడాలనిసూచించింది. దీనివల్లనే ఇషాన్‌కిషన్ డివై పాటిల్ టోర్నీలో ఆడుతున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా పర్యటనమధ్యలోనే ఇషాన్ జట్టుకు దూరం అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ టి20 సిరీస్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు కూడా కిషన్ ఎంపిక కాలేదు. టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్ వివరణకూడా ఇచ్చాడు. మానసిక సమస్యల కారణంగా దూరం అయిన ఇషాన్ తిరిగి జట్టులోకి రావాలంటే పోటీ క్రికెట్ ఆడిరావాలనే సూచించాడు. దీనితో రంజీట్రోఫీలో జార్ఖండ్ తరపున కిషన్ బరిలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఆసక్తిచూపలేదు. ప్రస్తుతం కిషన్ బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులోగ్రేడ్‌సీలో ఉన్నాడు. ఏడాదికి కోటి వేతనం అందుకుంటున్నాడు. మరోవైపు ఇషాన్‌కిషన్ జట్టుకు దూరం కావడంతో ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌కు కెఎస్‌భరత్, ధ్రువ్‌జురైల్‌చోటు సాధించారు. తుదిజట్టులో అవకాశాలు అందుకుంటున్న భరత్‌పరుగులపరంగా నిరాశపరుస్తున్నాడు.



## విండీస్ షెమార్‌కు ఐసిసి ప్రతిష్టాత్మక అవార్డు

**పెర్త్:** రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపైనే ఆదేశ జట్టును ఓడించడం వెనుక కీలక పాత్ర పోషించిన వెస్టిండీస్ యువ క్రికెటర్ షెమర్‌జోసెఫ్‌కు ఐసిసిప్రతిష్టాత్మక అవార్డు ఇచినచంది. గబ్బా వేదికగా గతనెలలో ఆసీస్‌తోజరిగిన టెస్టులో షెమర్ రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీయడమే కాకుండా టెస్టుల్లో అంచనాలకు మించి రాణించాడు. గతనెలలోషెమార్‌జోసెఫ్‌ప్రదర్శనలకుగాను ఆతడు జనవరి నెలకు ఐసిసిప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు.

ఇంగ్లండ్‌స్టార్ బానయటర్ ఓలిపోప్, ఆసీస్ పేస్‌బౌలర్‌జోష్‌హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి జోసెఫ్ ఈ అవార్డు సొంతంచేసుకోవడం విశేషం. జనవరినెలలో సిడ్నీ వేదికగా జరిగిన తొలిటెస్టులో విండీస్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన జోసెఫ్ టెస్టుల్లో తొలి వికెట్‌ప్రఖ్యాత బ్యాటర్ స్టీవ్‌స్మిత్‌ది సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు తీయడమేకాక 51 పరుగులుచేసాడు. ఇక గబ్బాలో అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు బ్యాటింగ్‌చేస్తుండగా మిచెల్‌స్టార్క్‌వేసిన బంతి ఆతడి కాలికి బలంగా తాకింది. గాయం వేధిస్తున్నా మరుసటిబౌలింగ్‌కు వచ్చిన షెమార్ ఆసీస్‌ను వణికించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లుపడేసి విండీస్‌కు సంచలన విజయం అందించాడు.




## పోరాడి మూడోమ్యాచ్ గెలిచిన విండీస్

### అయినా ఆసీస్‌దే మూడు టి20ల సిరీస్



**పెర్త్(ఆస్ట్రేలియా):** ఆసీస్ పర్యటనను విండీస్ ఘనవిజయంతో ముగించింది. గబ్బాటెస్టులో విజయం తర్వాత ఆజట్టుకు ఈ టూర్‌లో సెకండ్ విక్టరీ. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లోభాగంగాపెర్త్‌వేదికగా ముగిసిన చివరిమ్యాచ్‌లో కరీబియన్ వీరులు విజయం సాధించారు. మొదట బ్యాటింగ్‌చేసి నిర్ణీత 20 ఓవర్లలో 220 పరుగుల భారీ స్కోరుచేసిన విండీస్ తర్వాత ఆసీస్‌ను కట్టడిచేసింది. లక్ష్యఛేదనలో ఆసీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 183 పరుగులవద్దనే ఆగిపోయింది దీనితో విండీస్ 37 పరుగులతేడాతో ఈమ్యాచ్ గెలిచింది. ఈ మ్యాచ్ ఓడినా తొలి రెండుమ్యాచ్‌లు గెలిచిన ఆసీస్2-1 తేడాతో సీరీస్‌ను సొంతంచేసుకుంది. మొదట బానయటింగ్‌చేసిన విండీస్ టాపార్డర్ వైఫల్యంతో 8.4 ఓవర్లలో 79 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఆక్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన షెర్ఫేన్ రూతర్‌ఫర్డ్ 40 బంతుల్లో ఐదు బౌండరీలు, ఐదు సిక్సుల సాయంతో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక విండీస్ విధ్వంసక వీరుడు ఆంద్రీ రసెల్, 29 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఏడు భారీ సిక్సర్లసాయంతో 71 పరుగులుచేసాడు. రెసల్, రూథర్‌ఫర్డ్‌లు ఆరోవికెట్‌కు 139 పరుగులుజోడించారు. ఆ తర్వాతఛేదనలో ఆసీస్‌కూడా దంచికొట్టింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 17, డేవిడ్ వార్నర్ 81 పరుగులుచేసాడు. జట్టు స్కోరుబోర్డు పరుగులుతీసింది. మార్ష్‌త్వరగా ఔట్ అయినా వార్నర్ మాత్రంర ఎచ్చిపోయి ఆడాడు. రెండో వికెట్‌కు ఆరోన్ హార్డీ16 పరుగులతో కలిసి 46 పరుగులజోడించాడు. 25 బంతుల్లోనే అర్ధసెంచరీపూర్తిచేసాడు. వేగంగా ఆడేక్రమంలో వార్నర్, రోస్టర్‌చేజ్ వేసిన 14వ ఓవర్‌లో తొలి బంతికి రెసల్‌కు క్యాచౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో జోష్ ఇంగ్లీస్‌కూడా నరకేజువీడాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఈసారి 12పరుగులేచేసాడు. చివరిలో టిమ్ డేవిడ్ 41చేసి పోరాడినాత విండీస్ విజయాన్ని అడ్డుకోలేకపోయింది.

## వృద్ధతరం క్రికెటర్ దత్తాజీరావ్‌గైక్వాడ్ కన్నుమూత

**బరోడా:** భారత్‌లోని అత్యంత వృద్ధతరం టెస్టుక్రికెటర్, మాజీ కెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్ వృద్ధాప్యసం బంధిత వ్యాధులతో మంగళవారంమరణించారు. గత 12రోజులుగా బరోడా ఆసుపత్రిలోని ఐసియులో ప్రాణాలతోపోరాడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. గైక్వాడ్ 1952నుంచి 1961 వరకూ టీమిండియా తరపున 11 టెస్టులు ఆడారు. 1959 ఇంగ్లండ్‌పర్యటనలో జట్టుకు నాయకత్వం వహాఇంచారు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో అరంగేట్రంచేసిన ఆయన 19061లో చెన్నైలో పాకిస్థాన్‌పై చివరిమ్యాచ్ ఆడారు. 18.42 సగటుతో 350 పరుగులుచేసారు. రంజీల్లో దత్తాజీరావు బరోడా తరపున ప్రాతినిథ్యం వహించారు. 1947నుంచి 1961వరకూ ఆడారు. 36.40 సగటుతో 5788 పరుగులుచేసారు. వీటిలో 17 సెంచరీలున్నాయి. భారత దేశపు అత్యంత వృద్ధతరం క్రికెటర్‌గా దత్తాజీరావు గైక్వాడ్ నిలిచారు. ఆయనకుమారుడు అన్షుమన్ గైక్వాడ్‌కూడా టీమిండియా మాజీక్రికెటరే.






## వాణిజ్యం

## బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్ సూచీల మద్దతు

### స్వల్ప లాభాలతోనే సరిపెట్టిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ ఈక్విటీ సూచీలు స్వల్ప లాభాలతో ముగిసాయి. నిఫ్టీ 21,700 మార్కు ఎగువన ముగిసింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్‌కేర్ స్టాక్స్ కొంతమేర ముందుకు వెళితే మెటల్, మీడియా షేర్లు కొంత సవరణకు గుర య్యాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 482.70 పాయింట్లు పెరిగి 71,555.19 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 127.20 పాయింట్లుపెరిగి 21,743.25 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీలు 0.61శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచి 0.18శాతం దిగువన ముగి సాయి. మార్కెట్లపరంగాచూస్తే బిఎస్ఇలో 1727 స్టాక్స్ పెరిగితే 2124 షేర్లు దిగజారాయి. 91కంపెనీల షేర్లు స్థిరంగా నిలిచాయి. ఎన్ఎస్ఇ ఇండియా విక్స్ సూచి 1.58శాతం దిగజారాయి. 15.81 పాయింట్ల వద్ద నిలిచింది. భారత రిటైల్‌ద్రవ్యోల్బణం 5.10శాతంగా జనవరిలో నిలిచింది. అలాగే అంతకుముందు నెలలోచూస్తే 5.69శాతంగా నిలిచింది. ఇక భారత్ ఫ్యాక్టరీ ఉత్పత్తిసూచి కూడా డిసెంబరులో 3.8 శాతం పెరిగింది. నవంబరు నెలకు ఐఐపి సూచి చూస్తే 2.4శాతంగాఉంది. అంతకు ముందు యేడాది క్రితం చూస్తే ఉత్పత్తిసూచి 5.1 శాతంగా నిలిచింది. ఎంటరో హెల్త్‌కేర్ 1,08,50,345 షేర్లకు ఐపిఒకు అనుమతి లభించింది. స్టాక్ ఎక్ఛేంజి గణాంకా లను చూస్తే 1.52 రెట్లుపెరిగాయి. శుక్రవారం ప్రారంభించిన బిడ్ మంగళవారంతో ముగిసింది. ఐపిఒ ప్రైస్ 1195నుంచి 1258గా నిర్ణయిస్తే ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యాయి. విభార్‌స్టీల్ ట్యూబ్స్ కూడా 7,24,33,251 వాటాలకు ఐపిఒ బిడ్డింగ్ వేస్తే ఇష్యూ 20.16 రెట్లు ఎక్కువ కొనుగోళ్లు చేసారు. ఇష్యూ 141 నుంచి 151రూపాయలు మధ్యలో నడుస్తోంది. కంపెనీ ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. నిఫ్టీమెటల్‌సూచి 2.07శాతం క్షీణించింది. 7737.85 వద్ద నిలిచింది. ఈ సూచి నాలుగుట్రేడింగ్‌లలో 6.51శాతంగా ఉంది. హిందాల్కో 12.53శాతం క్షీణిస్తే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 3.71శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.27శాతం చొప్పున క్షీణించాయి. అలాగే నేషనల్ అల్యూమినియం కంపెనీ 1.05శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.98శాతం, ఎన్ఎండిసి 0.98శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 0.24శాతం హిందుస్థాన్ జింక్ 0.1శాతం చొప్పున క్షీణించాయి. నిర్వహణ వ్యయాలు అంచనాల కు మించి పెరిగాయన్న సమాచారంతో హిందాల్కో ఇండస్ట్రీస్ 12.53 శాతం దిగజారాయి. ఆదిత్యబిర్లా గ్రూప్ కంపెనీ నికరలాభాలు 71.14శాతం పెరిగి 2331కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదేకాలంలో 13.62 కోట్లుగా ఉన్న కంపెనీ లాభాలు మూడో త్రైమాసికంలో మంచి వృద్ధిని సాధించాయి. కంపెనీ అల్యూమినియమ్, కాపర్ బిజినెస్‌లలో భారీ వృద్ధి కారణంగానే లాభాలు పెరిగాయి. రాబడులు మాత్రం 0.64శాతం క్షీణించి 52.808 కోట్లకు చేరాయి. ఇక స్టీల్ అథారిటీ నికరలాభాలు కూడా 28.50శాతం క్షీణించి 331.40 కోట్లకు చేరాయి. ఇక ప్రపంచ మార్కెట్లపరంగా చూస్తే యూరోపియన్ స్టాక్స్ ఆసియా షేర్లకంటే దిగజారాయి. ఆసియా కంపెనీ షేర్లు మంగళవారం కొంత మేర పెరిగాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలే ఇందుకు కీలకంగా నిలిచాయి. ఫెడ్‌రిజర్వు రేట్ల వివరాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. అమెరికా స్టాక్ మార్కెట్లసూచీలు మిశ్రమంగా ముగిసాయి.



## తొలి భారత కంపెనీగా రిలయన్స్ రికార్డు

**ముంబై, ఫిబ్రవరి 13:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. మార్కెట్ విలువపరంగా తొలిసారి రూ.20 లక్షల కోట్లను అధిగమించింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కంపెనీ షేర్లు దాదాపు 14శాతం మేర రాణించడంతో ఈ ఘనత రిలయన్స్ సొంతమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సోమవారం రూ.2,904 వద్ద ముగిసింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 1.8 శాతం మేర లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయింది. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26శాతం లాభంతో రూ.2,941 వద్ద స్టాక్ ట్రేడవుతోంది. మార్కెట్ విలువపరంగా రూ.15 లక్షల కోట్లతో టిసిఎస్ రెండో స్థానంలో ఉంది. హెచ్‌డిఎఫ్‌సి రూ.10.5 లక్షల కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫోసిస్ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా కొనసాగుతున్నాయి. చమురు నుంచి టెలికం రంగం వరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వివిధ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2005లో ఈ కంపెనీ తొలిసారి రూ.లక్ష కోట్ల మైలురాయిని అందుకుంది. 2007 ఏప్రిల్‌లో రూ.2 లక్షల కోట్లు, అదే యేడాది సెప్టెంబర్‌లో రూ.3 లక్షల కోట్లు, 2017 జులై నాటికి రూ.5 లక్షల కోట్ల మార్కును అందుకుంది. 2019 నవంబర్‌లో తొలిసారి రూ.10 లక్షల కోట్ల విలువను చేరుకున్న రిలయన్స్, 2021 సెప్టెంబర్ నాటికి ఆ విలువ రూ.15 లక్షల కోట్లు దాటింది. కేవలం 600 రోజుల్లో రూ.5 లక్షల కోట్లు విలువ కూడదీసుకుని తాజాగా కొత్త మైలురాయిని చేరుకుంది. ఈ యేడాది జనవరి 29న కంపెనీ మార్కెట్ విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది.





## జెఎస్‌డబ్ల్యూస్టీల్‌తో జపాన్ కంపెనీ టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 13:** భారత్‌లో ప్రముఖ స్టీల్ తయారీ కంపెనీ జెఎస్‌డబ్ల్యూ, జపాన్‌కు చెందిన జెఫ్‌సి స్టీల్ కార్పొరేషన్‌తో కలిసి సంయుక్తంగా దేశంలో పెట్టుబడి పెట్టనుంది. ఈ రెండు కంపెనీలు 50:50 ప్రాతిపదికన జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసి, కర్ణాటకలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఈ పెట్టుబడి విలువ రూ.5,500కోట్లు. ఈ కొత్త ప్రాజెక్టు పేరు 'జెఎస్‌డబ్ల్యూ జెఎఫ్ఇ ఎలక్ట్రికల్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్'. బళ్లారిలో ఇది ఏర్పాటవుతుంది. దీనిలో ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 2017 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారత్‌లో పెరుగుతున్న గ్రెయిన్ ఓరియెంటెడ్ ఎలక్ట్రికల్ స్టీల్ డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. దీనిలో ప్రధానంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, చిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉంటాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను జనవరిలో విడుదల చేసింది. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నికర లాభం 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.2,450 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.474 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది ఐదురెట్లుపెరిగింది. త్రైమాసిక ఆదాయం సంవత్సరానికి రూ.39,322కోట్ల నుంచి రూ.42,134 కోట్లకు పెరిగింది.

## వివిధ మోడళ్ల టాటా ఈవీల ధరలు తగ్గింపు..

**ముంబై, ఫిబ్రవరి 13:** టాటామోటార్స్ కంపెనీ నుంచి విడుదలవుతున్న వివిధ మోడళ్ల ధరలను తగ్గించింది. నెక్సాన్, టియాగో ఈవీల ధరలను సుమారు 1.2 లక్షల వరకూ తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. బ్యాటరీల ధరలు తగ్గించడంతో ఆ తగ్గింపును కస్టమర్లకు అందిస్తున్నట్లు తెలిపింది. నెక్సాన్ ఈవీ 14.49 లక్షలుగా ఉంటే టియాగో ఈవీ 7.9 లక్షల నుంచి ప్రారంభం అవుతోంది. నెక్సాన్ ధరలు 1.2 లక్షలు, టియాగోకు 70వేలు ధరలు తగ్గించింది. ఇటీవలే విడుదల చేసిన పుంచ్ ఈవీ ధరలు మాత్రం యధాతథంగా ఉన్నాయి. కంపెనీ వినియోగించే బ్యాటరీ ధరలే ఎక్కువ ఉన్నాయి. ఇటీవలే వీటి ధరలు తగ్గించడంతో ఇతర కంపెనీలు కూడా టాటా దారిలోకి వస్తాయని అంచనా. భారత్‌లోని 70శాతం ఈవీ మార్కెట్‌లో బ్యాటరీలదే ఎక్కువ. కంపెనీ అంతకుముందు ఎంజి కోమెట్ ధరలను 90 వేల నుంచి 1.4 లక్షల వరకూ తగ్గించింది. ఎంజి కోమెట్ హ్యాచ్‌బ్యాక్ ఎలక్ట్రిక్ కారు ఇపుడు 6.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. మహీంద్రా ఎక్స్‌యువి నెక్సాన్‌కు పోటీగా ఉన్న ఎంఅండ్‌ఎం ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ మోడల్‌కు కొంతమేర ఫేస్‌లిఫ్ట్ ఇస్తోంది. టాటామోటార్స్ జనవరిలో నెక్సాన్ ఈవీ ధరలను 85 వేల రూపాయల వరకూ తగ్గించింది. దీనితో కస్టమర్లు ఎక్కువగా నెక్సాన్ ఈవీ కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ అధినేత వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కేలండర్ సంవత్సరంలో ఈవీ సెగ్మెంట్ 90శాతం వరకూ పెరుగుతుందని, ప్యాసింజర్ వాహనాల రంగం 8శాతం వృద్ధిని సాధిస్తుంటే ఈవీ రంగంలో 90శాతం వృద్ధి కనిపిస్తున్నట్లు వెల్లడి అయింది. 2024 కేలండర్ సంవత్సరంలో ఈవీ విక్రయాలు 100శాతం వరకూ వార్షిక వృద్ధితో ఉంటాయని అంచనా వేసారు.





## బిట్‌కాయిన్ @ 50వేల డాలర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ క్రిప్టోకరెన్సీ బిట్ కాయిన్ విలువ రెండేళ్ల తర్వాత తొలిసారి 50వేల డాలర్ల మార్క్‌కు చేరింది. ఈ యేడాది లో ఇప్పటి వరకు కాయిన్ విలువ 16.5 శాతానికిపైగా పుంజుకుంది. సోమవారం 50,334 డాలర్ల వద్ద గరిష్టానికి చేరింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం కాయిన్ 49,936 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల అమెరికాలో బిట్‌కాయిన్ స్పాట్ ఇటిఎఫ్‌లకు అక్కడి సెక్యూరిటీ ఎక్ఛేంజ్ అను మతి ఇచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ర్యాలీ ప్రారంభమైం ది. ట్రేడింగ్‌కు అందుబాటు లో ఉన్న బిట్‌కాయిన్ సర ఫరాలో దాదాపు ఐదుశాతం ఇటిఎఫ్‌ల రూపంలోఉన్నట్లు పోంప్ ఇన్వెస్ట్‌మెంట్స్ వ్యవస్థాపకుడు ఆంటోనీ పోంప్లియానో వెల్లడించారు. ప్రారంభమైన 30 రోజుల్లో ఈ స్థాయి ఆదరణ రావడం విశేషమన్నారు. మరోవైపు యుఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతపై త్వరలో తమ ప్రణాళికను ప్రకటించే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇదే కారణంతో అక్కడి స్టాక్ మార్కెట్ సూచీలు ర్యాలీ అవుతున్నాయి. శుక్రవారం ఎస్ అండ్ పి 500 సూచి తొలిసారి 5వేల మైలురాయికి చేరింది. ఈ అంశాలు కూడా కాయిన్ పుంజుకోవడానికి దోహదం చేస్తున్నాయి. వడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అయినప్పటికీ, ఈ యేడాది రేట్లను తగ్గించక తప్పదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై వచ్చే ఫెడ్ సమావేశంలో ప్రకటన ఉండొచ్చని ఆశిస్తున్నాయి.



## ఒక్కో షేరుకు రూ.200 డివిడెండ్..

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయంగా కార్పొరేట్ కంపెనీలు తమ మూడవ త్రైమాసిక ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఫిబ్రవరిలో వరుసగా ప్రకటించాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు తమ పెట్టుబడిదారులకు కళ్లు చెదిరే డివిడెండ్ ఆఫర్ చేస్తున్నాయి. తాజాగా ఇలాంటి డివిడెండ్ అందించే కంపెనీలపై చాలామంది బెట్టింగ్ వేస్తూ స్వల్ప కాలంలోనే మంచి రాబడులను పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు వీరి కన్ను ఎఫ్ఎంసిజి రంగంలోని ప్రోక్టర్ అండ్ గాంబిల్ హెల్త్ లిమిటెడ్ (పిఅండ్‌జి) కంపెనీ షేర్లపై పడింది. ఇటీవల కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.200 డివిడెండ్ చెల్లించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. అయితే ఈ సొమ్మును పొందేందుకు ఇన్వెస్టర్లకు మంగళ వారం చివరి అవకాశం. ఎందుకంటే మంగళవారంతో కంపెనీషేర్లు స్టాక్ మార్కెట్లో ఎక్స్-డివిడెండ్‌గా మారిపోనున్నాయి. జనవరి 25, 2024న స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన సమాచారం ప్రకారం, పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.150 వన్-టైమ్ స్పెషల్ డివిడెండ్ ఇవ్వబడుతుందని కంపెనీ తెలి పింది. అదే సమయంలో రూ.10 ముఖ విలువ కలిగిన షేరుపై రూ.50 మధ్యంతర డివిడెండ్ ఇస్తోంది. ఈ డివిడెండ్ రికార్డు తేదీగా ఫిబ్రవరి14ని కంపెనీ నిర్ణయించింది. 2023లో కంపెనీ ఒకషేరుపై రూ.95 డివిడెండ్ ఇచ్చింది. పిఅండ్‌పి తన పెట్టుబడి దారులకు 2001 నుంచి డివిడెండ్లను పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు కంపెనీ ఒక్కసారి కూడా బోనస్ షేర్లను ఇవ్వలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14